/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
శుక్రవారం
06-10-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 247
పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA


భాద్రపద మాసం, శుక్రవారం, తిథి : సప్తమి ఉ.06.35 వరకు, నక్షత్రం: ఆరుద్ర, సా:09.31 వరకు, వర్జ్యం: ఉ.10.44-12.30 వరకు, దుర్ముహూర్తం: ఉ.08.32-09.19 వరకు, రాహుకాలం: మ.01.33-03.01 వరకు



## పుతిన్ పైశాచికత్వం..

ఉక్రెయిన్‌లో 51 మంది మృతి..

మరి కొందరు బిల్డింగ్ శిథిలాల్లో చిక్కుకుపోయారు

ఉక్రెయిన్‌లో కొనసాగుతున్న రష్యా దాడులు

రష్యా రాకెట్లో ఉక్రెయిన్‌లో భారీ ప్రాణనష్టం

2



# పారదర్శకంగా ఓట్ల జాబితా

## 22 లక్షల ఓట్ల తొలగింపు

తెలంగాణలో మొదటిసారిగా 8.11 లక్షల మంది ఓటర్లుగా నమోదు

ఇది ప్రశంసించదగ్గ విషయం

వయో వృద్ధులకు ఇంటి నుంచే ఓటు వేసే ఛాన్స్: కేంద్ర ఎన్నికల సంఘం

ఆధారాలతో మరణించిన వారి ఓట్లనే తొలగించాం

తెలంగాణలో సమానంగా స్త్రీ,పురుష ఓటర్లు

రాబోయే ఎన్నికల్లో ఓటర్లందరూ పాల్గొనాలి

ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి

ప్రధాన కమిషనర్ రాజీవ్ కుమార్ వెల్లడి

ముగిసిన కేంద్ర ఎన్నికల సంఘం పర్యటన

వివరాలు.. 2లో





## అంతర్గత విషయాల్లో జోక్యం..

కెనడా దౌత్యవేత్తల తగ్గింపుపై భారత్..

న్యూఢిల్లీ, అక్టోబర్ 5 : ఖలిస్తాన్ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యపై భారత్-కెనడాల మధ్య దౌత్యపరమైన వివాదం చెలరేగుతూనే ఉంది. ఇటీవల భారత్‌లోని కెనడా దౌత్యవేత్తలు 41 మందిని స్వదేశానికి రప్పించుకోవాలని ఆ దేశాని భారత విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. అక్టోబర్ 10లోగా వారంతా వెళ్లాలని, ఆ తరువాత దేశంలో ఉంటే దౌత్యవేత్తలకు ..మిగతా 2లో



## ఆలోచించకుంటే ఆగమవుతాం

స్కీంల బీఆర్ఎస్ కావాలా..

స్కాంల కాంగ్రెస్ కావాలా?

ప్రజలే ఆలోచించుకోవాలి: కేటీఆర్

మోసం చేసేందుకు కాంగ్రెస్, బీజేపీలు ప్రయత్నిస్తున్నాయి

రేవంత్ బీజేపీలోకి వెళ్లడం ఖాయం

షాద్‌నగర్‌లో డబుల్ బెడ్రూమ్ ఇళ్లు పంపిణీ చేసిన మంత్రి

రావిర్యాలలో విజయ డెయిరీ ప్రారంభం

**షాద్‌నగర్/తుక్కుగూడ/వికారాబాద్, అక్టోబర్ 5 (మనం న్యూస్):** వివిధ రకాల పథకాలు, కార్యక్రమాలతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న బీఆర్ఎస్ కావాలా.. స్కాంలతో ప్రజాధనాన్ని లూటీ చేసే కాంగ్రెస్ కావాలా? ప్రజలే ఆలోచించుకోవాలి.. ఆలోచించకుంటే ఆగమవుతాం రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. ఎన్నికలు సమీపిస్తుండటంతో అమలు సాధ్యంకాని హామీలిస్తూ ప్రజలను మోసం చేసేందుకు ..మిగతా 2లో




## భయంతో పనిచేస్తున్నాం..

సీజేఐకి మీడియా సంస్థల లేఖ

న్యూఢిల్లీ, అక్టోబర్ 5 : దేశంలోని దర్యాప్తు సంస్థలు జర్నలిస్టులను విచారించేందుకు, వారి నుంచి పత్రాలు, హార్డ్‌డిస్క్, ఫోన్లు, ల్యాప్‌టాప్ వంటివి స్వాధీనం చేసుకునేందుకు ప్రత్యేక విధివిధానాలను రూపొందించాలని కోరుతూ 15 మీడియా సంస్థలు సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్‌కు లేఖ రాశాయి. జర్నలిస్టులపై ప్రతీకార దాడులు జరగకుండా.. వారు నిజాలు మాట్లాడగలిగినంత కాలం దేశంలో స్వేచ్ఛ సురక్షితంగా ఉంటుందని ..మిగతా 2లో



## పదేళ్లుగా రాష్ట్రానికి అన్యాయం

గిరిజన వర్సిటీకి భూసేకరణను తేల్చని రాష్ట్ర సర్కారు

రాష్ట్రానికి 9 సార్లు లేఖ రాసిన కేంద్ర ప్రభుత్వం

బయ్యారంపై మాటిచ్చి, తప్పిన కేసీఆర్: కిషన్‌రెడ్డి

50 ఎకరాల విషయంలో క్లియరెన్స్ రావాలి

**హైదరాబాద్, అక్టోబర్ 5 (మనం న్యూస్):** బీఆర్ఎస్ ప్రభుత్వం అసమర్థత, నిర్లక్ష్యం కారణం గా తెలంగాణకు గత పదేళ్లుగా అన్యాయం జరుగుతోందని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి ఆరోపించారు. జనాభా ప్రాతిపదికన రావాల్సిన రిజర్వేషన్లను ఇవ్వకుండా.. ..మిగతా 2లో

## అన్ని వైద్య సేవలిక్కడే

పేదలకు ఉత్తమమైన వైద్యసేవలందాలి

పేదోళ్లూ డాక్టర్లవుతున్నారు

రాష్ట్ర వైద్య ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు



**సిద్దిపేట, అక్టోబర్ 5, (మనం ప్రతినిధి):** ప్రాథమిక చికిత్స నుండి మొదలు ప్రాణాంతకమైన వ్యాధులకు సైతం చికిత్స ఇక్కడే.. ఆరోగ్యం బాగా లేకపోతే గాబరా వద్దు.. దూరం పోవాలనే అవసరం లేదు.. హైదరాబాద్‌లోని గాంధీ, ఉస్మానియాలను మించిన సేవలు.. డబ్బుల్లేవనే బెంగ అసలే లేదంటూ రాష్ట్ర ఆర్థిక వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడకపోయి ఉంటే, కేసీఆర్ ముఖ్యమంత్రి కాకపోయి ఉంటే సిద్దిపేట ఇంత అభివృద్ధి జరిగేదా... మెడికల్ కళాశాల వచ్చేదా అన్నారు. ఒకనాడు సిద్దిపేటలో కనీస చికిత్సలు కూడా చేయడం లేదని, రాత్రి 9 అయితే చాలు ఆసుపత్రిలో వైద్యులు ఉండడం లేదనే ఫిర్యాదులు వచ్చేవని కానీ ఇప్పుడు సకల సౌకర్యాలతో వేయ పడకల ఆసుపత్రి అందుబాటులో ఉందని, 280 మంది వైద్యులు, 150 మంది ఇంటర్న్‌షిప్ వైద్యులు 24 గంటలకు అందుబాటులో ఉంటారన్నారు. ప్రతి ..మిగతా 2లో



## సిక్కింలో కుంభవృష్టి..

14 మంది మృతి..

22 మంది జవాన్లు సహా 102 మంది మిస్సింగ్

సిక్కిం నుంచి బెంగాల్‌కు 'తీస్తా' వరద..

గ్యాంగ్టక్, అక్టోబర్ 5 : కుంభవృష్టితో అతలాకుతలమైన ఈశాన్య రాష్ట్రం సిక్కిం ఇంకా వరద గుప్పిట్లోనే ఉంది. మంగళవారం అర్ధరాత్రి కురిసిన ..మిగతా 2లో



## నేటి నుంచి బ్రేక్‌ఫాస్ట్

కేసీఆర్ 'రంగారెడ్డి' పర్యటన రద్దు.. పథకాన్ని ప్రారంభించనున్న మంత్రి హరీశ్

ప్రస్తుతం నియోజకవర్గంలో ఒక స్కూల్లోనే..

దసరా తర్వాత అన్ని పాఠశాలల్లో అమలు

నేడు ప్రతి నియోజకవర్గంలో ఒక పాఠశాల : మంత్రి సబిత

11

## కాంగ్రెస్ దూకుడు



2

మరోమారు ప్రచారానికి రానున్న రాహుల్

వచ్చే రెండు నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు

### మంచిమాట

విధి వేయి తలుపులు మూసి ఉంచినా ప్రయత్నం ఒక్క కిటికీనైనా తెరుస్తుంది. అందుకే ప్రయత్నం ఎన్నటికీ మానకు, అదే నిన్ను తప్పక గెలిపిస్తుంది.

శుభోదయం

## స్వచ్ఛ నగరంగా ఖమ్మం

మంత్రి పువ్వాడ అజయ్ కుమార్



**ఖమ్మం, అక్టోబర్ 5(మనం బ్యూరో):** ఖమ్మం నగరంలోని ప్రతి డివిజన్లో నిరంతరం అభివృద్ధి పనులను చేపట్టి నగరాన్ని స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దడం జరిగిందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. గురువారం మంత్రి ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని 10, 26, 37, 39, 40, 42వ డివిజన్లలో రూ.2.10 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు మంత్రి ప్రారంభోత్సవాలు, ..మిగతా 2లో

## మోదీ, కేటీఆర్ మాటల పరమార్థం ఇదే

2014 నుంచి బీజేపీ, బీఆర్ఎస్ కలిసే ఉన్నాయి

ఎంఐఎం ఎటువైపో తేల్చుకోవాలి

టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి

కుట్ర కేసు ఏడాది దాటినా మేల్కోరా

సంతోష్‌ను ఇప్పటికైనా అరెస్ట్ చేస్తారా

ఘాటు విమర్శలతో రేవంత్ ట్వీట్

2





## కార్మికులకు దసరా కానుక

సింగరేణి కార్మికులకు దసరా కానుకగా రూ.711.18కోట్ల లాభాల బోనస్

సీఎండి ఎన్.శ్రీధర్

వివరాలు.. 11లో

# పారదర్శకంగా ఓట్ల జాబితా

హైదరాబాద్, అక్టోబర్ 5 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో తొలిసారిగా 80 ఏండ్లు దాటిన వారు ఇంటి నుంచే ఓటు వేసేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ రాజీ వ్ కుమార్ వెల్లడించారు. తెలంగాణలో ఏకపక్షంగా ఓట్లు తొలగించామ నడం సరికాదన్నారు. 2022-23లో 22 లక్షల ఓట్లు తొలగించామన్న ఆయన.. డెత్ సర్టిఫికెట్లు ఉన్న వాటినే ఓటర్ జాబితా నుంచి తొలగిం చామన్నారు. అప్లికేషన్ వచ్చిన తర్వాతే ఓటర్లను జాబితా నుంచి పేర్లు తొలగించామని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ ఓటింగ్‌లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఓటర్ల జాబితాను ఎంతో పారదర్శకంగా రూపొందించి నట్లు వెల్లడించారు. అసెంబ్లీ ఎన్నికల సన్నాహకాలపై సమీక్ష కోసం రాష్ట్రానికి వచ్చిన కేంద్ర ఎన్నికల సంఘం పర్యటన గురువారంతో ముగిసింది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ ఇతర కమిషనర్లతో కలిసి హైదరాబాద్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణలో స్త్రీ, పురుష ఓటర్లు దాదాపు సమానంగా ఉండటం శుభ పరిణామం అని పేర్కొన్నారు. యువ ఓటర్ల సంఖ్య 8 లక్షలు దాటడం ప్రశంసించదగ్గ విషయమన్నారు. 2022-23 ఏడాదిలో 22 లక్షలకు పైగా ఓట్లను పరిశీలించి తొలగించినట్లు తెలిపారు. ఏకపక్షంగా ఓట్లను తొలగించలేదని స్పష్టం చేశారు. ఫామ్ అందిన తర్వాతే ఓట్లను తొలగించినట్లు పేర్కొన్నారు. జులై తర్వాత దరఖాస్తు చేసుకున్న 2.21 లక్షల యువతకు ఓటు హక్కు కల్పించామన్నారు. 66 నియోజకవర్గాల్లో పురుషుల కంటే మహిళా ఓటర్లే అధికంగా ఉన్నారు. 18 నుంచి 19 ఏండ్ల యువ మహిళా ఓటర్లు 3.45 లక్షలు ఉన్నారని తెలిపారు. రాష్ట్రంలో మొత్తం పోలింగ్



స్టేషన్లు 35,356 ఉండగా, ఒక్కో పోలింగ్ స్టేషన్లో సగటు ఓటర్ల సంఖ్య 897గా ఉందన్నారు. అసెంబ్లీ ఎన్నికల సన్నద్ధతలో భాగంగా అన్ని పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించామని ఆయన తెలిపారు. ఆయా పార్టీల సూచనలు, సలహాలను స్వీకరించామన్నారు. ఎన్నికల ఖర్చు పెంచాలని కొందరు అడిగారని చెప్పారు. ఫిర్యాదుల స్వీకరణ కోసం సీ విజిల్ యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చామని రాజీవ్ కుమార్ తెలిపారు. తెలంగాణలో 3.17 మంది ఓటర్లు ఉన్నారని సీఈసీ రాజీవ్ కుమార్ స్పష్టం చేశారు. ట్రాన్స్ జెండర్లు 2,557, వందేళ్లు దాటిన ఓటర్లు 7,600 మంది ఉన్నారని తెలిపారు. 8.11 లక్షల మంది యువకులు తొలిసారి ఓటు హక్కు వినియోగించుకుంటున్నట్లు స్పష్టం చేశారు. జులై తర్వాత దరఖాస్తు చేసుకున్న 2.21 లక్షల యువతకు ఓటు హక్కు కల్పించామన్నారు. 66 నియోజకవర్గాల్లో పురుషుల కంటే మహిళా ఓటర్లే ఎక్కువ సంఖ్యలో ఉన్నారన్న రాజీవ్ కుమార్, 18 19 ఏళ్ల యువ మహిళా ఓటర్లు 3.45 లక్షల మంది ఉన్నారని చెప్పారు. రాష్ట్రంలో మొత్తం పోలింగ్ స్టేషన్‌లు 35,356 ఉండగా.. ఒక్కో పోలింగ్ స్టేషన్‌లో సగటు ఓటర్ల సంఖ్య 897గా ఉందన్నారు. ఫిర్యాదుల స్వీకరణ కోసం సీ విజిల్ యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చామని రాజీవ్ కుమార్ వెల్లడించారు. తెలంగాణాలో మహిళలు, పురుష ఓటర్లు సమానంగా ఉన్నారన్నారు. 80 ఏళ్ళు దాటిన వారికి ఇంటి నుంచే ఓటు వేసే అవకాశం ఉందని అన్నారు. తెలంగాణలో స్త్రీ, పురుష ఓటర్లు దాదాపు సమానంగా ఉండటం శుభ పరిణామని, సమాజంలోని అన్ని వర్గాలను ఓటింగ్‌లో భాగస్వామ్యం చేస్తున్నామన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు 35,356 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. అభ్యర్థులు ప్రచార ఖర్చును పెంచాలని పార్టీలు కోరినట్లు రాజీవ్ కుమార్ వెల్లడించారు. అసెంబ్లీ ఎన్నికల సన్నద్ధతలో భాగంగా అన్ని పార్టీల ప్రతినిధులతో సమావేశమయ్యామని, ఎన్నికల్లో డబ్బు, మద్యం ప్రభావంపై కొన్ని పార్టీలు ఆందోళన వెలిబుచ్చాయని తెలిపారు. ఓటర్ల జాబితాల్లో అవకతవకలు జరగొచ్చని కొన్ని పార్టీలు ఆందోళన చెందాయన్నారు. ఇప్పటికే జిల్లా ఎన్నికల అధికారులు, పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించింది సీఈసీ. సమావేశంలో కేంద్ర ఎన్నికల సంఘం కొన్ని నర్మగర్భ వ్యాఖ్యలు చేసినట్లు తెలిసింది. ప్రలోభాల విషయమై అధికారులను కాస్త గట్టిగానే అప్రమత్తం చేసినట్లు తెలిసింది. దేశంలోనే ఎక్కువగా ఎన్నికల వ్యయం అయ్యే రాష్ట్రాలుగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఉన్నాయన్న ఈసీ బృందం, ఎన్నికల సమయంలో స్వాధీనం చేసుకునే మొత్తం మాత్రం చాలా తక్కువగా ఉంటుందని వ్యాఖ్యానించినట్లు తెలిసింది. ఫిర్యాదులు పెద్ద మొత్తంలో వస్తున్నప్పటికీ ఎన్నికల సమయంలో అందుకు అనుగుణంగా డబ్బు, మద్యం, మాదకద్రవ్యాలు, కానుకలు స్వాధీనం చేసుకోవడం లేదని అధికారులను హెచ్చరించినట్లు తెలుస్తోంది. ఎన్నికలు పూర్తి స్వేచ్ఛగా, పారదర్శకంగా జరగాలంటే ప్రలోభాలను అరికట్టాల్సిన అవసరం ఉందని ఈసీ అభిప్రాయపడింది. అధికారులు కూడా అందుకు అనుగుణంగా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. దేశంలో క్రమంగా ఎన్నికల హింస తగ్గుతోందని, ఇదే సమయంలో ప్రలోభాలు పెరుగుతున్నాయని, హింస తగ్గేందుకు డబ్బు, మద్యం పంపిణీ కూడా ఒక కారణమని అధికారుల సమీక్షలో వ్యాఖ్యానించినట్లు సమాచారం.

## పుతిన్ పైశాచికత్వం..

కీవ్, అక్టోబర్ 5 : ఉక్రెయిన్‌లో రష్యా దాడులు కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఏడాదిన్నరకుపైగా రష్యా సైన్యం దాడులు.. ఉక్రెయిన్‌పై కొనసాగుతున్నాయి. తాజాగా రష్యా రాకెట్లో ఉక్రెయిన్‌లో భారీ ప్రాణనష్టం చోటుచేసుకుంది. రాకెట్ దాడిలో 51 మంది మృతిచెందినట్టు సమాచారం. మృతుల్లో చిన్నారులు కూడా ఉన్నట్టు ఉక్రెయిన్ దేశ అధికారులు తెలిపారు. వివరాల ప్రకారం.. ఉక్రెయిన్‌పై దాడులను రష్యా కొనసాగిస్తున్నది. ఈశాన్య ఉక్రెయిన్లోని ఖార్కివ్ ప్రాంతంలో రష్యా రాకెట్ దాడులు చేసింది. గురువారం మధ్యాహ్నం కుప్యానస్క్ జిల్లాలోని హ్రోజా గ్రామంలో ఒక షాపు, కేఫ్‌పై రష్యా రాకెట్ల దాడి జరిగినట్లు ఆ ప్రాంత గవర్నర్ తెలిపారు. ఈ రాకెట్ దాడిలో సుమారు 51 మంది మరణించినట్లు చెప్పారు. బిల్డింగ్ శిథిలాల్లో కొందరు చిక్కుకున్నట్లు వెల్లడించారు. వారిని రక్షించేందుకు రెస్క్యూ సిబ్బంది ప్రయత్నిన్నట్లు టెలిగ్రామ్ పోస్ట్లో పేర్కొన్నారు. మరోవైపు.. ఉక్రెయిన్లోని ఖేర్సన్ రిజియన్‌లోని బెరిస్లావ్ ప్రాంతంలోని ఓ ఆసుపత్రిపై రష్యా దాడులకు తెగబడింది. ఆసుపత్రి, మెడికల్ ఎమర్జెన్సీ స్టేషన్‌పై రష్యా బాంబు దాడులు ప్రయోగించింది. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. కాగా, స్పెయిన్‌లో జరుగనున్న యూరప్ నేతల సదస్సులో పాల్గొనున్న ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ తాజా రష్యా దాడిపై స్పందించారు. గ్రోసరీ షాపుపై జరిగిన రష్యా రాకెట్ దాడిని క్రూరమైన ఉగ్రవాద దాడి అని ఆరోపించారు. ఈ సంఘట నలో 48మందికిపైగా మరణించినట్లు తెలుస్తున్నదని వెల్లడించారు. మరోవైపు 19 నెలలుగా ఉక్రెయిన్‌పై దాడులను రష్యా కొనసాగిస్తున్నది. స్వాధీనం చేసుకున్న కొన్ని ప్రాంతాలను రష్యాలో కలుపుకున్నది.

## సిక్కింలో కుంభవృష్టి..

(మొదటిపేజీ తరువాయి)

అతి భారీవర్షానికి తీస్తా నది ఉప్పొంగడంతో ఆకస్మికంగా వరద పోటెత్తింది. ఈ వరదల్లో మృతుల సంఖ్య 14కు పెరగ్గా.. మొత్తం 102 మంది గల్లంతయ్యారు. ఇందులో 22 మంది ఆర్మీ సిబ్బంది కూడా ఉన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఇప్పటి వరకు దాదాపు రెండు వేల మందిని అధికారులు సురక్షిత ప్రాంతానికి తరలించారు. గల్లంతైన వారి కోసం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. అటు ఈ వరద ప్రభావం పొరుగున ఉన్న పశ్చిమ బెంగాల్‌ను తాకింది. తీస్తా నది ఉధృతికి దిగువనున్న ప్రాంతాలకు భారీగా వరద చేరింది. సరిహద్దుల్లో బెంగాల్ వైపు ప్రాంతాలను వరద ముంచెత్తింది. బెంగాల్లోని కాళింపాంగ్ జిల్లాలో గల తీస్తా బజార్లో ఇళ్లలోకి వరద చేరింది. తీర ప్రాంతాల్లోని ఇళ్లు కొట్టుకుపోయాయి. కొన్ని ఇళ్లల్లో మొదటి అంతస్తు వరకు నీరు చేరింది. వరదల ధాటికి సిక్కిం వ్యాప్తంగా 11 వంతెనలు కొట్టుకుపోయాయి. పశ్చిమబెంగాల్, సిక్కింను కలిపే 10వ నంబరు జాతీయ రహదారి దెబ్బతింది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో 3,000 మంది పర్యాటకులు చిక్కుకుపోయారు. వంతెనలు, రహదారులు కొట్టుకుపోవడంతో సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం కలుగుతోంది. అటు వాతావరణం కూడా అనుకూలించట్లేదని అధికారులు చెబుతున్నారు.

## అంతర్గత విషయాల్లో జోక్యం..

(మొదటిపేజీ తరువాయి)

ఇస్తున్న ప్రత్యేక సదుపాయాలను కట్ చేస్తామని చెప్పింది. కెనడా దౌత్యపరమైన ఉనికి భారత్‌లో ఎక్కువగా ఉందని, రెండు దేశాలు సమానత్వం సాధించడంపై చర్చిస్తున్నాయంటూ విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి అరిందమ్ బాగ్చి అన్నారు. భారత అంతర్గత విషయాల్లో కెనడా జోక్యం ఉన్నందున, వారి దౌత్యవేత్తలను తగ్గించుకోవాలని భారత్ కోరిందని ఆయన గురువారం చెప్పారు. ఖలిస్తాన్ ఉగ్రవాది, ఖలిస్తాన్ టైగర్ ఫోర్స్(కేటీఎఫ్) చీఫ్ అయిన హర్దీప్ సింగ్ నిజ్జర్ని గుర్తు తెలియని వ్యక్తులు కెనడాలోని సర్రే నగరంలో కాల్చిచంపారు. అయితే ఈ హత్యలో భారత ప్రభుత్వ ఏజెంట్ల ప్రమేయం ఉందని కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ఆరోపించడంతో ఇరు దేశాల మధ్య వివాదం ఒక్కసారిగా మొదలైంది. కెనడా భారత దౌత్యవేత్తను బహిష్కరించగా.. భారత్ కూడా కెనడా దౌత్యవేత్తను భారత్ వదిలి వెళ్లాల్సిందిగా ఆదేశించింది. కెనడా చేస్తున్న ఆరోపణల్ని భారత్ అసంబద్ధ, రాజకీయ ప్రేరేపిత వ్యాఖ్యలుగా అభివర్ణించడమే కాకుండా కెనడా ఉగ్రవాదులకు స్వర్గధామంగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేసింది.

## భయంతో పనిచేస్తున్నాం..

(మొదటిపేజీ తరువాయి)

పాత్రికేయ సంస్థలు దీనిలో పేర్కొన్నాయి. కొద్దిరోజుల క్రితం న్యూస్క్లిక్ ఆన్‌లైన్ పోర్టల్లో పనిచేసే 46 మంది ఉద్యోగుల ఇళ్లలో ఢిల్లీ పోలీసులు సోదాలు చేశారు. ఈ సందర్భంగా పోర్టల్ వ్యవస్థాపకుడు ప్రబీర్ పుర్కాయస్థను అరెస్టు చేసిన అంశాన్ని లేఖలో ప్రస్తావించాయి. దేశంలోని దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తూ.. తమపై ఆయుధాలుగా ఉపయోగిస్తున్నారని ఈ సందర్భంగా వివిధ మీడియా సంస్థలు ఆరోపించాయి. దేశంలో చాలా మంది పాత్రికేయులు ప్రతీకార దాడులు జరుగుతాయనే భయంతో పనిచేస్తున్నారు. జాతీయ, అంతర్జాతీయ అంశాలకు సంబంధించి కొంతమంది జర్నలిస్టులు రాసే వార్తలను ప్రభుత్వం అంగీకరించడంలేదు. వారిని కట్టడి చేసేందుకు సోదాల పేరిట ప్రతీకార దాడులకు పాల్పడుతూ భయభ్రాంతులకు గురిచేస్తోంది. పాత్రికేయులు చట్టానికి అతీతులు కారు. అలా ఉండాలని మేము కోరుకోవడంలేదు. కానీ, పత్రికా స్వేచ్ఛను అడ్డుకుంటే సమాజంలో ప్రజాస్వామ్య పునాదులపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. జర్నలిస్టులుగా ప్రభుత్వానికి పూర్తి సహకారం అందించేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని సీజేఐకి రాసిన లేఖలో ఆయా సంస్థలు పేర్కొన్నాయి.

# ఆలోచించకుంటే ఆగమవుతాం

(మొదటిపేజీ తరువాయి)

కాంగ్రెస్, బీజేపీ నేతలు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్, బీజేపీలు రాష్ట్రానికి చేసిందేమీ లేదని విమర్శించారు. గురువారం ఆయన షాద్నగర్లో ఎమ్మె ల్యే అంజయ్య యాదవ్తో కలిసి పేద ప్రజలకు డబుల్ బెడ్రూమ్ ఇళ్లు పంపిణీ చేశారు. గిరిజన బంజారా భవన్ను ప్రారంభించారు. అనంతరం పట్టణ శివారులోని మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు. అలాగే వికారాబాద్లో ఏర్పాటు చేసిన సమావేశంలో, మహేశ్వ రం మండలం రావిర్యాలలో విజయ డెయిరీని ప్రా రంభించిన సందర్భంగానూ మంత్రి మాట్లాడారు. దేశాన్ని యాభై ఏళ్లు పాలించిన కాంగ్రెస్ ప్రజలకు ఏం చేసిందో అందరికీ తెలుసని కేటీఆర్ అన్నారు. ఆర్ఎస్ఎస్ వాది అయిన రేవంత్రెడ్డికి పీసీసీ ఇచ్చారని.. ఈ గాడ్సే బీజేపీలోకి వెళ్లడం ఖాయమని ఆరోపించారు. పంజాబ్కు సీఎంగా ఉన్న కెప్టెన్ అమరేందర్సింగ్ ఆనాడే ఈ విషయమై కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీకి లేఖ రాశారని గుర్తు చేశారు. ఎన్నికల సమయం దగ్గర పడుతుండటంతో కాంగ్రెస్కు కర్ణాటక నుంచి, బీజేపీకి అదానీ సంస్థల నుంచి డబ్బుల మూటలు వస్తున్నాయని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో విపరీతంగా డబ్బులు పంపిణీ చేసి, ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకునేందుకు రెండు పార్టీలు కుట్ర పన్నుతున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని పేర్కొన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కృష్ణా జలాల్లో తెలంగాణ నీటి వాటాను ఎందుకు తేల్చడం లేదని ప్రశ్నించారు. ప్రధాని మోదీ 2014లో 2022 కల్లా రైతుల ఆదాయం డబుల్ చేస్తామన్నారని కానీ ఇప్పటివరకు ఏ రైతు ఆదాయం కూడా డబుల్ కాలేదని ఎద్దేవా చేశారు. షాద్నగర్ సమీపంలోని సిద్దాపూర్లో 330 ఎకరాల్లో ఐటీ హబ్ను ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా మంత్రి హామీ ఇచ్చారు.

### పాడిపంటలకు సీఎం ప్రోత్సాహం

రాష్ట్రంలో పాడి పంటలను సీఎం కేసీఆర్ ఎంతగానో ప్రోత్సహిస్తున్నారని కేటీఆర్ చెప్పారు. గత పాలకులు ప్రభుత్వ అఏదీనంలో ఉన్న విజయ డెయిరీని పట్టించుకోకుండా పూర్తిగా నిర్వీర్యం చేశారని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వం పాడి రైతులకు లీటర్కు రూ.4 బోనస్ ఇచ్చి ప్రోత్సహిస్తోందని, ఇప్పటివరకు రూ.350 కోట్ల బోనస్ రైతులకు చెల్లించిందని తెలిపారు. మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, పి.సబితాఇంద్రారెడ్డి, పి. మహేందర్రెడ్డి, ఎంపీ డాక్టర్ రంజిత్రెడ్డి, జెడ్పీ చైర్పర్సన్ తీగల అనితారెడ్డి, ఎమ్మెల్సీలు దయానంద్, నవీన్ పలువురు ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ నగరంగా ఖమ్మం

(మొదటిపేజీ తరువాయి)

శంకుస్థాపనలు చేశారు. 40వ డివిజన్ జమ్మిబండ వద్ద ఎస్డిఎఫ్ నిధులు రూ.50 లక్షలతో నిర్మించనున్న సీసీ డ్రెయిన్లు, ఎల్ఆర్ఎస్ నిధులు రూ.15లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్స్, సిడిపి నిధులు రూ.10లక్షలతో నిర్మించనున్న టాయిలెట్స్ నిర్మాణ పనులకు పనులకు శంకుస్థాపన చేశారు. 42వ డివిజన్ నిజంపేట లో ఎల్ఆర్ఎస్ నిధులు రూ.18లక్షలతో సీసీ రోడ్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. 37వ డివిజన్ ఖిల్లా రోడ్ నందు సుడా నిధులు రూ.20 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్స్ నిర్మాణ పనులను ప్రారంభించారు. 39వ డివిజన్ శివాలయం రోడ్ వద్ద సుడా నిధులు రూ.20లక్షలతో నిర్మించిన సీసీ రోడ్స్ ను మంత్రి ప్రారంభించారు. సిడిపి నిధులు రూ.10 లక్షలతో మజీద్ నందు టాయిలెట్స్, కాంపౌండ్ వాల్ ప్రారంభించారు. 26వ డివిజన్ రిక్కా బజార్, వెంకట్ గిరి రోడ్ గేట్ వద్ద ఎల్ఆర్ఎస్ నిధులు రూ.35 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. సుడా నిధులు రూ.20 లక్షలతో నిర్మించిన బిటి, సీసీ రోడ్లను ప్రారంభించారు. 10వ డివిజన్ ఎస్ఆర్ అండ్ బిజిఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సుడా నిధులు రూ.12 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నగరాభివృద్ధిలో చిత్తశుద్ధితో, నిజాయితీ, నిబద్ధతతో పని చేస్తుమని, ఇక్కడ అందించిన సంక్షేమం ఎక్కడ జరగలేదన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకం ద్వారా ధరఖాస్తు చేసుకున్న అర్హులైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందించడం జరిగుతుందన్నారు. ఇప్పటికే 2వేల మందికి డబుల్ బెడ్ రూం ఇళ్లను లబ్దిదారులకు అందజేయడం జరిగిందని. ప్రభుత్వ స్థలాల్లో నివాసం ఉంటున్న వారికి 4వేల మందికిప్రభుత్వ ఉత్తర్వు నెం.58 ద్వారా వారికే పట్టాలు ఇచ్చి పూర్తి హక్కు కల్పించడం జరిగిందని మంత్రి తెలిపారు. అనంతరం గృహలక్ష్మి పథకం ద్వారా మంజూరైన లబ్ధిదారులకు మంత్రి మంజూరు పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార, సుడా చైర్మన్ విజయ్ కుమార్, కార్పొరేటర్ లు కర్నాటి కృష్ణ, దాదే అమృతమ్మ సతీష్, మదురి ప్రసాద్, పాకాలపాటి విజయ నిర్మల శేషగిరి రావు, నాయకులు పగడాల నాగరాజు, లక్ష్మీ ప్రసన్న, పునుకొల్లు రాం బ్రహ్మం, గౌతం బాబా, కొండల్, అసిఫ్, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ దూకుడు

హైదరాబాద్, అక్టోబర్ 5 (మనం న్యూస్): ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ దూకుడు పెంచింది. తాజాగా మరోసారి కాంగ్రెస్ అగ్ర నేత, ఎంపీ రాహుల్ గాంధీ మరోసారి తెలంగాణలో ప్రచారనికి రారున్నారు. తెలంగాణలో వచ్చే రెండు నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు ఉన్నందున జాతీయ పార్టీల అగ్ర నేతల పర్యటనలు కొనసాగుతు న్నాయి. ప్రతి వారం అగ్ర నేతల సభలు, కార్యక్రమాలు ఉండేలా రాష్ట్ర విభాగాలు ప్రణాళిక చేసుకుంటున్నాయి. ఈ మధ్యే ప్రధాని మోదీ, అమిత్ షా, సోనియా గాంధీ, మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ ఇలా అగ్ర నేతల రాకతో తెలంగాణ రాజకీయాలు రసవత్తరంగా సాగుతున్నాయి. అక్టోబరు నెల రెండో వారంలో తెలంగాణ పర్యటనకు రానున్నారు. మొత్తం మూడు రోజులపాటు రాహుల్ గాంధీ తెలంగాణలో పర్యటించనున్నట్లు తెలుస్తోంది. రాహుల్ పర్యటనకు తెలంగాణ కాంగ్రెస్ అగ్ర నేతలు కార్యక్రమాలు రెడీ చేస్తున్నారు. ప్రత్యేక రాష్ట్రం ఇచ్చామని ప్రజల్లోకి వెళ్తున్న కాంగ్రెస్ పార్టీ ఈసారి ఎట్టి పరిస్థితుల్లో తెలంగాణలో అధికారాన్ని దక్కించుకోవాలని ప్రయత్నిస్తున్న సంగతి తెలిసిందే. కొద్ది వారాల క్రితమే హైదరాబాద్‌లో సీడబ్ల్యూసీ సమావేశం, కాంగ్రెస్ విజయభేరి పేర్లతో భారీ సభలు కూడా నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా తుక్కుగూడలో జరిగిన ఈ సభలో కాంగ్రెస్ ఆరు గ్యారంటీ హామీలను ప్రకటించింది. అధికారంలోకి వచ్చేది తామేనని.. ఆ వెంటనే 6 గ్యారంటీలను అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. తుక్కుగూడ సభ కాంగ్రెస్ శ్రేణుల్లో బాగా ఉత్సాహం నింపింది.

# మోదీ, కేటీఆర్ మాటల పరమార్థం ఇదే

హైదరాబాద్, అక్టోబర్ 5 (మనం న్యూస్): రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని దెబ్బతీయడానికి 2014 నుంచి బీఆర్ఎస్, బీజేపీ సందర్భానుసారం అంతర్గతంగా సహకరించుకుంటూనే ఉన్నాయని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. రెండురోజుల నుంచి ప్రధాని మోదీ, మంత్రి కేటీఆర్ మాటలను నిశితంగా పరిశీలిస్తే ఇదే విషయం స్పష్టమవుతుందన్నారు. గురువారం అచ్చంపేట నియోజకవర్గానికి చెందిన జెడ్పీటీసీలు, మంత్రినాయక్, ప్రతాప్రెడ్డి, ఎంపీపీ అరుణ నర్సింహారెడ్డి, వైస్ఎంపీపీ అమరావతి సీఎంరెడ్డి, బద్రీనాథ్‌యాదవ్ తదితరులు రేవంత్‌రెడ్డి సమక్షంలో ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ గడిచిన 9 ఏళ్లలో మోదీ తీసుకున్న ప్రతి నిర్ణయానికి కేసీఆర్ మద్దతు ఉన్నదనే విషయం పార్లమెంట్ రికార్డులను తిరగేస్తే అర్థమవుతుందని చెప్పారు. 2018 ఆగస్టులో రాష్ట్రంలో అసెంబ్లీ రద్దు చేస్తారనే చర్చ జరిగినప్పుడు ఢిల్లీకి వెళ్లి వచ్చిన కేసీఆర్, ఏ నాయకుడికి అపాయింట్మెంట్ ఇవ్వకుండా కేవలం బీజేపీ నేతలను మాత్రమే ప్రగతిభవన్కు పిలిపించుకున్నారన్నారు. 2018 ఎన్నికలు ముగిసిన తర్వాత అప్పటి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్ ఏ పార్టీకి మెజారిటీ రాకపోతే టీఆర్ఎస్ మద్దతిస్తామని మీడియాతో వ్యాఖ్యానించారని గుర్తు చేశారు. వచ్చే లోక్సభ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎం మధ్య పొత్తు కుదిరిందని, సీట్ల సర్దుబాటు కూడా జరిగిందన్నారు. ఎంఐఎం ఎవరివైపు నిలబడుతుందో స్పష్టం చేయాలన్నారు.

### కుట్ర కేసు ఏడాది దాటినా మేల్కోరా : రేవంత్ ట్వీట్

బీఆర్ఎస్ సర్కార్‌ను ఉద్దేశించి పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలు అంశం దేశ వ్యాప్తంగా పెద్ద సంచలనం సృష్టించింది. తాజాగా ఇదే అంశాన్ని గుర్తు చేస్తూ ట్వీట్ చేశారు. కేసీఆర్! మీ ఎమ్మెల్యేలకు బీజేపీ ఎరవేస్తున్నదని తెలంగాణ ప్రజలకు మొర పెట్టుకున్నది యాదికున్నదా , అదే తెలంగాణలో రాహుల్ గాంధీ గారి భారత్ జోడో యాత్ర నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికి మీ ఇద్దరు తోడు దొంగలు ఆడిన నాటకం గుర్తొచ్చిందా, ఆ కేసుకు ఏడాది కావొస్తున్న శుభ సందర్భంలో.. మీ సర్కారును కూలదోస్తామన్న కుట్రదారు సంతోష్ హైదరాబాద్



వచ్చిండటగా, ఇన్నాళ్లు అడ్రస్ దొరకలేదని తప్పించుకుంటిరి. మరి ఇప్పుడైనా ఆయన్ని అరెస్టు చేసే దమ్ముందా, ఆ కట్టుకథను ప్రజలు మర్చిపోతారులే అని అతిథ్యమిస్తారా లేక సిట్‌ను నిద్రలేపి అరెస్టైమైనా చేస్తారా , తెలంగాణ చూస్తోంది... మీ సమాధానం కోసం..!!.‘ అంటూ ప్రభుత్వాన్ని ఉద్దేశించి రేవంత్ ట్వీట్ చేశారు.



# అన్ని వైద్య సేవలిక్కడే

(మొదటిపేజీ తరువాయి)

సంవత్సరం 175 మంది వైద్యులు సిద్దిపేటలోని ప్రభుత్వ మెడికల్ కళాశాల నుండి బయటకు వస్తున్నారన్నారు. ఇతర రాష్ట్రాల విద్యార్థులు, రాష్ట్రంలోని ఆయా ప్రాంతాలకు చెందిన విద్యార్థులు మొదటి ప్రయారిటీగా సిద్దిపేటను ఎంచుకుంటున్నారంటే ఇక్కడి వాతావరణం, ప్రజలు ఎలాంటి వారో అర్థమవుతుందన్నారు. గురువారంనాడు ఎన్సాన్‌పల్లి శివారులో ప్రభుత్వ మెడికల్ కళాశాలకు సమీపంలో 900 పడకల ఆసుపత్రిని మంత్రి హరీష్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ ఇక ఏ రోగమైనా గాంధీకి బంద్... ఎక్కడికీ వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. ఐదంతుస్తుల బిల్డింగ్‌లో చివరి అంతస్తులో 15 ఆపరేషన్ థియేటర్లను ఏర్పాటు చేశామని, ఇందులో ఎనిమిది మాడ్యులార్ థియేటర్స్ ఉంటాయన్నారు. క్యాన్సర్ చికిత్సకోసం ప్రత్యేక బ్లాక్‌ను నిర్మిస్తున్నామని, నిర్మాణం పూర్తయితే కీమోథెరపీ, రేడియోథెరపీ సేవలు కూడా ఇక్కడే అందుతాయన్నారు. నాలుగవ అంతస్తులో వంద ఐసియు బెడ్‌లు, మూడవ అంతస్తులో జనరల్ వార్డు, 30 ఎమర్జెన్సీ బెడ్‌లు, ఇందులో 6 ఐసియు బెడ్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అత్యవసరం కోసం 50 పడకల సూపర్ స్పెషాలిటీ బెడ్స్‌ను వెంటిలేటర్ సౌకర్యంతో ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటికే 13 విభాగాల్లో పిజి కోర్సు అవకాశం ఉందని, అదనంగా డెర్మటాలజీ, పీడియాట్రిక్, అనస్థీషియా కోర్సులు వచ్చాయన్నారు. కేవలం మెడికల్ కళాశాలతోనే సరిపెట్టకుండా వైద్యానికి అవసరమయ్యే అన్ని విభాగాల చదువులు ఇక్కడే ఉండాలనే ఉద్దేశంతో బిఎస్సీ నర్సింగ్ కాలేజ్, ఎలైడ్ కాలేజ్, బి ఫార్మసీ కాలేజ్, డిప్లొమా వంటి అన్ని చదువులు ఇక్కడే ఉన్నాయన్నారు. ఏది ఏమైనా ఒకనాడు కనీస వైద్య సేవలకు అల్లాడిన ఈ ప్రాంతం అత్యాధునిక సౌకర్యాలతో 900 పడకల ఆసుపత్రి అందుబాటులోకి రావడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి చైర్మన్ రోజాశర్మ, అడిషనల్ కలెక్టర్ గరిమా అగ్రవాల్, ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి, ఆసుపత్రి ప్రిన్సిపల్ విమలా థామస్, టిఎస్ఎంఐడిసి ఎండి. చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచ్ బి.ఆర్. గౌడ్, ఎంపిటిసిలు నాగుల స్రవంతి ప్రశాంత్, అల్లం ఎల్లం, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నాగిరెడ్డి, సుడా చైర్మన్ మారెడ్డి రవిందర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు తదితరులు పాల్గొన్నారు.

## పదేళ్లుగా రాష్ట్రానికి అన్యాయం

(మొదటిపేజీ తరువాయి)

గిరిజనులను మోసం చేస్తోందని విమర్శించారు. గురువారం ఆయన బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజన యూనివర్శిటీ కోసం కావాల్సిన భూసేకరణ విషయం ఇంకా తేల్చలేదని, 50 ఎకరాల విషయంలో క్లియరెన్స్ రావాల్సి ఉందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తన దగ్గర తప్పుపెట్టుకుని.. అనవసర విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. ట్రైబల్ యూనివర్శిటీ భూసేకరణకు సంబందించి స్థలాన్ని గుర్తించాలని ఇప్పటి వరకు 9 సార్లు రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం లేఖలు రాసినట్లు గుర్తుచేశారు. రాష్ట్ర ప్రభుత్వం సహకరించకున్నా.. కేంద్రం ములుగులో గిరిజన యూనివర్శిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించి, ప్రకటన చేసిందన్నారు. ''అద్దాల మేడలో కూర్చొని.. రాళ్లతో కొడితే మీ అద్దాలే పగులుతాయి. గిరిజన యూనివర్శిటీ ఆలస్యానికి కారణం.. చేతగాని దద్దమ్మ కేసీఆర్ ప్రభుత్వమే. అబద్ధాలు ఆడటంలో, ప్రజలను మభ్యపెట్టడంలో కల్వకుంట్ల కుటుంబానికి నోబెల్ బహుమతి ఇవ్వొచ్చు. రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వంతో కలిసి సమస్యలు పరిష్కరించుకోవాలనే ఆలోచనే లేదు. కల్వకుంట్ల కుటుంబానికి పూర్తిగా అధికార మదం తలకెక్కి.. అహంకారంతో ప్రధానిపై విమర్శలు చేయడం సిగ్గుచేటు. ప్రధానిని టూరిస్ట్ అంటూ విమర్శలు చేస్తున్నరు. ఇచ్చిన హామీలు అమలు చేయని ముఖ్యమంత్రికి సిగ్గుండాలి. బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీపై ప్రధాని మోదీ ఏనాడూ హామీ ఇవ్వలేదు. రెండోసారి ముఖ్యమంత్రి అయితే బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ పెడతామని చెప్పి మాటతప్పింది ముఖ్యమంత్రి కేసీఆరే. కేసీఆర్ మాటలు కోటలు దాటుతాయి.. పనులు ఫాంహౌస్ దాటవు'' అని కిషన్‌రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

## దొడ్డి కొమురయ్య పోరాటం సాక్షిగా డివిజన్ సాధిస్తాం

- కురుమ సంఘం మండల అధ్యక్షులు శివల్ల రాజయ్య



చేర్యాల, అక్టోబర్ 05, (మనం న్యూస్): దొడ్డి కొమురయ్య పోరాటం సాక్షిగా చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా సాధిస్తామని కురుమ సంఘం చేర్యాల మండల అధ్యక్షులు శివల్ల రాజయ్య అన్నారు. చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధనకై చేస్తున్న దీక్షలు గురువారం 25వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలో నాలుగు మండలాల కురుమ, గొల్ల కులస్తులు కూర్చుకున్నారు. వారికి జేఏసి ఛైర్మన్ డా. రామగల్ల పరమేశ్వర్, కో ఛైర్మన్ పుర్మ ఆగంరెడ్డిలు కండువాలు కప్పి దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాడు దున్నే వాడికే భూమి కావాలని వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాటం చేసి నిజాం రజాకార్లను తరిమికొట్టిన చరిత్ర చేర్యాల ప్రాంతానికి దక్కిందన్నారు. తాలూక, నియోజకవర్గ స్థాయిని కోల్పోయి ఎంతో నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ సాయుధ పోరాడ యోదుడు దొడ్డి కొమురయ్య పోరాటం సాక్షిగా చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధనకు పోరాడుతామని స్పష్టం చేశారు. ఈ దీక్షలో నాయకులు కౌన్సిలర్ చెవిటి లింగం, అందె అశోక్, ఆలేటి యాదగిరి, బియ్య రమేష్, చేటుకూరి కమలాకర్, జెల్ల శ్రీనివాస్, ఈరి భూమయ్య, జంగిలి యాదగిరి, సూర్న శ్రీకాంత్, కొల్పుల యాదగిరి, బండారి సిద్ధయ్య, ఎగుర్ల ఎల్లయ్యతోపాటు సిపిఐ జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, మాజీ జెడ్పిటిసి కొమ్ము నర్సింగరావు, వీరన్నపేట సర్పంచ్ కొండపాక బిక్షపతి, మల్లిగారి యాదగిరి, కందుకూరి సిద్ధిలింగం, తడక లింగం, ఆకుల రమేష్, బిజ్జ రాములు, సనవాల ప్రసాద్, తాడెం వెంకటస్వామి తదితరులు సంఘీభావం తెలిపారు.

## బీజేపి మున్సిపల్ కన్వీనర్‌గా సయ్యద్ షాదుల్లా



చేర్యాల, అక్టోబర్ 05, (మనం న్యూస్): భారతీయ జనతా పార్టీ చేర్యాల మున్సిపల్ కన్వీనర్‌గా సయ్యద్ షాదుల్లాను నియమించినట్లు చేర్యాల మున్సిపాలిటీ బీఏపి ప్రవాసి ఇంచార్జ్ మహేందర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపి పార్టీ సంస్థాగతంగా పార్టీలో పని చేస్తూ చురుకైన కార్యకర్తగా పార్టీలో పని చేస్తున్నందున ఆయన సేవలను గుర్తించి జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సయ్యద్ షాదుల్లా మాట్లాడుతూ పార్టీ నాకు నమ్మకంతో పదవి ఇచ్చినందుకు పార్టీని సంస్థాగతంగా ముందుకు తీసుకువెళ్లడానికి కృషి చేస్తానని, పార్టీ ఇచ్చిన కార్యక్రమాలు స్థానిక సమస్యలపై తన వంతు కృషి చేస్తానని, పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటానన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా ప్రదాన కార్యదర్శి బూరుగు సురేష్ గౌడ్, బీజేపి రాష్ట్ర నాయకులు పోతుగంటి రామదాసులకు కృతజ్ఞతలు తెలిపారు.

## సబ్బండ వర్గాలకు అండగా సీఎం కేసీఆర్

- బతుకమ్మ చీరలు పంపిణీ చేసిన నాయకులు



తొగుట, అక్టోబర్ 05, (మనం న్యూస్): సబ్బండ వర్గాలకు అండగా నిలుస్తూ, కుల, మత సామరస్యానికి పెద్దపీట వేస్తూ సీఎం కేసీఆర్ ఆదర్శంగా నిలుస్తున్నారని మండలంలోని వెంకట్రావుపేట, లింగంపేట గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాత్కుల లీలాదేవి వెంకటేశం, మంగ రేణుక నర్సింలు, కంకణాల నర్సింలు పేర్కొన్నారు. మండలంలోని వెంకట్రావుపేట, లింగంపేట గ్రామాల్లో బతుకమ్మ చీరు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ వచ్చిన తర్వాతే రంజాన్, క్రిస్మస్, బతుకమ్మ పండుగలను రాష్ట్ర పండుగలుగా గుర్తించడం జరిగిందన్నారు. మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాంరెడ్డి మాట్లాడుతూ పాలకుడిగా అన్ని వర్గాలను సమభావనతో చూస్తూ సీఎం కేసీఆర్ ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. ఆడపడుచులకు బతుకమ్మ పండుగ బహుమానంగా ప్రేమతో తండ్రిలా, సోదరుని సమానంగా పంపిణీ చేస్తున్న చీరలకు వెల కట్టలేమన్నారు. అనంతరం లింగంపేట యువకులకు క్రీడా వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు గ్రామ అధ్యక్షులు బండారు స్వామి గౌడ్, కార్యదర్శి నర్సింగరావు, సిఏ సుధ, వార్డు సభ్యురాలు భీమరి కవిత, నాయకులు పిట్ల వెంకటయ్య, భీమరి స్వామి, ఎఫ్ఏ కలెపు నవీన్‌కుమార్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.



## మూడోసారి ముఖ్యమంత్రిగా సీఎం కేసీఆర్

- దుబ్బాకలో ఎగిరేది గులాబీ జెండానే
- పలు అభివృద్ధి పనులకు భూమిపూజ, ప్రారంభోత్సవం
- కార్యకర్తలకు ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి భరోసా

దౌల్తాబాద్, అక్టోబర్ 05, (మనం న్యూస్): ముచ్చటగా మూడవ సారి సీఎం కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని దౌల్తాబాద్ మండల పరిధిలో దివంగత నేత సోలిపేట సుజాతతో కలిసి మండల పరిధిలో సుడిగాలి పర్యటన చేపట్టారు. దుబ్బాక నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి గురువారం మండల పరిధిలోని అహ్మద్‌నగర్ మల్లేశంపల్లి గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. మల్లేశంపల్లి గ్రామంలో బిసి కమ్యూనిటీ భవనాన్ని ప్రారంభించి తెలంగాణ తల్లి అంబేద్కర్ మహాత్మాగాంధీ నూతన విగ్రహాలను ఆవిష్కరించారు. మహనీయులకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పలు గ్రామాల్ల బాధిత కుటుంబాలను పరామర్శించి భరోసా కల్పించారు. అహ్మద్ నగర్ ఎంబిఆర్ ఫంక్షన్ హాల్‌లో డ్రైవింగ్ లైసెన్స్ లెర్నింగ్‌లను హెల్మెట్లను అందజేశారు. ఈ సందర్భంగా





ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక సబ్బండ వర్గాలకు ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. దుబ్బాకలో ఎగిరేది బిఆర్ఎస్ జెండానే అని ఆయన కొనియాడారు. ముబారస్‌పూర్ గ్రామంలో రజక సంఘానికి భూమిపూజ చేసి హైమద్ నగర్‌లో అసంపూర్తిగా ఉన్న గ్రామ పంచాయతీ భవనాలకు నిధులు కేటాయిస్తామన్నారు. మల్లేశంపల్లి గ్రామంలో ముస్లింలకు పీరీల మసీదులకు కొబ్బరికాయ కొట్టి నిధులు సహకరిస్తామని తెలిపారు. మండల వ్యాప్తంగా ఎరుకల సంఘానికి నిధులు ఇవ్వాలని సంఘ సభ్యులు ఎంపి ప్రభాకర్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. అనంతరం మహిళలతో మాట్లాడుతూ మహిళలు, బీడీలు చుట్టుకోవడానికి మహిళా భవనాలను ఏర్పాటు చేసి వారికి సమకూరుస్తామన్నారు. రేపు జరగబోయే ఎన్నికల్లో దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను ఆశీర్వదిస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. మెదక్ ఎంపిగా రెండుసార్లు గెలిపించిన మీరు మరోసారి దుబ్బాక ఎమ్మెల్యేగా గెలిపించడానికి ప్రజలందరూ శాయశక్తులా పని చేసి నన్ను గెలిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గంగాధరి సంధ్య, ఏఎంసి ఛైర్మన్ ఇప్ప లక్ష్మి, కో ఆప్షన్ రహీమొద్దీన్, వైస్ ఎంపిపి శేఖర్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పూజిత, ఎంపిటిసిల ఫోరం దేవేందర్, సర్పంచ్ దార లక్ష్మి సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు రణం శ్రీనివాస్ గౌడ్, నాయకులు యాదవరెడ్డి, ఇప్ప దయాకర్, హనుమాండ్ల రాజిరెడ్డి, జోడు నవీన్‌కుమార్, బొటుక తిరుపతి, మోహన్‌రావు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు పాల్గొన్నారు.





## ముదిరాజ్‌లకు అండగా

- రాష్ట్రానికే దిక్సూచిగా కన్వెన్షన్ హాల్
- సొసైటీల ఏర్పాటు, సభ్యత్వాల కల్పన
- సిద్దిపేట గౌరవం పెంచా
- రాష్ట్ర ఆర్థిక వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు



సిద్దిపేట, అక్టోబర్ 05, (మనం న్యూస్ ప్రతినిధి): ముదిరాజ్‌ల సంక్షేమానికి, ముదిరాజ్‌ల అభివృద్ధికి కట్టుబడి పని చేస్తున్నామని రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. నియోజకవర్గంలో తాను సహాయం చేయకుండా ఏ గ్రామంలోనైనా గుడి నిర్మాణం జరిగిందా, ఒక్క పండగకైనా రాకుండా ఉన్నానా. ప్రతి సందర్భంలో మీ వెంట ఉన్నా. మీ వెంట ఉండే వారెవరో ఒక్కసారి ఆలోచించండి అన్నారు. గురువారంనాడు రూ.7.50 కోట్లతో సకల సౌకర్యాలతో నిర్మించిన ముదిరాజ్ కన్వెన్షన్ హాల్‌ను మంత్రి హరీష్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ ముదిరాజ్‌ల మధ్య సఖ్యతను దెబ్బతీసి రాజకీయం చేసేందుకు యత్నిస్తున్న వారి మాటలు నమ్మవద్దు. అనుక్షణం మీకు అండగా మేమున్నామని, రాబోయే రోజుల్లోనూ ఉంటామ న్నారు. ఒకనాడు సొసైటీలు ఏర్పాటు కావాలన్నా, సభ్యత్వాలు ఇవ్వాలన్నా గత ప్రభుత్వాలు ఎంతో ఇబ్బంది పెట్టేవని, కానీ నేడు 2 వేల కొత్త సొసైటీలు ఏర్పాటుచేసి 2 లక్షల మందికి సభ్యత్వాలు ఇచ్చామన్నారు. జిల్లాలో 98 కొత్త సొసైటీలు ఏర్పాటు అయ్యాయని, మాచాపూర్‌లో ము లుగు మండలం కొట్యాలలో చేపల హక్కులను ముదిరాజ్‌లకే ఉంటాయని, కొంతమందితో ఇబ్బందులు ఎదురైనా ముదిరాజ్‌లకే అండగా నిలిచా మన్నారు. కేబినెట్‌లో ముదిరాజ్‌లకు అవకాశం కల్పించింది కేసీఆరే అని, గతంలో ఎప్పుడూ లేని విధంగా ఫిషరీస్ కార్పొరేషన్ ఛైర్మన్ పదవిని ముదిరాజ్‌లకు అవకాశం కల్పించామన్నారు. ఎవరెన్ని చేసినా తాను మీ వెంటే ఉంటానని, మీరంతా కూడా ఎవరి మాటలు నమ్మి ఇబ్బందులు పడవద్దని, అందరం కలిసి ముందుకు సాగుదామని, తానేనాడు సిద్దిపేట గౌరవం కించిత్ కూడా తగ్గించే పని చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఫిషరీస్ ఫెడరేషన్ ఛైర్మన్ పిట్టల రవిందర్, శాసన మండలి సభ్యులు బం డ ప్రకాష్, జెడ్పి ఛైర్మన్ రోజా శర్మ, ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి, ముదిరాజ్ సంఘం నాయకులు తుపాకుల బాల్‌రంగం, శ్రీను, మిద్దె రవి, మేడికా యల వెంకటేశం, కీసర పాపయ్య, జంగిటి కనకరాజు, బర్ల మల్లికార్జున్, బందారం రాజు, బైరి సతీష్, నిర్మల, తార తదితరులు పాల్గొన్నారు.



## కార్పోరేట్‌కు ధీటుగా ప్రభుత్వ వైద్యం

చిన్నకోడూరు, అక్టోబర్ 05, (మనం న్యూస్): ప్రజలకు కార్పోరేట్‌కు ధీటుగా ప్రభుత్వ దవాఖానాల్లో నాణ్యమైన వైద్యం అందుతుందని జిల్లా పరిషత్ ఛైర్మన్ రోజాశర్మ అన్నారు. ఎంపిపి కూర మాణిక్యరెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించగా ఆమె పాల్గొని మాట్లాడారు. 60 ఏండ్లలో కానరాని అభివృద్ధి తొమ్మిదేళ్లలో జరిగిందన్నారు. మండలంలో మహిళా బిల్డింగ్‌లు, కుల సంఘాలు, పాఠశాలల నిర్మాణంతోపాటు ఇతరత్రా అభివృద్ధి పనులు పూర్తి చేసుకున్నామన్నారు. సిద్దిపేట అన్ని రంగాల్లో దూసుకుపోతుందని, రాష్ట్రంలో సిద్దిపేట ఐకాన్‌గా నిలిచిందన్నారు. రంగనాయక సాగర్ నిర్మాణంతో ఈ ప్రాంతమంతా సస్యశ్యామలం అయిందని, రంగనాయక సాగర్ టూరిజం స్పాట్‌కు రూ.125 కోట్లు మంజూరు చేసిన సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. చందాపూర్ గ్రామం టూరిజం స్పాట్‌గా ఎంపికైనందుకు సంతోషం వ్యక్తం చేస్తున్నామన్నారు. మండలంలోని ఐదు గ్రామాలలో మంత్రి హరీష్‌రావు చొరవతో కుట్టుశిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసుకున్నామని, న్యాక్ ద్వారా నెల రోజులలో శిక్షణను అందించి మహిళల ఆర్థిక ఎదుగుదలకు మంత్రి తోడ్పడుతున్నారన్నారు. అనంతరం మొన్న జరిగిన కానిస్టేబుల్ పరీక్షలకు హాజరై ఉచిత కుట్టు శిక్షణను నేర్చుకుంటున్న మండల కేంద్రానికి చెందిన యువతి ఉద్యోగం సాధించగా ప్రజాప్రతినిధులు ఆమెను సన్మానించారు. బతుకమ్మ చీరలు, క్రికెట్ కిట్‌లు, ఇంటికి మూడు చొప్పున బల్బులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఛైర్మన్ సదానందం గౌడ్, రైతు సమన్వయ సమితి కో ఆర్డినేటర్ పరకాల మల్లేశం గౌడ్, ఎంపిడిఓ శ్రీనివాస్, ఎంపిఓ సోమిరెడ్డి, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.




## నియోజకవర్గంలో జనసేనతోనే మార్పు సాధ్యం

- నియోజకవర్గ ఇంచార్జ్ గాదె పథ్వి



స్టేషన్ ఘనపూర్, అక్టోబర్ 05, (మనం న్యూస్) : నియోజకవర్గంలో జనసేనపార్టీతోనే రాజకీయ మార్పు సాధ్యమని ఆ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గాదె పథ్వి అన్నారు. రాబోయే ఎన్నికల్లో ఘనపూర్ నియోజకవర్గం నుండి జనసేన బరిలో ఉంటుందని పేర్కొన్నారు. రాజకీయాల్లో మార్పు కోసం అధినేత పవన్ కళ్యాణ్ యువతకు ప్రాధాన్యత కల్పిస్తూ ఎన్నికల బరిలో దింపుతున్నారని తెలిపారు.నియోజకవర్గంలో జనసేన మార్క్ చూపిస్తామని ధీమా వ్యక్తం చేశారు.గత ఐదేళ్లుగా నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పట్ల పోరాడమన్నారు. విద్యార్థి సమస్యలపై ఎన్నో పోరాటాలు చేశామన్నారు. డిగ్రీ కాలేజీ, ఫైర్ స్టేషన్, అమరవీరుల స్తూపం మంజూరులో జనసేన పోరాట పాత్ర ఉందన్నారు. యువత అండదండలతో ఎన్నికల్లో జనసేన జండా ఎగరవేస్తామని వ్యాఖ్యనించారు. పాలకుల అసమర్థత వల్ల నియోజకవర్గం అభివృద్ధికీ ఆమడ దూరంలో ఉన్నదని ఏద్దేవా చేశారు. నియోజకవర్గానికి అన్ని అర్హతలు ఉన్నప్పటికీ అభివృద్ధికీ నోచుకోవడం లేదని పేర్కొన్నారు. ప్రజలు తరపున జనసేన పోరాడుతుందన్నారు. వారం రోజుల్లో 'జనంలోకి జనసేన' నినాదంతో నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో పర్యటిస్తామని తెలిపారు. ప్రజాసమస్య పట్ల పాలకులను ప్రజల మధ్య నిలదిస్తామన్నారు. నియోజకవర్గ ప్రజలు జనసేనపార్టీని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు మహమ్మద్ రజాక్, అక్కెనపెల్లి సాయి, మునిగాల పవన్, పోలె ప్రశాంత్, వినయ్, సమ్మయ్య, బన్నీ, వినోద్, విశాల్, అసిఫ్ తదితరులు ఉన్నారు.



## వివిధ పార్టీల నుండి బిజేపిలోకి చేరికలు



దౌల్తాబాద్, అక్టోబర్ 05, (మనం న్యూస్): దౌల్తాబాద్ మండల పరిధిలోని కోనాయిపల్లి గ్రామానికి చెందిన కూర్మ సంఘం కొమురయ్య వారు అందరూ కలిసి వివిధ పార్టీల నుండి బీజేపిలో చేరారు. బుధవారం రాత్రి దుబ్బాక క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే రఘునందన్‌రావు సమక్షంలో బీజేపిలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గొల్ల కురుమలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందన్నారు. బీజేపి ప్రభుత్వం కేంద్రంలో అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సురేందర్, దౌల్తాబాద్ కుర్మ సంఘం అధ్యక్షులు గణేష్, తుమ్మల గణేష్, దౌల్తాబాద్ బూత్ అధ్యక్షులు ముత్యంగారి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## నేటికీ అందని రెండో విడత గొర్రెలు

- గొర్రెల మందతో రోడ్డెక్కి ధర్నా నిర్వహించిన గొల్లకురుమలు



దౌల్తాబాద్, అక్టోబర్ 05, (మనం న్యూస్): గొల్ల కురుమలకు ప్రభుత్వం రెండో విడత కింద గొర్రెల యూనిట్లు పంపిణీ చేయనుంది. ఈ మేరకు 36 మంది ఒక్కొక్కరు రూ. 43 వేల 750లు సబ్సిడీ కట్టినప్పటికీ ఇంత వరకు గొర్రెల పంపిణీ చేయడం లేదని దౌల్తాబాద్ మండల కేంద్రంలోని శివాజీ చౌరస్తాలో గొర్రెల మందను తీసుకువచ్చి గొల్లకురుమలు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ గొల్ల కురుమలను అన్ని విధాలుగా ఆదుకుంటామని చెప్పి గొర్రెల కోసం డిడిలు కట్టించుకొని ఆరు నెలలు కావస్తున్నా ఇంత వరకు గొల్ల కురుమలకు గొర్రెలు రాకపోవడంతో రోడ్డెక్కే పరిస్థితి ఏర్పడిందని వారు ఎద్దేవా చేశారు. మండల వ్యాప్తంగా కోట్ల రూపాయలు గొల్లకురుమల దగ్గర కట్టించుకుని వారిని ఇప్పటికీ పట్టించుకోకపోవడంతో రేపు ఎన్నికల్లో ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతారని వారు నిరసన చేస్తూ నినాదాలతో ఎంపి ప్రభాకర్‌రెడ్డి గో బ్యాక్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఇప్పటికైనా గొల్ల కురుమలను పట్టించుకొని వారు కట్టిన డిడిలకు తక్షణం పరిష్కరించి గొర్రెలను పంపిణీ చేయాలని, లేనట్లయితే రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తుమ్మల గణేష్, కురుమ గణేష్, పర్శరాములు, మహే, రమేష్, టింకు, మహేష్, మధు, ఎల్లయ్య, నవీన్, స్వప్న, అంజమ్మ, సత్తవ్వ, లక్ష్మి, వెంకటవ్వతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో కాంగ్రెస్ గ్రామ కమిటీలు



బషీరాబాద్, అక్టోబర్ 05, (మనం న్యూస్): ఏఐసీసీ సభ్యులు టిపిసిసి ఉపాధ్యక్షులు తాండూర్ ఇంచార్జ్ యం రమేష్ మహారాజు మరియు కిచ్చన్న లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు బషీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కలాల్ నర్సింలు గౌడ్ ఆధ్వర్యంలో మండలంలోని కొత్లాపూర్ దామర్చేడ్ నంద్యా నాయక్ తండ వాళ్య నాయక్ తండ వివిధ గ్రామాలలో గ్రామ కమిటీలు వేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ మునీర్, సత్యానందం, జరపల సూర్య నాయక్ ,శామప్ప భాస్కర్, జయరాం నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల జీవితాలతో చెలగాటమా

- టీఎస్పీఎస్సీ చైర్మన్‌ను వెంటనే తొలగించాలి
- రాష్ట్ర ప్రభుత్వ శవయాత్ర
- టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ, గ్రూప్ 1 రద్దు నైతిక బాధ్యత వహించి సీఎం కేసీఆర్ రాజీనామా చేయాలి
- ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి చింతకాయల ఝాన్సీ డిమాండ్

జనగామ, అక్టోబర్ 05, (మనం ప్రతినిధి) : ఏబీవీపీ జనగామ శాఖ ఆధ్వర్యంలో టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ గ్రూప్ పేపర్ రద్దును నిరసిస్తూ స్థానిక నెహ్రూ పార్క్ నుండి బస్టాండ్ సర్కిల్ వరకి 2000 మంది విద్యార్థులతో శవయాత్ర నిర్వహించారు. అనంతరం స్థానిక ఆర్టీసీ చౌరస్తాలో రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి చింతకాయల ఝాన్సీ మాట్లాడుతూలి తెలంగాణ రాష్ట్రం గత పది సంవత్సరాలుగా పేద మధ్యతరగతి విద్యార్థులకు, నిరుద్యోగులకు తీరని అన్యాయం చేస్తూ ఉద్యోగాలు ఇవ్వకుండా పూర్తిగా పేపర్ లీకేజీలు లిక్కర్ మాఫియాలకు తెరలేపుతుందని. విద్యార్థుల ఆశాయాలపైన నీళ్లు చల్లుతూ విద్యార్థుల జీవితాలను తుంగలో తొక్కిందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఒక లక్ష 91 వేల ఉద్యోగాలు పెండింగ్‌లో ఉంచి విద్యార్థుల కుటుంబాలని రోడ్డుకి ఈడ్చిన ఘనత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి దక్కుతుంది. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్రని వీడి యుద్ధ ప్రాతిపదికన నిరుద్యోగులందరికీ ఉద్యోగాల అవకాశాలు ఇవ్వాలనీ వారు డిమాండ్ చేశారు. టిఎస్పీఎస్సీ చైర్మన్ సెక్రటరీలను తొలగించి కఠినమైన చర్యలు తీసుకోవాలనీ అలాగే సంబంధిత సి





బ్బందిని తొలగించి అనుభవజ్ఞులైన సిబ్బందిని నియమించి వెంటనే ఉద్యోగాలను కల్పించాలని వారు తెలియజేశారు. టిఎస్పీఎస్సీ ప్రక్షాళన చేయాలిలేని పక్షంలో ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు. అనంతరం ఏబీవీపీ వరంగల్ విభాగ్ కన్వీనర్ చింతకింది సంతోష్ మాట్లాడుతూలి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సకల జనులు విద్యార్థులోకం ఏకమై భవిష్యత్తును పణంగా పెట్టి ప్రాన త్యాగాలు చేసి సాధిం



చుకున్న తెలంగాణ రాష్ట్రం వస్తే నియామకాలు సక్రమంగా జరుగుతాయని కలలు కన్నారో ఎన్ని సంవత్సరాలలో ఒక్క నియామకములను నియమించిన దాకా లేని పరిస్థితి కనీసం టీఎస్పీఎస్సీ ద్వారనైనా ఒక్క పోస్టు సరిగా రిక్రూమెంట్ చేయలేని రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రాన్ని ఏ విధంగా పరిపాలిస్తుందని అన్నారు. టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ, గ్రూప్ 1 రద్దుకు నైతిక భావిద్యత వహించి ఇక రాష్ట్ర ఈ యొక్క రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రాజీనామా చేయాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుందని అన్నారు టీఎస్పీఎస్సీ తప్పిదాలకు బాధ్యులైన వ్యక్తులను వారిపై కఠిన చర్యలు తీ



సుకోవాలని అన్నారు. గ్రూప్ వన్ పరీక్షను వెంటనే నిర్వహించి ఎలక్షన్ కంటే ముందే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని అన్నారు. టీఎస్పీఎస్సీ బోర్డ్ చైర్మన్ సెక్రటరీలను వెంటనే తొలగించి హైకోర్టు సిట్టింగ్ జడ్జి తో విచారణ జరిపించాలని లేనియెడల రాబోయే రోజులలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో ఏబీవీపీ జనగామ జిల్లా కన్వీనర్ తోట హతిక్ సాయి, స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్, హర్ష జి, నగర కార్యదర్శి, వంశీ, అరవింద్, నవీన్, కార్తీక్, నరేష్, కర్ణాకర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

**డిమాండ్స్ ....**

1 టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీకి, గ్రూప్ -1పరీక్ష రద్దుకు ముఖ్యమంత్రి కెసిఆర్ నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలి.
2. టీఎస్పీఎస్సీ తప్పిదాలకు బాధ్యులైన వ్యక్తులపై న్యాయ విచారణ జరిపి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.
3. టీఎస్పీఎస్సీని రద్దు చేయాలి.
4. టిఎస్పీఎస్సీలో అర్హులైన అనుభవం వున్నవారిని టీఎస్పీఎస్సీ సభ్యులుగా నియమించాలి.
5. కార్యకలాపాలు నిర్వహించడానికి అవసరమైనటువంటి సిబ్బందిని పూర్తి స్థాయిలో నియమించాలి.
6. టీఎస్పీఎస్సీ ప్రాసనపైన సిట్టింగ్ జడ్జి తో విచారణ జరిపించాలి.
7. గ్రూప్-1 పరీక్షను వెంటనే నిర్వహించి ఎలక్షన్ల కంటే ముందే ఉద్యోగ నియామకాలు చేపట్టాలి.
8. రాజకీయ పునరావసన కేంద్రంగా కాకుండా అర్హులైన పారదర్శకత పాటించే అధికారులను నియమించాలి
9. టీఎస్పీఎస్సీ బోర్డు చైర్మన్, సెక్రటరీలను వెంటనే తొలగించి వారని అరెస్టు చేయాలి.

## ఎటుకూరి జయరాజు ఆధ్వర్యంలో జోడో యాత్రకు కదిలిన కాంగ్రెస్ కార్యకర్తలు



చెన్నారావుపేట, అక్టోబర్ 05, (మనం న్యూస్) : తిమ్మరాయన్ పాడు గ్రామం నుండి చెన్నారావుపేట మండల కేంద్రంలోని ఎక్స్ రోడ్డు నుండి ఉప్పరపల్లి రోడ్డు వరకు మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవ్ రెడ్డి నిర్వహించిన హత్ సే హాత్ జోడో యాత్రకు కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఏటుకూరి జయరాజ్ ఆధ్వర్యంలో భారీగా కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు ట్రాక్టర్లు, ఆటోలు, బైకుల ద్వారా తరలివెళ్లి యాత్ర నిర్వహిస్తున్న మాధవరెడ్డికి సంఘీభావం తెలిపి యాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులు శాఖమూరి పాపయ్య, ఎండి నిజాముద్దీన్, జొర్నెస్ నరిశెట్టి, కొండవీటి శాగ్రాజు, ఏటుకూరి దేవదానయ్య, యద్దనపెల్లి శోభ, పూదోట రాయన్న, మంద నరేష్, మంద విజయ్, ఎండి హుజూర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక గర్జనకు వేలాదిగా తరలి రావాలి



లింగాల ఘనపురం, అక్టోబర్ 05, (మనం న్యూస్) : ఈనెల 8 న ఏఐటీయూసీ జనగామ జిల్లా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్మిక గర్జనకు వేలాదిగా భవన నిర్మాణ కార్మికులు, హమాలీ కార్మికులు వేలాదిగా తరలి రావాలని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు రావుల సదానంద్ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ లు గురువారం ఆవిష్కరించడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ శ్రమను నమ్ముకుని బ్రతుకుతున్న కార్మికులను పట్టించుకోలేకపోవడం బాధాకరం అని అన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా సిపిఐ పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు మంగళపెల్లి జనార్దన్ మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కరించటంలో ప్రభుత్వాలు విఫలం అయ్యాయి అన్నారు. ఈ కార్యక్రమంలో నల్ల పెద్ద మైసయ్య, మండల అధ్యక్షులు బొట్ల రాములు, బొట్ల మహేందర్, బర్ల అంజయ్య, బెల్లంకొండ శ్రీనివాస్, సిహెచ్ నరసయ్య, పి. ప్రభాకర్, అనిల్, బిక్షపతి, రచ్చ దేవేందర్, ఏలూపుల యాదగిరి, నక్క భాస్కర్, పాలమాకుల నరసయ్య, ఎదునూరి యాకయ్య, నక్క ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## మహిళా సమన్వయ సమితి భవన్ నిర్మాణం శంకుస్థాపన

- ఎమ్మెల్యే పెద్ది



నర్సంపేట, అక్టోబర్ 05, (మనం న్యూస్) : ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కృషితో 20 లక్షల నిధులను ప్రభుత్వంచే మంజూరు చేయించినట్టి ''నర్సంపేట పట్టణ మహిళా సమన్వయ సమితి భవన్'' నిర్మాణం కొరకు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గురువారం శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తోపాటు మున్సిపల్ చైర్ పర్సన్ గుంటి రజని కిషన్, జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న, అధ్యక్షురాలు చిలువేరు రజనీభారతి, కార్యదర్శి గొర్రె రాధ, గౌరవ అధ్యక్షురాలు పేరుక కరుణ, ఎస్కె ఖాజాబి, వడ్లకొండ స్వరూప, ఆడెపు రమా, బొట్ల సరోజన, గాదె శైలజ, వాసంకరణ, మండల కాంతమ్మ, దాసరి రామ, గుర్రం అరుణ, గుడిపూడి అరుణ, నాడెం ఇందిరా, సుంకరనేని జానకి, తక్కెళ్ళపల్లి ఉమా, సుందరగిరి పుష్పలీల, వజీనపెల్లి శారద, వేముల గౌరమ్మ, వేముల, ఎస్కె వహీదా, వేల్పుల శ్రీలత, దార్ల చంద్రమ్మ, దార్ల రమాదేవి, నాయన సునీత, ఓర్సు అంజలి, తాబేటి భారతమ్మ, చింతకింది సుజాత, ముల్కల ఇందిరా, ఎస్ఎల్ఎఫ్ అధ్యక్షురాలు, ఆర్పిలు పాల్గొన్నారు.

## హర్షించదగ్గ ఫలితాలు సాధించిన అయాన్ ఇనిస్టిట్యూట్ విద్యార్థులు

హనుమకొండ, అక్టోబర్ 05, (మనం న్యూస్) : గురువారం వెలువడిన తెలంగాణ కానిస్టేబుల్ ఫలితాల్లో అయాన్ ఇనిస్టిట్యూట్ విద్యార్థులు హర్శించదగ్గ ఫలితాలు సాధించారు. తెలంగాణ రాష్ట్ర అభ్యర్థుల్లో కెల్ల జి సాయి కృష్ణ రెడ్డి రిజిస్ట్రేషన్ నెం 1071845 అనే అభ్యర్థి 200 మార్కుల కు గాను 145 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచాడు, అంతేకాకుండా అయాన్ ఇనిస్టిట్యూట్ నుండి రాష్ట్రంలో అత్యధికంగా ఇప్పటివరకు అందిన సమాచారం ప్రకారం 180 కిపైగా విద్యార్థులు ఉద్యోగాలు సాధించారు. ఈ సంఖ్య ఇంకా చాలా పెరుగుతుందని అయాన్ ఇనిస్టిట్యూట్ చైర్మన్ మొహమ్మద్ అన్వర్ తెలిపారు. ఈ సందర్భంగా అన్వర్ మాట్లాడుతూ ఈ స్థాయి ఫలితాలు సాధించడం చాలా గర్వంగా ఉందని, తమ కృషితో ఈ స్థాయి ఫలితాలు అందించిన విద్యార్థులకు వారికి బోధించిన అయాన్ ఫ్యాకల్టీ టీమ్‌కి, ముఖ్యంగా ఉద్యోగాలు సాధించిన విద్యార్థుల తల్లి తండ్రులకు ఈ సక్సెస్ అంకితం చేస్తున్నట్టు చెప్పారు.

## కట్ర్యాలలో సారథుల ప్రదర్శన



వరంగల్ కల్చరల్, అక్టోబర్ 05, (మనం న్యూస్) : వర్ధన్నపేట మండలం కట్ర్యాలలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల ప్రదర్శన వైభవంగా జరిగింది జిల్లా కలెక్టర్ జిల్లా పౌర సంబంధాల శాఖ వారి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై కళాకారుల ప్రదర్శన జరిగింది. ఈ కార్యక్రమంలో ఓటు హక్కు గురించి కళాకారులు తమ పాటలతో ప్రజలకు వివరించారు. పరిసరాల పరిశుభ్రత దోమల నివారణ గురించి క్లుప్తంగా వివరించారు ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే తాము నివసించే ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల టీం లీడర్ గొలుసుల రంజిత్, బరిగల బాబు. కుమార్, బరిగల వెంకటేశ్వర్లు, ఇజ్జగిరి గణేష్, కుమారస్వామి పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మోసపూరిత మాటలు నమ్మొద్దు

- ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి
- రూ. 2 కోట్ల 13 లక్షలతో నూతన తహశీల్దార్ కార్యాలయం ప్రారంభం



నడికూడ, అక్టోబర్ 05, (మనం న్యూస్) : కాంగ్రెస్ మోసపూరిత మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. గురువారం నియోజకవర్గంలో నూతనంగా ఏర్పడ్డ నడికుడ మండలంలో రూ. 2 కోట్ల 13 లక్షలతో నిర్మించిన నూతన తహశీల్దార్ కార్యాలయాన్ని పరకాల శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ మాయమాటలు నమ్మొద్దని సూచించారు. కేసీఆర్ పథకాల్ని పెంచి ఇస్తామని అర్రాసు పాట హామీలు ప్రకటిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఇవ్వని పార్టీ.. తెలంగాణ ఎలా ఇస్తుందని ప్రశ్నించారు. రైతులను అరిగోస పెట్టిన కాంగ్రెస్‌ను నమ్మితే మోసపోతామన్నారు. అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని ముందు వరసలో నిలబెట్టిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే రైతు బీమా, రైతుబంధు 24 గంటల ఉచిత విద్యుత్ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో ఇటీవల రైతులకు రుణమాఫీ చేశామని గుర్తు చేశారు. అనంతరం బీసీ బంధు కింద రూ. లక్ష చెక్కులను, దళిత బంధు, మైనారిటీలకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. బిఆర్ఎస్ గెలుపుతోనే రాష్ట్రానికి రక్షణ ఉంటుందన్నారు. మంచి చేసిన కేసీఆర్‌కు ప్రజలంతా మద్దతుగా నిలువాలని, మళ్లీ కేసీఆర్‌ని ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, సొసైటీ మార్కెట్ చైర్మన్లు, కమిటీ సభ్యులు, రైతుబంధు కన్వీనర్లు, సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజల సంక్షేమమే సీఎం కేసీఆర్ అజెండా

- ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



పరకాల, అక్టోబర్ 05, (మనం న్యూస్) : తెలంగాణ ప్రజలకు ఎప్పుడూ అండగా నిలిచేది, వారి శ్రేయస్సు కోరేది ఒక్క కేసీఆర్, గులాబీ జెండా మాత్రమేనని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. గురువారం పరకాల పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో పరకాల మున్సిపాలిటీ, పరకాల, నడికుడ మండలాలల్లోని వివిధ గ్రామాలకు చెందిన 133 మంది కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు గాను రూ.1 కోటి 33 లక్షల 15 వేలకు పైగా విలువచేసే చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వరాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉన్నారని, తెలంగాణ ప్రజల సంక్షేమమే కేసీఆర్ అసలు అజెండా అని చెప్పారు. కాంగ్రెస్, బిజెపి లది ఓట్ల ఆరాటమైతే కేసీఆర్‌ది తెలంగాణ ప్రజల బతుకుదెరువు, అభివద్ధి ఆరాటమన్నారు. కాంగ్రెస్ ప్రజలను గోస పెట్టే పార్టీ అయితే, బిజెపి ప్రజలను మోసం చేసే పార్టీ అని దుయ్యబట్టారు. వారిపట్ల అప్రమత్తంగా ఉండాలని యువతకు సూచించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ, ఇప్పుడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి తెలంగాణ రాష్ట్రానికి, ప్రజలకు చేసిందేమిలేదని అన్నారు. మన రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అమచేస్తున్న సంక్షేమ పథకాలు దేశంలో ఏ ర్వాష్ట్రంలో లేవని తెలిపారు. ప్రతి సంక్షేమ పథకం పార్టీలకు అతీతంగా పారదర్శకంగా ప్రజలకు నేరుగా చేరవేస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, సొసైటీ, మార్కెట్ చైర్మన్లు, కమిటీ సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అవకాశమిస్తే అభివృద్ధి చేస్తా

- మీ గ్రామాలతో పరిచయాలు తక్కువ
- మీలో ఒక్కడిగా ఉంటా అవినీతిపరుడను కాను
- ఎమ్మెల్సీ కడియం శ్రీహరి

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 05, (మనం న్యూస్) : భూ కబ్జాలు చేయడు, రౌడీయిజం తెలియదు, భూదందాలు రావు, ఎక్కడపడితే అక్కడ తాగడు తినడు, అవినీతి అక్రమాలు తెలియవు మంచోడు అంటేనే ఓటు వేయండి అని టిఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి విజ్ఞప్తి చేశారు. స్టేషన్ ఘన్‌పూర్ మండలం చంద్రు తండా, కోమటి గూడెం, రంగరాయ గూడెం, సముద్రాల, ఇప్పగూడెం అక్కపెల్లి గూడెం గ్రామాలలో గురువారం కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం గ్రామ శాఖ అధ్యక్షులు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవినీతిపరుడును కాను మీ గ్రామాలతో నాకు పరిచయాలు తక్కువ అయినా నా వద్దకు వచ్చి అనేకమంది మీ గ్రామాల అభివృద్ధి కోసం నిధులు తీసుకోవచ్చారు ఎప్పుడు నేను ఎవరి దగ్గర డబ్బులు తీసుకోలేదు ఒక్కసారి అవకాశం ఇస్తే మీలో ఒకడిగా ఉంటా గ్రామాలను అభివృద్ధి చేస్తా నీతి నిజాయితీగా పని చేస్తా మీ నాయకుడు అంటే గర్వంగా చెప్పుకునే విధంగా ఉంటా ఇది రాష్ట్ర ప్రజలకు తెలుసు నియోజకవర్గ ప్రజలకు తెలుసు కావున ఈసారి మీ వద్దకు వస్తున్నాను ఆలోచించండి ఎవరు ఎన్ని చెప్పినా నాకు మద్దతిచిన్నది గెలిపించండి అంటూ కడియం శ్రీహరి ప్రజలతో మమేకమై వారిలో కలివిడిగా తిరుగుతూ మాట్లాడారు పనులు చేయలేని వాడు, చేతకానివాడు, పని లేనివాడు, పనికిమాలిన వాడు చాలా మాటలు మాట్లాడుతారు. కుట్లే రాయి తీయలేనోడు, ఎట్ల రాయి తీసినట్టు మాట్లాడుతారు. వాళ్ల మాటలు పట్టించుకోవద్దు. తెలంగాణ రాక ముందు పరిస్థితి ఏమిటి ?



పదేళ్ల తెలంగాణలో కెసిఆర్ ఆధ్వర్యంలో అభివృద్ధి ఎలా ఉంది సమీక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో ఇటీవల హైదరాబాదులో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన బహిరంగ సభలో ఆరు గ్యారెంటీలు ప్రకటించింది. ప్రకటించిన 6 గ్యారంటీలను కాంగ్రెస్ ఇటీవల గెలిచిన కర్ణాటకలో ఎందుకు అమలు చేయడం లేదని ఓట్లు అడిగేందుకు వచ్చిన ఆ పార్టీ నేతలను ప్రశ్నిం చాలన్నారు. బిజెపి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండానే ఓట్లు ఎలా అడుగుతారు శ్రీహరి ప్రశ్నించారు. ఉద్యమాలు, ప్రాణ త్యాగాలతో సాధించుకున్న తెలంగాణలో గత పదేళ్లుగా రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి దేశంలోనే ఆదర్శంగా నిలిచిందన్నారు. ముఖ్య మంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు అందించేందుకు నే నెప్పుడూ సిద్ధంగా ఉంటానన్నారు. నాకు వ్యాపారం, వ్యవసాయం, వేరే వ్యాపకాలు లేవు నాకు వ్యక్తిగత ఎజెండా లేదు, నా ఎజెండా మొత్తం నియోజకవర్గన్ని అభివృద్ధి చేయడమే అందుకే ఆశీర్వదించాలని పిలుపుని చ్చారు. సమావేశంలో సర్పంచులు అశోక్, పరుశురాములు, ఉప సర్పంచ్లు ఆంజనేయులు, ఇమ్మడి ప్రసాద్ బూర్ల శంకర్ నాయకులు బి. వెంకన్న, సారంగపాణి, శంకర్, చందర్ రెడ్డి, యాదగిరి, సురేష్, నరేందర్ రెడ్డి, వెంకట కృష్ణారెడ్డి మాజీ సర్పంచ్లు కుమారస్వామి, రమేష్, రాజు, శైలజ అజ య్ రెడ్డి, తోట వెంకన్న, పల్లె రవి, మంద రాజు, రామ్ నరసయ్య, దైవ ఎలిసన్, జయశ్రీ,, చట్ల యాకయ్య, నరసింహ రాములు, పిల్లి శీను, పల్లె యాదగిరి, మూలుకుంట్ల రాజశేఖర్, ఎల్ల గౌడ్, పొగాకు సోమయ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ నూతన కార్యాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే చల్లా



పరకాల, అక్టోబర్ 05, (మనం న్యూస్) : ఈ నెల 9 న పరకాలలో మంత్రి కేటీఆర్ చేతులమీదుగా ప్రారంభం చేయనున్న పరకాల మున్సిపాలిటీ నూతన కార్యాలయాన్ని గురువారం స్థానిక ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, అధికారులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆడపడుచులు సంతోషంగా ఉండాలనేదే సీఎం కేసీఆర్ ఆకాంక్ష



పర్వతగిరి, అక్టోబర్ 05, (మనం న్యూస్) : మండలంలోని వడ్లకొండ గ్రామ పంచాయితీలో స్థానిక సర్పంచ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు అమడగాని రాజు యాదవ్ ఆధ్వర్యంలో గురువారము మహిళలకు గ్రామపంచాయతీ ఆవరణలో బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు అమడగాని రాజు యాదవ్ మాట్లాడుతూ బతుకమ్మ దసరా పండుగలు సంస్కతి సాంప్రదాయాలకు ప్రతీకలు అన్నారు. సీఎం కేసీఆర్ బతుకమ్మ పండుగ రోజు మహిళలు ఆనందంగా బతుకమ్మ పండుగ జరుపుకోవాలని చీరలను పంపిణీ చేశారని అన్నారు. అన్ని సామాజిక వర్గాల ప్రజలకు సమన్యాయంగా పరిపాలన చేస్తున్నారని అన్నారు. రంజాన్ పండుగకు ముస్లింలకు, క్రిస్మస్ పండుగలకు క్రిస్టియన్లకు, బతుకమ్మ పండుగకు ఇలా అన్ని సామాజిక వర్గాల ప్రజలకు సమన్యాయం జరిగేలా కృషి చేస్తున్నారని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అత్తి రేవతి కుమార్, ఉపసర్పంచ్ ఉప్పలయ్య, పంచాయతీ కార్యదర్శి సునీల్, మహిళలు లబ్ధిదారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ చీరల పంపిణీ

నర్మెట్ట, అక్టోబర్ 05, (మనం న్యూస్) : మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో గురువారం బతుకమ్మ చీరల పంపిణీ జరిగింది. సద్దుల బతుకమ్మ పురస్కరించుకొని ఆడపడుచులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ మహిళల ఆత్మగౌరవం కోసం చీరలు పంపిణీ చేస్తున్నట్లు సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు రాముని శివ రాజ్ గుప్త తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# దిక్కుమాలిన కాంగ్రెస్‌కు ప్రజలు గుణపాఠం చెప్పాలి

- పురపాలక, ఐటీ శాఖ మంత్రి కే.టీ. రామారావు





వికారాబాద్, అక్టోబర్ 05, (మనం ప్రతినిధి) :దిక్కుమాలిన కాంగ్రెస్‌కు ప్రజలు గుణపాటం చెప్పాలనిపురపాలక, ఐటీ శాఖ మంత్రి కే.టీ. రామారావు కోరారు. వికారాబాద్ మున్సిపల్ పరిధిలో గురువారం పురపాలక, ఐటీ శాఖ మంత్రి కే.టీ. రామారావు పర్యటించి రూ. 173 కోట్లతో పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గనులు భూగర్భ వనరుల శాఖా మంత్రి పట్నం మహేందర్ రెడ్డితో కలిసి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. వికారాబాద్ రూ. 96 కోట్లతో రైల్వే వంతెన నిర్మాణం పనులకు శంకుస్థాపన, రూ. 7.20 కోట్లతో ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన, రూ. 1.10 కోట్లతో ప్రభుత్వ గిరిజన భవనమునకు ప్రారంభోత్సవము, కోటి రూపాయల వ్యయంతో ప్రభుత్వ గిరిజన కళాశాల, బాలికల వసతి గృహమునకు శంకుస్థాపన, రూ. 1.54 కోట్లతో కేజీబీవీ బాలికల పాఠశాలలో అదనపు తరగతి గదులు మరియు ల్యాబ్ ప్రారంభోత్సవము, రూ. 1.54 ఓట్లతో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ప్రారంభోత్సవం, రూ. 48.69 లక్షలతో సఖి సెంటర్ ప్రారంభోత్సవం, అలాగే రామయ్య గూడ, ఆలంపల్లి వైకుంఠ దామాల నిర్మాణ పనులకు రెండు కోట్లు,మోడ్రన్ ధోబి ఘాట్ నిర్మాణ పనులకు రెండు కోట్లతో, వికారాబాద్ పట్టణంలో పార్కుల సుందరీకరణ మరియు అభివృద్ధి పనులకు ఐదు కోట్లు, రూ. 25 కోట్లతో సిసి రోడ్లు మరియు మురికి కాలువల నిర్మాణ పనులకు శంకుస్థాపన అలాగే రూ. 30 కోట్ల అంచనా వ్యయంతో నాలుగు వరసల రహదారిగా విస్తీర్ణం పనులకు శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగామంత్రి కే.టీ. రామారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పాలకులకు 11 సార్లు అవకాశం ఇచ్చారని అయితే తెలంగాణ రాష్ట్రం అనేక రంగాల్లో వెనుకబడి పోయిందన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలతో కార్యక్రమాలతో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో అభివృద్ధిలో దూసుకుపోతుందని మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు .కరెంటు కాంగ్రెస్ నాయకులు ఆవాకులు చాకులు పేలుస్తున్నారని అయితే వారిని వారు కోరుకున్న ప్రదేశానికి తీసుకువెళ్లి రైతులకు కరెంటు సరఫరా గురించి తెలియజేస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులకు సిగ్గు వచ్చేలా ప్రజలు బీఆర్ఎస్ పార్టీని ఎన్నికల్లో అఖండ మెజార్టీతో గెలిపించాలని మంత్రి సందర్భంగా విజ్ఞప్తి చేశారు. వికారాబాద్ ఒక్క నియోజకవర్గంలోనే గడిచిన తొమ్మిదేళ్లలో రూ .2700 కోట్లతో వివిధ అభివృద్ధి పనులను ప్రభుత్వం చేపట్టినట్లు వివరించారు. రాష్ట్రంలో 13 లక్షల మంది ఆడపిల్లల పిల్లలకు ముఖ్యమంత్రి కేసీఆర్ మేనమామగా వ్యవహరించి వారి పెళ్లిళ్లకు రూ.ఒక లక్ష 16 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంటు సభ్యులు రంజిత్ రెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ సునీత మహేందర్ రెడ్డి, వికారాబాద్, తాండూర్, పరిగి, చేవెళ్ల శాసనసభ్యులు, బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్, మునిసిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, జడ్పీ వైస్ చైర్మన్ విజయ్ కుమార్, ఎంపీపీ చంద్రకళ, జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, వికారాబాద్ ఆర్డిఓ విజయ కుమారి వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మెగా డెయిరీతో ఎంతోమంది రైతులకు ప్రయోజనం

- అరవింద శర్మ



ఎల్బీనగర్, అక్టోబర్ 05, (మనం న్యూస్): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గము రావిరాల గ్రామంలో ఏర్పాటు చేసిన మెగా డెయిరీతో ఎంతోమంది పాడి రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని నియోజకవర్గం బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి అరవింద శర్మ అన్నారు. గురువారము పురపాలక, పట్టణ అభివృద్ధి,, పరిశ్రమలు, వాణిజ్యం, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా ప్రారంభించిన డెయిరీ కార్యక్రమానికి అరవింద శర్మ ఆధ్వర్యంలో ఆర్కేపురం నుండి కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజుకు దాదాపు 8 లక్షల లీటర్ల పాలు ప్రాసెసింగ్ సామర్థ్యం గల డెయిరీ మన నియోజకవర్గంలో ఏర్పాటు చేయడం ఎంతో గొప్ప విషయం అన్నారు. చాలామంది యువతకు ఉద్యోగ అవకాశాలు రావడంతో పాటు, దాదాపు మూడు నాలుగు నియోజకవర్గాల పాడి రైతులకు ఎంతో లబ్ధి చేకూరుతుందన్నారు. మంత్రి సబితా ఇంద్రారెడ్డి సహకారంతో నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. బయలుదేరిన వారిలో ఉద్యమకారుల కన్వీనర్ న్యాల కొండ శ్రీనివాస్ రెడ్డి, దుబ్బాక శేఖర్, శ్రీమన్నారాయణ, పెంబర్తి శ్రీనివాస్, వల్లూరి రమేష్ ,పాషా తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ ఫలితాల్లో సత్తా చాటిన నందు ఆర్మీ అకాడమీ



ఎల్బీనగర్, అక్టోబర్ 05, (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర పోలీస్ పలితాల్లో నందు ఆర్మీ అకాడమీ సత్తా చాటి దాదాపు 550పైగా ఉద్యోగాలు సాధించడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని నందు అకాడమీ డైరెక్టర్ నందు నాయక్ అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో నందు నాయక్ మాట్లాడుతూ నందు ఆర్మీ అకాడమీలో గ్రౌండ్ ప్రాక్టీస్ చేసిన విద్యార్థులకు ఏఆర్ కానిస్టేబుల్‌లుగా సుమారుగా 350 ఉద్యోగులు సాధించడం జరిగిందన్నారు. సివిల్ విభాగము, టిఎస్ఎస్‌వి, వివిధ విభాగాల్లో కలిపి సుమారు 550 ఉద్యోగాలు సాధించడం ఎంతో ఆనందాన్ని కలిగించిన విషయం అన్నారు. అకాడమీ నమ్ముకుని ఇంత పెద్ద ఎత్తున ఉద్యోగాలు సాధించిన యువతకు శుభాకాంక్షలు తెలిపారు. నిజాయితీగా కష్టపడితే ఉద్యో గం సంపాదించడం చాలా సులువు అని అన్నారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహించడం వలన అద్భుత ఫలితాలు రాబట్టడం జరి గిందన్నారు. తెలంగాణ ఎస్సై ఫలితాల్లో కూడా తమ దగ్గర గ్రౌండ్ శిక్షణ తీసుకున్న విద్యార్థులు 64 మంది ఉద్యోగాలు సాధించారన్నా రు. సెంట్రల్ ఫోర్స్ అయినా ఎస్ఎస్సి జీడీ కానిస్టేబుల్, ఆర్పిఎఫ్, సెంటర్ ఫోర్స్, రైల్వే ఉద్యోగాలులలో కూడా 60 మంది విద్యార్థు లు ఉద్యోగాలు సాధించారని తెలిపారు. ఈ వారంలో ఉద్యోగాలు సాధించిన కానిస్టేబుల్స్ కి సక్సెస్ మీట్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి వారిని ఘనంగా సన్మానిస్తామని తెలిపారు.

## శివాజీ చత్రపతి విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే



బషీరాబాద్, అక్టోబర్ 05, (మనం న్యూస్): బషీరాబాద్ మండలంలో దామర్ చెడ్ గ్రామంలో గురువారం రోజు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి చత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ చేయడం జరిగింది ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ చత్రపతి శివాజీ యుద్ధ తంత్రంలో కాకుండా పరిపాలన విధానంలో కూడా అగ్రగాన్యుడు, తన రాజ్యంలో మంత్రి మండలి ఇదే సంగంతోపాటు గూడాచారి వ్యవస్థను కూడా ఏర్పాటు చేశారు ప్రజలు ప్రభువుగా పరిపాలన చేస్తూ వ్యక్తిగత విలాసాలకు ఎలాంటి తాగు ఇవ్వలేదని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో బిటిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సిరెడ్డి, డైరెక్టర్ నర్సిరెడ్డి సర్పంచ్ నర్సిరెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ శాంతాబాయి రాము నాయక్, రవి వెంకటప్ప గ్రామ పెద్దలు, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు

## బీఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరికలు

- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి



బషీరాబాద్, అక్టోబర్ 05, (మనం న్యూస్): బషీరాబాద్ మండలం, ఎక్మాయి గ్రామానికి చెందిన దాదాపు 50 మందికి పైగా ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సిరెడ్డి ,కరన్కోట్ ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు వారికి బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంలోఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధిని చూసే బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు జరుగుతున్నాయన్నారు. వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీతో తాండూరులో గులాబీ జెండా ఎగరేసి, మన సత్తా చాటాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ వెంకట్రామిరెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ కిష్టాపురం అరుణా గోపాల్ రెడ్డి, జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ మధు, రాములు, రవి, సుదర్శన్, శ్రీమంతు, నర్సింహులు, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## చీరలు, సోర్ట్స్ కిట్స్, బిసి బంధు, కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

- ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి



బషీరాబాద్, అక్టోబర్ 05, (మనం న్యూస్): బషీరాబాద్ మండలంలో గురువారం ఎంపీడీవో కార్యాలయం ముందు బతుకమ్మ చీరలు, సోరట్స్ కిట్స్, బీసీ బందు, కళ్యాణ్ లక్ష్మి చెక్కుల ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పంపిణీ చేయడం జరిగింది తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు ఏర్పాటు చేయడం జరిగింది పేదింటి ఆడపడుచులకు దసరా పండుగ కానుకగా బతుకమ్మ చీరలు పంపించడం జరిగింది అదేవిధంగా కళ్యాణ లక్ష్మి షాది ముబారక్, యువత క్రీడలపై ఆసక్తి పెరగాలని ఆరోగ్యంగా ఉండాలని గ్రామీణ ప్రాంతంలో ఉన్న యువతకు ప్రభుత్వం వారికి సొరట్స్ కిడ్స్ అందజేయడం జరిగింది మరియు బిసి వారు కులవృత్తి చేసుకునే వారికి తెలంగాణ ప్రభుత్వం లక్ష రూపాయలు బీసీ బందు కింద ఇవ్వడం దశాలవారీగా ఈ పథకం ఎలప్పుడూ కొనసాగుతుందని పేర్కొన్నారు, బషీరాబాద్ మండలాన్ని అభివృద్ధిలో ముందు ఉంచుతానని ప్రతి గ్రామానికి 50 లక్షల నిధులతో బషీరాబాద్ మండల కేంద్రంలోని మూడు కోట్ల నిధులతో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోతున్నామని ఆ ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కి దక్కిందని పేర్కొన్నారు బషీరాబాద్ బిడ్డగా నేను బషీరాబాద్ మండలాన్ని రూపురేఖలే మారుస్తానని అన్నారు, అదేవిధంగా మంత్రివర్యులు మహేందర్ రెడ్డి కూడా బషీరాబాద్ మండలానికి ఎన్నో నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేయడం జరిగిందని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్, జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, బషీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నర్సిరెడ్డి, వైస్ ఎంపీపీ జడల అన్నపూర్ణ సొసైటీ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ శాంతి భాయ్, వైస్ చైర్మన్ కృష్ణ, తహసిల్దార్ వెంకటస్వామి, ఎంపీడీవో రమేష్, సర్పంచ్ ప్రియాంక శ్రవణ్, ఎంపీటీసీ శ్రీనివాస్, రాజు, సర్పంచ్ దశరథ, వివిధ శాఖ అధికారులు గ్రామ సర్పంచులు ఎంపీటీసీలు బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమ ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం



యాలాల్, అక్టోబర్ 05, (మనం న్యూస్): యాలాల మండల కేంద్రంలో మంగళవారం లబ్ధిదారులకు దళిత బంధు, బీసీ బంధు చెక్కులు, మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే శ్రీ పైలెట్ రోహిత్ రెడ్డి. అనంతరం వారు మాట్లాడుతూ. అన్ని కులాలకు మతాలకు తెలంగాణ ప్రభుత్వం పెద్దపీటవేసిందన్నారు. బతుకమ్మ పండుగ కనుక బతుకమ్మ చీరలను ఆడబిడ్డలకు సీఎం కేసీఆర్ అందిస్తున్నారన్నారు. దళిత బంధు పథకం ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులు తమ కాళ్లపై తాము నిలబడి ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలవాలని అన్నారు. దళిత బంధు బీసీ బందు నిరంతర ప్రత్యేక కొనసాగనుందన్నారు. రెండవ విడతలో ఇప్పుడు దళిత బంధు బీసీ బందు రాని వారి పేర్లు చేర్చి వారికి లబ్ధి చేకూర్చడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించి విజయం చేకూర్చాలన్నారు. తాండూరు నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో మరోసారి ఎమ్మెల్యేగా గెలిచి తాండూరు నియోజకవర్గ అభివృద్ధిలో అనునిత్యం పాటుపడతానన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తెలంగా ముందుకు వెళుతుందన్నారు. వైస్ ఎంపీపీ రమేష్ టిఆర్ఎస్ సీనియర్ కర్ణం పురుషోత్తం పిఐసి చైర్మన్ సురేందర్ రెడ్డి మాజీ జెడ్పిటిసి సిద్దల శ్రీనివాస్ ఎంపీడీవో పుష్పసీల కోఆప్షన్ సభ్యుల అక్బర్ బాబా దేవునూరు గ్రామ మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలి

- సీఎం కేసీఆర్ పాలనలో అందరికి సంక్షేమ పథకాలు
- తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి
- తాండూరులో బీసీ బందు లబ్దిదారులకు చెక్కులు అందజేత
- మహిళలకు బతుకమ్మ చీరలు, పంచాయతీలకు స్పోర్ట్ కిట్స్



తాండూరు, అక్టోబర్ 05, (మనం న్యూస్) :వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని వికారాబాద్ జిల్లా తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు. తాండూరు పట్టణంలోని తులసి గార్డెన్ లో గురువారం తాండూరు పట్టణంతో పాటు పెద్దేముల్, కోట్ పల్లి మండలాలకు చెందిన లబ్దిదారులకు బీసీ బంధు కింద మంజూరైన చెక్కులను అందజేశారు. తాండూర్ నియోజకవర్గంలోని వివిధ గ్రామ పంచాయతీలకు కేసీఆర్ ప్లేకిట్స్, మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్. పాలనలో అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అన్ని వర్గాల అభివృద్ధి,సంక్షేమానికి పథకాలను అమలు చేస్తుందన్నారు. అసరా, కళ్యాణలక్ష్మి, దళిత బంధు, బీసీ బందు, గృహలక్ష్మి, మైనార్టీలకు సాయం వంటి పథకాలతో అర్హులైన పేదలు అభివృద్ధి చెందుతున్నారని అన్నారు. అదేవిధంగా గ్రామా పంచాయతీలకు క్రీడా కిట్లను అందజేయడం జరుగుతుందన్నారు. ప్రతి యేడాది మాదిరిగానే మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రజలు ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలన్నారు. బీజేపీ, కాంగ్రెస్ నేతలను నమ్మొద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పట్లోళ్ల దీపా నర్సింలు, మార్కెట్ కమిటి చైర్ పర్సన్ వీఐ శ్రీనివాస్ చారి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అప్పు(నయాం), మున్సిపల్ మాజీ వైస్ చైర్ పర్సన్ పట్లోళ్ల రత్నమాల నర్సింలు, కౌన్సిలర్లు పట్లోళ్ల నీరజాబాల్ రెడ్డి, విజయ దేవి, మంకాల రాఘవేందర్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి
- కస్తూర్బా గాంధీ బాలికల జూనియర్ కళాశాల ప్రారంభం



గరిడేపల్లి/పాలకీడు, అక్టోబర్ 05, (మనం న్యూస్): తెలంగాణ ప్రభుత్వం విద్యారంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, మోడల్ స్కూల్‌లు, కస్తూర్బా కళాశాలలు స్థాపించి పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్యను అందిస్తుందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. గరిడేపల్లి మండల కేంద్రంలో రూ. 1.35కోట్ల రూపాయలతో నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలికల కళాశాల భవనం, పాలకీడు మండల కేంద్రంలో రూ. 3.50కోట్లతో నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలికల జూనియర్ కళాశాల నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ప్రారంభించి మాట్లాడుతూ. తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ఏ రాష్ట్రంలోను అమలు కావడం లేదని ప్రైవేట్, కార్పొరేట్ విద్య సంస్థలను తలదన్నేల రాష్ట్రంలో బీసీ, మైనార్టీ, ఎస్సీ గురుకుల పాఠశాలలు, కళాశాలలు ఏర్పాటు చేసి విద్యార్థులకు విద్యను అందిస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు దేశానికే రోల్ మోడల్‌గా నిలిచాయన్నారు. అనంతరం మండల కేంద్రంలో కళ్యాణలక్ష్మి, షాదిమూబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా బాలికల కళాశాల ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.



# బీసీ యువతకు చేయూత

- మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాములు



కోటపల్లి అక్టోబర్ 05, (మనం న్యూస్) : బిసి యువతకు తెలంగాణ ప్రభుత్వం అనేక ఆర్థిక సంక్షేమ పథకాలను అందించి ఆర్థికంగా ఎదిగేందుకు సహకరిస్తుందని మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాములు అన్నారు. గురువారం తాండూరులో జరిగిన సభలో కోట్పల్లి మండలానికి చెందిన 15 మంది బీసీ యువకులకు లక్ష రూపాయల చెక్కులను తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి చేతుల మీదుగా అందించారు. ఇందులో కోటిపల్లి 9, ఓగులాపూర్ 2, ఇందోల్ 4 చెక్కులను అందించారు. ఈ సందర్భంగా మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాములు మాట్లాడుతూ. బీసీ యువతకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని అందులో భాగంగానే ఆర్థికంగా ఎదిగేందుకు లక్ష రూపాయల ఆర్థిక సా యంని చేయడం సంతోషకరమని అన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

### ఈద్గా వద్ద బోర్వెల్: సదర్ అన్వర్

కోటపల్లి ఈదగలో మంచినీటి వసతిని కల్పించాలని గత కొన్ని రోజుల క్రితం తాండూర్ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డిని మజీద్ సదర్ అన్వర్ అడగగా వెంటనే స్పందించిన తాండూర్ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఈద్గా వద్ద బోర్వెల్ చేయించేందుకు అనుమతించారు. తాండూరు ఎమ్మెల్యే మంజూరు చేసిన బోర్వెల్ ను కోటపల్లి ఈద్గాలో సదర్ అన్వర్ ఆధ్వర్యంలో వేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మహేందర్, గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు సమ్మయ్య, దినేష్, పాండు, ఎక్బాల్, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంక్షేమ పథకాలు దేశానికే రోల్‌మోడల్

- అభివృద్ధిని చూసే బీఆర్ఎస్‌లో చేరికలు
- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



పాలకీడు, అక్టోబర్ 05, (మనం న్యూస్): మండల పరిధిలోని బొత్తలపాలెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు అత్తి సత్యనారాయణ, రామూర్తి, శ్రీనివాస్, 3కుటుంబాలు గురువారం హుజూర్‌నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారందరికి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ. మళ్ళీ అధికారం బీఆర్ఎస్ పార్టీదే అని, ప్రభుత్వ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయని ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని పార్టీలో చేరినవారికి సముచిత స్థానం కలిపిస్తానన్నారు. అర్హులైన వారందరికి గహలక్ష్మిపథకం ద్వారా డబుల్‌బెడ్ రూం ఇండ్లు అందిస్తామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలే మళ్ళీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి తెస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

# ఆత్యాధునిక వసతులతో మహప్రస్థాన సేవలు

- అంతిమ ప్రస్థాన రుసుము రూ. 6 వేలు
- నేటి నుండి ప్రారంభం కానున్న కార్యకలాపాలు
- కాటి కాపర్లతో సమావేశమయిన మంత్రి జగదీష్‌రెడ్డి



సూర్యాపేట అక్టోబర్ 05, మనం న్యూస్: సూర్యాపేట జిల్లా కేంద్రంలో నేటి నుండి మహప్రస్థాన సేవలు ప్రారంభం కానున్నాయని రాష్ట్ర విద్యుత్ శాఖమంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. గురువారం మహప్రస్థాన ప్రాంగనాన్ని పరిశీలించి కాటి కాపర్లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. ఆత్యాధునిక సకల సౌకర్యాలతో రూ. 4.20 కోట్లతో ఆధునికరించిన మహప్రస్థాన సేవలకు సిద్ధంగా ఉందని అన్నారు. అత్యక్రియ రూసుమును రూ. 6 వేలుగా నిర్ణయించడం జరిగిందని, గతంలో ఈ ప్రాంతంలో సౌకర్యాల లేమితో ప్రజలు ఇబ్బందులు పడ్డారని, అత్యక్రియలు నిర్వహించాలంటే జేబులు గుల్ల అయ్యేవని తెలిపారు. ఒకే రుసుముతో అందరికి సమానంగా సౌకర్యాలు అందుబాటులో ఉండే విధంగా కార్యక్రమాలు పూర్తి చేసుకోవాలని అన్నారు. అద్దె ఇండ్లలో ఉండేవారికి ఇంట్లో ఎవరైన చనిపోతే ఎదుర్కొనే సమస్య వర్ణానాతీతమని, ఇంటి యజమానులు పార్థివ దేహాన్ని ఇంటి ముందు వుంచకూడదని చెప్పడం ఒక ఎత్తైతే, భౌతికకాయాన్ని ఎక్కడ ఉంచాలో తెలియక ఎన్నో ఇబ్బందులను వేదుర్కునేవారని, అటువంటి అభాగ్యుల కోసం మహప్రస్థానంలో మృతి చెందిన నాటి నుండి కర్మకాండ అయ్యేవరకు అన్ని కార్యక్రమాలు మహప్రస్థానంలో ఉండి జరిపించుకునే వీలుగా నిర్మాణాలకు శ్రీకారం చుట్టామని, అతితక్కువ ఫీజుతో పదిమంది కుటుంబ సభ్యులు ఉండే విధంగా రెండు కాటేజ్‌లను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. మంత్రి వెంట మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, కౌన్సిలర్‌లు చింతలపాటి భరత్, బిఆర్‌ఎస్ నాయకులు గండూరి ప్రకాశ్, మద్ది శ్రీను, వల్దాస్ జానీ, నంద్యాల దయాకర్‌రెడ్డి, కమీషనర్ రామాంజుల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహేందర్‌కు నివాళులర్పించిన బీఆర్‌ఎస్ నాయకులు



తిరుమలగిరి, అక్టోబర్ 05, (మనం న్యూస్): మండలంలోని తాటిపాముల గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీరామ్ తండాకు చెందిన బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు ధరావత్ మహేందర్‌నాయక్ ఆనారోగ్యంతో గురువారం మృతి చెందారు. మహేందర్ కుటుంబాన్ని బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎస్. రఘునందన్‌రెడ్డి పరామర్శించి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు కె. అంజయ్య, కోర్న ప్రవీణ్, ఎర్ర శ్రీను, ఎల్లయ్య, సురేష్, పురుషోత్తం పాల్గొన్నారు.

## బీసీలను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ ధ్యేయం



జాజిరెడ్డిగూడెం, అక్టోబర్ 05, (మనం న్యూస్): బీసీ కుటుంబాలను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ ధ్యేయమని జాజిరెడ్డిగూడెం ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్, జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ అన్నారు. గురువారం జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లి మండల పరిషత్ కార్యాలయంలో లబ్దిదారులకు బీసీ బంధు చెక్కులను పంపిణీ చేశారు. అలాగే క్రికెట్, వాలిబాల్ కిట్లును పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో సమస్యలు పరిష్కరించాలి

- అఖిలపక్షం ఆధ్వర్యంలో ధర్నా




గరిడేపల్లి, అక్టోబర్ 5, మనం న్యూస్: మండల పరిధిలోని కీతవారిగూడెం సబ్‌స్టేషన్ కార్యాలయం ముందు గురువారం అఖిలపక్ష రైతు సంఘం ఆధ్వర్యంలో విద్యుత్ సరఫరాలో వస్తున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ధర్నా కార్యక్రమం చేపట్టారు. అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు పోటు లక్ష్మయ్య, మండల కాంగ్రెస్ కార్యదర్శి కందుల వెంకటేశ్వర్లు, రైతు సంఘం నాయకులు యనాల సోమయ్యలు మాట్లాడుతూ.... ఒక వైపు సాగర్ నీరు రావడం లేదని, బావులు, బొర్ల క్రింద వేసుకున్న పంట పొలాల సాగు విద్యుత్ సరఫరా సక్రమంగా రాకపోవడం వలన పొలాలు ఎండిపోతున్నాయని 24గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం నాణ్యమైన విద్యుత్‌ను, విద్యుత్ సరఫరాలో సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. తక్షణమే లోఓల్టేజ్ సమస్యలు పరిష్కరించి రైతులను ఆదుకోవాలన్నారు. లేని యడల అఖిలపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు మేకల కనకరావు, వెంకటేశ్వర్లు, నాగయ్య, భిక్షం, సాంభయ్య, రాజు, నవీన్, శ్రీను, వెంకటయ్య,జాన్‌రెడ్డి, తిరపయ్య,లుకాస్, బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వైద్యానికి ప్రభుత్వం అధిక చొరవ తీసుకుంటుంది



సూర్యాపేట, అక్టోబర్ 05, మనం ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని వైద్యరంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. గురువారం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో సర్వజన వైద్యశాలకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. ఉమ్మడి రాష్ట్రంలో పేదలు ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లాలంటే భయపడేవారని, రాష్ట్రం సిద్ధించిన తర్వాత సిఎం కేసిఆర్ కార్పోరేట్‌ను తలదన్నెలా ప్రభుత్వ వైద్యశాలలను తీర్చిదిద్దుతున్నారని, గ్రామ స్థాయి నుండి పట్టణ, నగరాలలో ప్రజలకు నిత్యం డాక్టర్లు అందుబాటులో ఉంటు మెరుగైన చికిత్సను అందిస్తున్నారని పేర్కొన్నారు. రూ. కోట్లు ఖర్చు చేసి ఆసుపత్రిలో అత్యధునిక పరికరాలతో ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకుంటున్న ప్రభుత్వం బిఆర్‌ఎస్ ప్రభుత్వమన్నారు. గత పాలకుల హయంలో ప్రభుత్వ ఆసుపత్రులు ఏలా ఉండేవో అందరికి తెలుసునని, ఏ నాయకుడు వాటి బాగోగులను ఏనాడు పట్టించుకోలేదన్నారు. రానున్న రోజుల్లో సూర్యాపేటలో అన్ని హంగులతో వైద్యం రూపురేఖలు మారుతాయన్నారు. సర్వజన వైద్యశాలకు రూ. 190 కోట్లతో నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ శారద, జనరల్ ఆసుపత్రి సుపరిండెంట్ మురళీధర్‌రెడ్డి, కౌన్సిలర్ చిరువేళ్ల లక్ష్మీకాంతమ్మ, డాక్టర్లు, తదితరులుపాల్గొన్నారు. అనంతరం నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనుల్లో భాగంగా పెరిక, ముదిరాజ్, మాల, వైశ్య, గౌడ కులాలకు సంబంధించిన ఆత్మగౌరవ భవనాలకు శంకుస్థాపన చేశారు.

**ఆలయ రాజగోపురం నిర్మాణానికి రూ. 50 లక్షలు కేటాయింపు**

దురాజ్‌పల్లిలో యాదవుల ఆరాధ్య దైవం లింగమంతుల స్వామి ఆలయ గోపురానికి రూ. 50 లక్షలను కేటాయిస్తున్నట్లు రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి ప్రకటించారు.ఠ

# సబ్బండ వర్గాలకు ఆర్థిక చేయూత

- ఎమ్మెల్యే గాదరి



తిరుమలగిరి అక్టోబర్ 05, మనం న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ సబ్బండ వర్గాలకు ఆర్థిక చేయూత ఇస్తున్నాడని స్థానిక శాసనసభ్యుడు గాదరి కిషోర్‌కూమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఆయన నివాసంలో 200 మంది లబ్ధిదారులకు బిసి బంధు చెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. వెనుకబడిన వర్గాలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలనే ఏకైక లక్ష్యంతో కేసిఆర్ దళిత బంధు, బిసి బంధు, మైనార్టీ బంధులను తీసుకుని వచ్చారని, అలాగే యాదవులకు గొర్రెలపంపిణితో సంక్షేమాలు అమలు చేస్తున్నారని తెలిపారు. దళితులు కనివిని ఎరుగని రీతిలో ఒక్కో కుటుంబానికి దళితబంధు కింద రూ. 10 లక్షలను కేటాయించి చరిత్ర సృష్టించిన ఘనుడు ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావని కొనియడారు. ప్రభుత్వం ఆర్థికంగా కల్పించిన డబ్బులను ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యా, వైద్యం, వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యతను కల్పిస్తున్నారని, కేంద్ర విద్యార్థులు ఇతర దేశాలలో చదువుకోడానికి రూ. 20 లక్షల సహాయంతో పాటు ఇతర రాష్ట్రాలలో విద్యనభ్యసించే వారికి రూ. 2 లక్షలను ఇవ్వడానికి జిఓ కూడా విడుదల చేశారని వివరించారు. అన్ని ఆరోగ్య కేంద్రాలలో వైద్య సదుపాయాలు కల్పించి, గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్యం ప్రభుత్వం అందజేస్తుందని, కేసిఆర్ కిట్లు, ఆడబిడ్డకు రూ. 13 వేలు, మగ బిడ్డకు రూ. 12 వేలను ప్రసూతి ఖర్చును అందజేస్తున్నారని పేర్కొన్నారు. రైతుబంధు ఎరానికి రూ. 10వేలు, రైతు బీమా రూ. 5 లక్షలు ఇస్తున్నామని, నాడు బీడుగా ఉన్న భూములు కాళేశ్వర జలాలతో పచ్చని పైరులతో కళకళలాడుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో 13 లక్షల మందికి షాదీ ముభారక్, కళ్యాణ లక్ష్మీ పథకం అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిసి కార్పోరేషన్ ప్రిన్సిపల్ సెక్రటరి బుర్ర వేంకటేశం, జడ్పీ చైర్ పర్సన్ గుజ్జ దీపిక, కార్పోరేషన్ చైర్మన్ పల్లె రవికూమార్, నాయకులు రజాక్, కొమ్మినేని స్రవంతి, స్నేహలత, కమీషనర్ దండు శ్రీను, ఎమ్మార్వో రమణారెడ్డి, ఎంపిడిఓ ఉమేష్‌చారి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, జడ్పిటిసిలు, పిఏసిఎస్ చైర్మన్‌లు తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహాలను తరుచు పర్యవేక్షించాలి




సూర్యాపేట టౌన్, అక్టోబర్ 05, మనం న్యూస్: సంక్షేమ హస్టళ్లు, ఆశ్రమ పాఠశాలలు, కళాశాలల వసతి గృహాలను సంబంధిత అధికారులు తరుచు పర్యవేక్షించాలని జడ్పీటిసి బాణాల కవిత అన్నారు. గురువారం జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన 6వ స్థాయి(సాంఘిక సంక్షేమం) సంఘం చైర్ పర్సన్ గా వ్యవహరించారు. ఈ సందర్భంగా మాటాడుతూ. వసతి గృహాల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సీజనల వ్యాధులు మలేరియా, టైపాయిడ్, డెంగ్యూ వంటి విష జ్వరాల బారిన విద్యార్థులు పడకుండా అధికారులు శ్రద్ధ వహించాలని సూచించారు. విద్యార్థులకు చల్లని ఆహార పదర్థాలను కాకుండా అప్పుడే తయారు చేసిన వేడిగా ఉండే నాణ్యమైన వంట పదార్థాలను వడ్డించాలన్నారు. పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లు 33 శాతం పెంచడం, రాష్ట్రంలో దళితబంధు అమలు చేయడం వంటివాటిపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సిఈఓ సురేష్‌కూమార్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఆట వస్తువుల పంపిణీ



తిరుమలగిరి, అక్టోబర్ 05, మనం న్యూస్: మున్సిపల్ కార్యాలయంలో ఆట వస్తువులు, బతుకమ్మ చీరలను గురువారం మున్సిపల్ చైర్ పర్సన్ పోతురాజు రజిని చేతులమీదుగా పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ దండు శ్రీను, కౌన్సిలర్‌లు శ్రీలత, ప్రియలత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**తొండ గ్రామంలో బతుకమ్మ చీరల పంపిణి**

మండల పరిధిలోని తొండ గ్రామంలో స్థానిక ఎంపిపి స్నేహలత, సర్పంచ్ శాంతరావు గురువారం మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి యాకూబ్‌రెడ్డి, మత్స్యకారుల అధ్యక్షుడు బుడిగె రామాంజనేయులు, వార్డు మెంబర్లు నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ పైనుండి పడి వ్యక్తి మృతి



తిరుమలగిరి, అక్టోబర్ 05, మనం న్యూస్: ట్రాక్టర్ పై నుండి పడి వ్యక్తిమృతి చెందిన సంఘటన పట్టణంలోని నందపురం రోడ్డు వెంగపాలెం వాగు వద్ద గురువారం తెల్లవారు జామున చోటు చేసుకుంది. పోలీసులు, ప్రత్యక్ష సాక్షుల వివరాలప్రకారం. పట్టణానికి చెందిన ట్రాక్టర్ ఓనర్ చీమల కూమార్(30) అతి వేగంతో ఇసుకను ట్రాక్టర్‌పై నింపుకువచ్చేందుకు వెళుతున్న క్రమంలో ఈ ప్రమాదం జరిగిన వెంటనే ఈ ప్రమాదంలో కూమార్ మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి భార్య, ముగ్గురు కూతుర్లు ఉన్నారు. గత కొన్ని సంవత్సరాల క్రితం తన సోదరుడు విద్యుత్ షాకుతో మృతి చెందాడు. దీనిని మరువక ముందే కూమార్ మృతితో ఆ కుటుంబంలో విషాదచాయలు అలుముకున్నాయి. మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం తుంగతుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## జీతెలుగులో తెలుగు మీడియం, జాబిల్లి కోసం ఆకాశమల్లే




సూర్యాపేట టౌన్ అక్టోబర్ 05, మనం న్యూస్: రెండు తెలుగు రాష్ట్రాలు ఎంతో ఆదరించి, అభిమానించే జీతెలుగు టెలివిజన్‌లో ఈ నెల 8న తెలుగు బాషపై ఎటువంటి అవగాహనలేని 8 మంది విదేశీ పోటీ దారులకు తెలుగు భాషను బోధించే కార్యక్రమం ప్రారంభం కానుందని, ఈ నెల 9 నుండి పుట్టుకతోనే కష్టాలపాలైన ఓ యువరాణి కథతో ఓ ధరావాహిక ప్రారంభం కానున్నట్లు జీ తెలుగు గురువారం ఒక ప్రకటనలోతెలిపింది. ఈ సందర్భంగా భాలివుడ్ నటి సన్నిలియోన్ చే గ్రాండ్‌గా ప్రారంభం కానున్న తెలుగు మీడియం ఐ స్కూల్ అక్టోబర్8 ఆదివారం రాత్రి 9 గంటలకు ప్రారంభం అవుతుందని, ప్రతి ఆదివారం ప్రసారం అయ్యే ఈ షోకు యాంకర్లుగా రవి, పండులు, బాబాయి, అబ్బాయిలుగా ఎంట్రీ ఇవ్వబోతున్నారని తెలిపారు. అక్టోబర్ 9 నుండి సోమవారం మధ్యాహ్నం 2 గం.లకు జాబిల్లి కోసం ఆకాశమల్లె అనే నూతన దరావాహిక ప్రారంభం అవుతున్నట్లు పేర్కొన్నారు. ఈ దరావాహిక ప్రతి సోమవారం నుండి శనివారం వరకు ప్రసారం అవుతుందని, ఇందులో హర్యాంక రాజవంశానికి చెందిన యువరాణిగా పుట్టిన ఓ అమ్మాయి పుట్టుక తోనే తండ్రిని కోల్పోయి, గుడెంలోని అమ్మాయిగా పెరిగిన యువతి కథ ఆద్యాంతం ఆసక్తికరంగా నడిచే సీరియల్‌లో జాబిల్లికి తన గతం ఎలా తెలుస్తుంది అనేది తెలియాలంటే ప్రతి సోమవారం నుండి శనివారం మద్యాహ్నం 2 గం. ప్రసారం అయ్యే సీరియల్‌ను చూడాలని కోరారు.

## బిఎస్పీ జిల్లా కార్యాలయాన్ని ప్రారంభించిన ఆర్‌ఎస్ ప్రవీణ్



సూర్యాపేట టౌన్, అక్టోబర్ 05, మనం న్యూస్: జిల్లాలో నూతన బహుజన్‌సమాజ్ పార్టీ(బిఎస్పీ) కార్యాలయాన్ని గురువారం ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కూమార్, సూర్యాపేట నియోజకవర్గం ఇంచార్జ్ 13వ కౌన్సిలర్ వట్టె రేణుక యాదవ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రాబోయే ఎన్నికల్లో దొరల పాలనను అంతమొందించి బహుజనుల రాజ్యాన్ని స్థాపిస్తామని, బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు చెందిన నాయకులే రాజ్యాధినేతలుగా పాలన సాగిస్తారని, ఇక బానిస బ్రతుకులు రాష్ట్రంలో నశిస్తాయని అన్నారు. బాంచన్‌దొర అనటం ఇక జరగదని 90 శాతం ఉన్న బహుజనులే శాసనాలు చేస్తారని అన్నారు. రాక్షస పాలన పోయే కాలం దగ్గరలోనే ఉందన్నారు. జిల్లా కేంద్రంలోని జనగాం క్రాస్ రోడ్డు నుండి విద్యానగర్‌లోని పార్టీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు బుడిగె మల్లేష్, చాంద్‌పాష, స్టాలిన్, కుంభం వెంకన్న, వల్లాల సైదులు, మామిడి ఉదయ్, సుమన్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అభివృద్ధి చూసి విపక్షాలకు వణుకు మొదలైంది



పెన్‌పహాడ్, అక్టోబర్ 05, (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చూసి విపక్ష నాయకులకు వణుకు మొదలైందని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. గురువారం పరిధిలోని చిదేళ్ల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ వారు ఏర్పాటు చేసిన రూ. 9కోట్ల70లక్షల అంచనా విలువ గల 10వేలమెట్రిక్ టన్నుల గోదాము నిర్మాణముకు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి విప్లవాత్మక నిర్ణయాలతో రాష్ట్రంలో వ్యవసాయం సుభిక్షంగా మారిందని దేశంలో అన్ని రాష్ట్రల కంటే పంట ఉత్పత్తి సామర్ధ్యం రాష్ట్రంలో భారీగా పెరిగిందన్నారు. తెలంగాణలోని గోడములకు జాతీయ స్థాయి గుర్తింపు దక్కడం గర్వకారణం అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న 60 సంవత్సరాల కాలం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. అనంతరం గ్రామంలో సి.డి.పి నిధుల ద్వారా ఏర్పాటు చేసిన ప్రయాణికుల ప్రాంగణంను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ నెమ్మది బిక్షం, సింగి విండో చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి, నాతల జానకిరాంరెడ్డి, సర్పంచ్ పరెడ్డి సీతారాంరెడ్డి, ఎంపీటీసీ జూలకంటి వెంకట్‌రెడ్డి, వెన్న గోపిరెడ్డి, అమృతరెడ్డి, చెన్ను శ్రీనివాస్‌రెడ్డి, సూదిరెడ్డి సత్యనారాయణ, కీర్తి వెంకట్రావ్, చింత రాంబాబు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకనకదుర్గ ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

పెన్‌పహాడ్, అక్టోబర్ 05, (మనం న్యూస్): పెన్‌పహాడ్ మండల పరిధిలో లింగాల గ్రామంలో శ్రీకనకదుర్గ ఆలయంలో గ్రామ సర్పంచ్ మామిడి వెంకన్న పురోహితులు ఇరువంటి సత్యనారాయణశర్మ ఆధ్వర్యంలో శ్రీకనకదుర్గ ఆలయ కమిటీ గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. నూతన కమిటీ అధ్యక్షులుగా కేశిరెడ్డి కోటిరెడ్డి, ఉపాధ్యక్షులుగా నలపు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి మామిడి అరవింద్, సహాయ కార్యదర్శిగా రణపంగా దుర్గయ్య, కోశాధికారిగా ఏసు రాజు, దుర్గయ్య, గౌరవ సలహాదారులుగా మామిడి శ్రీనివాస్, దాచేపల్లి భరత్ కమిటీ సభ్యులుగా మామిడి చంద్రం, గార్లపాటి వెంకట్‌రెడ్డి, కొన్నె అంజనేయులు, పాల్వాయి ప్రభాకర్, లోడంగి వెంకటేశ్వర్లు, సైదులు, వినోద్, వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, కోటయ్య, అంజయ్య, వెంకన్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈకార్యక్రమంలో శివాలయం కమిటీ చైర్మన్ దాచేపల్లి సుధాకర్, గ్రామ పెద్దలు నల్లపు శ్రీనివాస్, గార్లపాటి మల్లారెడ్డి, జగన్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, రంగారెడ్డి, లక్ష్మి నర్సయ్య, వెంకన్న, మణిదీప్, నరేష్, జనార్ధన్ పాల్గొన్నారు.

## అల్గునూర్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



తిమ్మాపూర్, అక్టోబర్ 5, (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అల్గునూర్ (8వ డివిజన్)లో గురువారం మానకొండూర్ ఎమ్మెల్యే డా.రసమయి బాలకిషన్ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సల్ల శారద-రవీందర్, సింగిల్ విండో చైర్మన్ సింగిరెడ్డి స్వామి రెడ్డి, గ్రామ శాఖ పార్టీ అధ్యక్షులు జాప శ్రీని వాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ చిందం కిష్టయ్య, నాయ కులు సల్ల మహేందర్, దాసం కమలాకర్‌లతో పాటు పార్టీ శ్రేణులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## స్టే ఇవ్వాలని హైకోర్ట్ ఫుల్ బెంచ్‌ను ఆశ్రయించిన యాజమాన్యం

- ఈ నెల 11 వ తేదీకి వాయిదా వేసిన ధర్మాసనం
- ఈ నెల 6 నాడు నామినే షన్ వేస్తాము
- వాసిరెడ్డి సీతారామయ్య,రాష్ట్ర అధ్యక్షుడు,ఏ.ఐ.టి.యు.సి.



మంచిర్యాల, అక్టోబర్5 (మనం న్యూస్): సింగరేణి ఎన్నికలు వాయిదా వేయాలని లక్షల రూపాయలు ఖర్చుపెట్టి సుప్రీం కోర్ట్ న్యాయవాది అయిన అరవింద్ సూద్‌ను సింగరేణి యాజమాన్యం ఆయన గురువారం నాడు హై కోర్టులో సింగరేణిలో 12 సంఘాలు ఎన్నికలు వాయిదాను కోరారు.అంతే కాక రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు ఉన్నందున ఎన్నికలు వాయిదా వేయాలని కోరినట్లు ఏ.ఐ.టి.యు.సి యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య తెలిపారు. సింగరేణి ప్రాంతం మావోయిస్టుల ప్రభావిత ప్రాంతంకాబట్టి శాంతి భద్రతల సమస్యలు ఉత్పన్నం ఆయ్యే అవకాశం ఉన్నందున ప్రస్తుతం ఎన్నికలు జరుపలేమని, అసెంబ్లీ ఎన్నికల తరువాత సింగరేణిలో ఎన్నికలు జరుపుతామని హై కోర్టును కోరారని అన్నారు. తరువాత తమ యూనియన్ తరుపున అడ్వకేట్ విద్యాసాగర్ తన వాదనలు వినిపించారని అన్నికార్మిక అంఘాలు ఎన్నికల కోసం ఒప్పుకున్న త రువాతనే ఎన్నికల చీఫ్ లేబర్ కమిషనర్ ప్రస్తుత డిప్యూటీ చీఫ్ లేబ ర్ కమిషనర్ ఉన్న శ్రీనివాసును ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా నియమించడం జరిగిందని, ఆయన ఎన్నికల షెడ్యూల్ ను విడుద ల చేశారని, దాని ప్రకారమే ఎన్నికలు జరుపాలని హై కోర్టును కోరిన ట్లు సీతా రామయ్య తెలిపారు.ఇరు పక్షాల వాదనలు విన్న ధర్మాస నం ఈ కేసును ఈనెల 11వ తారీకుకు వాయిదా వేసిందన్నారు. కా వున ఎన్నికల ప్రక్రియ ఆగదని, ఈ నెల 6వ తేదీ తమ యూని యన్ ఏ.ఐ.టి.యు.సి. మరియు బి.ఎం.ఎస్.లు యూనియన్ నామి నే షన్‌వేస్తున్నాయన్నారు. ఇక 7వ తేదీవరకు నామినేషన్ వేయని సంఘాలు ఎన్నికల్లో పోటీచేసే అవకాశం లేదు. కనుక ఎన్నికల ప్రక్రి యపై కొన్ని కార్మిక సంఘాలు చేసేదుష్ప్రచారాలను నమ్మవద్దని కా ర్మికులకు ఆయన విజ్ఞప్తి చేశారు .

## వెంటనే సంక్షేమ పథకాలు మంజూరు చేయాలి

- జనసేన పార్టీ నాయకులు కాసరాజు డిమాండ్



కరీంనగర్, అక్టోబర్ 05, (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా లోని అన్ని మండల కేంద్రలో లబ్ధిదారులను ఎంపిక చేసి వారికి వెంటనే సంక్షేమ పథకాలు మంజూరు చేయాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా జనసేనపార్టీ నాయకులు కాసరాజు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరీంనగర్‌లో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అన్ని సంక్షేమ పథకాలు ఇస్తున్నారన్నారు. అర్హులైన నిరుపేద లబ్ధిదారులకు ఇవ్వడం లేదన్నారు. అదే విధంగా నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే అర్హులకు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

## సుడా సమావేశం



కరీంనగర్, అక్టోబర్ 5 (మనం న్యూస్): శాతవాహన అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ కార్యాలయంలో గురువారం సుడా చైర్మన్ జి వి. రామకృష్ణారావు అధ్యక్షతన సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రామకృష్ణారావు, సుడా వైస్ చైర్మన్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ సుడా పరిధిలోలే అవుట్‌ల అనుమతుల్లో ఎలాంటి జాప్యం జరగకుండా చూడాలని, లే-అవుట్‌ల అనుమతులు నిబంధ నల ప్రకారమే ఇవ్వాలని సూచించారు. సుడా పరిధిలోని గ్రామాల్లో నగర సుందరీకరణ, వీధి దీపాలు, సెంట్రల్ లైటింగ్, సిసి రోడ్లు, ట్యాంక్ బండ్‌ల నిర్మాణాలకు 7.13 కోట్ల రూపాయలను కేటాయించినట్లు తెలిపారు. ప్రస్తుతం 15 కోట్ల రూపాయలతో సుడా పరిధిలో నిర్మాణంలో ఉన్న పనులలో నాణ్యత లోపం లేకుండా, పనులలో జాప్యం జరగకుండా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని అధికారులకు సూచనలిచ్చారు. సుడా పరిధిలోని గ్రామాల నుండి ఎల్ఆర్ఎస్ కింద మొత్తం 15వేల569 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. ఈ ధరఖాస్తుల పరిశీలన ప్రక్రియ ప్రారంభమైందని, ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సుడా సభ్యులు చీటి రాజేందర్‌రావు, మంద రమేష్, చిగిరి శోభ, తోట మధు, వొళ్లాల శ్రీనివాస్, వంగర రవీందర్, కాటం సురేష్, తిరుపతి నాయక్, సుడా అధికారులు నాగమల్లేశ్వర్ రావు, కిష్టప్ప, విద్యాసాగర్, వెంకటేశం, సత్తయ్య, ఆంజనేయులు, రింషా పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

- బీఆర్ఎస్‌కు నిరుద్యోగులతో తగిన గుణపాఠం తప్పదు
- లక్షలాది మంది నిరుద్యోగుల జీవితాలను రోడ్డున పడేసిన ప్రభుత్వం
- ఏబీవీపీ జిల్లా కన్వీనర్ రాజశేఖర్



పెద్దపల్లి, అక్టోబర్05, (మనం ప్రతినిధి): దేశంలోనే ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేపర్ లీకులతో, పరీక్షల రద్దులతో మొదటి స్థానంలో నిలిచన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష రెండోసారి రద్దు కావడం ప్రభుత్వం యొక్క నిర్లక్ష్య పూరిత వైఖరి అని ఏబీవీపీ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ మండిపడ్డారు. గురువారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ తెలంగాణరాష్ట్ర శాఖ పిలుపు మేరకు పెద్దపల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రభుత్వ దిష్టి బొమ్మను దగ్దం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో టీఎస్పీఎస్సీ నిర్వహించిన గ్రూప్-1 మరియు ఇతర ప్రశ్నపత్రాలను అమ్ముకోవడానికి ప్రయత్నించి లక్షలాదిమంది నిరుద్యోగుల జీవితాలను రోడ్డున పడేసిన రాష్ట్ర ప్రభుత్వం పైన చేసిన అనేక ఉద్యమాల కారణంగా పరీక్షలను రద్దుచేసి నిర్వహించినరీ పరీక్షల్లో కూడా సరైనగువంటి చర్యలు పాటించకుండా ఇష్టానుసారంగా గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను నిర్వహించి రెండోసారి కూడా పరీక్ష రద్దుకి కారణమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండోసారి నిర్వహించిన గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణలో బయోమెట్రిక్ వివరాలు, హాల్ టికెట్ నెంబర్ లేకుండా ఓఎంఆర్ షీట్ ఇచ్చి అసేంటిఫిక్ గా పరీక్ష నిర్వహించడం కారణంగా పలువురు అభ్యర్థులు న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో రెండోసారి గ్రూప్-1 పరీక్ష రద్దు చేయడం జరిగిందన్నారు. ఈప్రభుత్వానికి ఉద్యోగాలు భర్తీ చేయాలనే ఉద్దేశ్యం లేదని ఎలక్షన్లు దగ్గరకొస్తున్నాయనే కారణంతో ఓటుబ్యాంక్ కోసం ఆడప, తడప నోటిఫికేషన్లు ఇస్తూ పేపర్ లీకేజీలతో కుట్రపూరితంగా నిరుద్యోగుల జీవితాలను రోడ్డుకీడిస్తున్నాయని మండిపడ్డారు. దీనిలో భాగమే పేపర్లు అమ్ముకోవడానికి ప్రయత్నించడం, ప్రశ్న పత్రాలలో తప్పులు దొర్లే విధంగా వ్యవహరించడం ఏదో ఒక రకంగా కోర్టు ద్వారా పరీక్షను రద్దు చేయించి ఉద్యోగాల భర్తీని ఆపడం కోసమే చేస్తున్న కుట్ర మరోసారి తేటతెల్లమైందని అన్నారు. ఈప్రభుత్వం నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లుతూ అనైతికంగా రాష్ట్ర ప్రభుత్వం శాపంగా మారిందని అన్నారు. టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీకి కారణమైన టీఎస్పీఎస్సీ సెక్రటరీ, చైర్మన్‌లను తొలగించి పారదర్శకంగా పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. గతంలో లీకేజీ సంఘటనపైన కనీసం ప్రభుత్వం స్పందించని చేతగాని రాష్ట్ర సీఎం ఇప్పటికైనా మొద్దు నిద్ర వీడి నిరుద్యోగులకు ఏవిధంగా భరోసాని ఇస్తాడో వెంటనే బహిర్గతంగా క్షమాపణ చెప్తూ తమ తప్పుని ఒప్పుకొని బాధ్యత వహించాల్సిన అవసరం ఉందని ఆరోపించారు. తొమ్మిదేళ్లుగా నియామకాలను తుంగలో తొక్కుతూ లక్షలాది మంది నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడిన రాష్ట్ర ప్రభుత్వానికి ఇక పాలించే నైతిక బాధ్యత లేదని హెచ్చరించారు. తక్షణమే రాష్ట్ర ముఖ్యమంత్రి దీని పట్ల స్పందించి తప్పిదాలు ఉన్నాయని గ్రూప్-1 పరీక్షలు ఏవిధంగా రద్దు చేశారో ఆతప్పిదాలకు కారణమైనటువంటి టీఎస్పీఎస్సీ నీ రద్దుచేసి చైర్మన్, సెక్రటరీ మరియు రాష్ట్ర సీఎం బహిర్గతంగా క్షమాపణ చెప్పి రాష్ట్రాన్ని పరిపాలించడానికి ఎటువంటి నైతిక బాధ్యత లేదని ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుందని అన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వేల్పుల నాగచంద్ర, జిల్లా హాస్టల్స్ కన్వీనర్ రాసురి ప్రవీణ్, ఎస్ఎఫ్‌డీ జిల్లా కన్వీనర్ శ్రీపతి సాయితేజ, పెద్దపల్లి నగర కార్యదర్శి యతిరాజు అజయ్, జోనల్ ఇంచార్జీలు అరవింద్, రాకేష్, నాయకులు శ్రీనివాస్, ఆదిత్య, వంశీ, వివేక్, జితేందర్, నరేష్, అజయ్‌లతో పాటు పాల్గొన్నారు.

## సింగరేణి ఉద్యోగులకు 32శాతం లాభాల వాటా

- 16న రూ.711.8 కోట్ల పంపిణీ




మంచిర్యాల, అక్టోబర్ 5 (మనం న్యూస్): సింగరేణి అధికారులకు, ఉద్యోగులకు ఈ నెల 16వ తేదీన 2022-23 వార్షిక సంవత్సర లాభాలను చెల్లించడానికి ఎట్టకేలకు సింగరేణి యాజమాన్యం నిర్ణయించింది. ఈ మేరకు గురువారం ఆదేశాలు జారీ చేసింది. కంపెనీకి వచ్చిన 2,222.46 కోట్ల రూపాయల నిఖర లాభాల్లో రాష్ట్ర ముఖ్య మంత్రి ప్రకటించిన విధంగా 32 శాతాన్ని లెక్కలోకి తీసుకుని అధికారులకు, ఉద్యోగులకు 711.8 కోట్ల రూపాయలను సింగరేణి యజమాన్యం ఉద్యోగుల బ్యాంకు ఖాతాల్లో జమ జేయనుంది. విధి, విధానాల ప్రకారం 2022-23 వార్షిక సంవత్సరంలో వంద ఆక్యువల్ మస్టర్లు చేసిన వారు మాత్రమే ఈ లాభాలు పొందడానికి అర్హులు. లాభాల్లో 85 శాతం హాజరు మీద ఒక శాతం ఇన్సెంటివ్ పెర్ఫార్మన్స్ మీద, 14 శాతం గ్రూప్ పెర్ఫార్మన్స్ అనగా గని, ఏరియా, కంపెనీ లెవెల్ లెక్కలోకి తీసుకోవడం జరుగుతుంది. ఎవరైతే ట్రైనీస్ ఉన్నారో వారికి కూడా ఈ లాభాల వాటాకు అర్హులైనప్పటికీ 31.03.2023 వరకు 100 మస్టర్లు చేసి ఉండాలి. ఇక ఎవరికీ ఎంత శాతం అనే వివరాల్లోకి వెళితే అండర్ గ్రౌండ్ వారికి ఒక్క ఆక్యువల్ మస్టర్‌కు 662.74 రూపాయలు లెక్కలోకి తీసుకోవడం జరుగుతుంది. ఇక సర్ఫేసు అనగా ఓపెన్ కాస్ట్, కోల్ స్క్రీనింగ్ ప్లాంట్, జైపూర్ పవర్ ప్లాంట్ వారికి ఒక్క ఆక్యువల్ మస్టర్‌కు 524.66 రూపాయలు, జనరల్ మేనేజర్ కార్యాలయంలోని ఉద్యోగులకు ఆక్యువల్ మస్టర్‌కు 484.31 రూపాయల వంతున చెల్లిస్తారు. ఈ లెక్కన ఒక్కొకరికి లక్షకు పైగా నుంచి రెండు లక్షల రూపాయల వరకు పైగా లాభాల వాటాను అధికారులు, ఉద్యోగులు పొందనున్నారు. గత 2021-22 వార్షిక సంవత్సరం లాభాలను ఒకసారి పరిశీలిస్తే 30 శాతం వాటాతో 368 కోట్ల పంపిణీ జరిగింది. అండర్ గ్రౌండ్ వారికి ఒక్క ఆక్యువల్ మస్టర్‌కు 347.75 రూపాయలు, సర్ఫేసు అనగా ఓపెన్ కాస్ట్, కోల్ స్క్రీనింగ్ ప్లాంట్, జైపూర్ పవర్ ప్లాంట్ వారికి 275.30 రూపాయలు, జనరల్ మేనేజర్ కార్యాలయంలోని వారికి 254.12 రూపాయల వంతున చెల్లించారు. ఇక గొప్ప విషయం ఏమిటంటే గత సింగరేణి 130 సంవత్సరాల కాలంలో ఈ సారి లాభాల వాటా సరికొత్త చరిత్ర. కాగా ఇక్కడో విషయం ప్రతి ఒక్కరు తప్పనిసరిగా అంగీకరించ వలసిన ముఖ్య విషయం ఏమిటంటే, ఇంత పెద్ద మొత్తంలో లాభాల వాటా పొందుతున్నారంటే బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతల యజ్ఞంలో ప్రతి కార్మికుడు, అధికారుల కష్టం, చెమట, సమిష్టి కృషి ఫలితమే అనేది బయటి వారు ఎవ్వరైనా అంగీకరించాలిసిన విషయమనే చెప్పాలి. ఇక లాభాల వాటా చెల్లింపు విషయం కూడా తేలడంతో ఇక మిగిలిన దీపావళి బోనస్ పై దృష్టి పెట్టారు. ఈ నెల 9న జాతీయ సంఘాలతో కోల్ ఇండియాలో చర్చలు జరుగనున్నాయి.

# సమాజ హితులు పాత్రికేయులు

- ప్రెస్ క్లబ్ నిర్మాణానికి పూర్తి సహకారం అందించా
- జర్నలిస్టులకు త్వరలోనే ఇండ్ల స్థలాలు
- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్



గోదావరిఖని, అక్టోబర్ 5, (మనం న్యూస్): గోదావరిఖని ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి పూర్తి సహకారం అందించామని, రామగుండం నియోజకవర్గం జర్నలిస్టులకు త్వరలోనే ఇండ్ల స్థలాలు మాంజూరు అయ్యేలా కృషి చెస్తానని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. గురువారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ నూతన భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం సమయంలో తమకు అండగా గోదావరిఖని ప్రెస్ క్లబ్ నిలిచిందన్నారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్ భవనం మా హాయంలో జరిగిందటే అదృష్టంగా భావిస్తున్నామన్నారు. రేపటి కాలంలో పాత్రికేయ మిత్రులకు ప్రభుత్వం ద్వారా,మా ద్వారా పథకాలలో తగిన ప్రాధాన్యతతో పాటు తెలంగాణ ప్రభుత్వం ద్వారా సంక్షేమ పథకాలు అందేలా కృషి చెస్తామన్నారు. ప్రెస్ క్లబ్ కు మరో 30 లక్షల రూపాయల నిధులను అందిస్తామని హామీ ఇచ్చారు.రామగుండం నియోజకవర్గం పాత్రికేయులకు ఇండ్ల స్థలాలు అతి త్వరలో అందేలా కృషి చెస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ 1 జీఎం చింతల శ్రీనివాస్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మల్లవజులు వంశీ,ప్రధాన కార్యదర్శి పూదరి కుమార్,కోశాధికారి దయానంద్ గాంధీ, డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు, జడ్పిటీసి ఆముల నారాయణ, నాయకులు కౌశిక హరి, ఇంజపురి పులిందర్ పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించని చెన్నై షాపింగ్ మాల్‌కు అనుమతెలా ఇచ్చారు..?

- ట్రాఫిక్ ఇబ్బందులు వస్తున్నా.. పట్టించుకోరా..?
- ప్రైవేటు దుకాణం కోసం బారికేడ్లు పెట్టి ట్రాఫిక్ మళ్లించడమేమిటి..?
- ట్రాఫిక్ సమస్యను పరిష్కరించకపోతే ఆందోళన చేపడతాం
- ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్

కరీంనగర్, అక్టోబర్ 5, (మనం న్యూస్): కరీంనగర్‌లో ఇటీవల ప్రారంభించిన చెన్నయి షాపింగ్ మాల్ నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసినా, నగర పాలక సంస్థ అధికారులు ఏ విధంగా అనుమతులిచ్చారో ప్రజలకు సమాధానం చెప్పాలని ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కోమటిరెడ్డి తేజ్ దీప్ రెడ్డి, బండారి శేఖర్‌లు డిమాండ్ చేశారు. కనీస పార్కింగ్ స్థలం లేకున్నప్పటికీ ప్రధాన రహదారి వెంట షాప్ నిర్వహణకు అనుమతివ్వడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. గురువారం నగరంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత మూడు రోజుల నుండి కోర్టు నుండి బస్టాండు వెళదామంటే తీవ్రమైన ట్రాఫిక్‌తో వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మున్సిపల్, పోలీస్ యంత్రాంగం బారికేడ్‌లు పెట్టి ఆర్టీసీ బస్సులను దారి మళ్ళించడం ఏమిటని ప్రశ్నించారు. అంత పెద్ద షాపింగ్ మాల్ కు నిర్మాణం అనుమతులు ఇచ్చే ముందు పార్కింగ్ స్థలం ఉందా..? ఒక వేళ ఉంటే అది సరిపోతుందా..? అనే విషయాన్ని కనీసం పరిగణలోకి తీసుకోకుండా అనుమతులివ్వడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. ప్రభుత్వ యంత్రాంగం ఒక్క చెన్నయి షాపింగ్ మాల్ కోసం ఊడిగం చేస్తోందని ఆరోపించారు. దీనితో ఆ దారి వెంట వెళ్లే వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ షాపింగ్ మాల్ నిర్మాణం అనుమతుల కోసం పెద్ద ఎత్తున డబ్బులు చేతులు మారినట్లు వారు ఆరోపించారు. నిబంధనలకు వి రుద్ధంగా నిర్మించిన ఈ షాపింగ్ మాల్ అనుమతులపై సమగ్ర విచారణ చేయాలని డిమాండ్ చేశారు. జీవనోపాధి కోసం రోడ్డు పక్కన వ్యాపారం చేసుకునే స్ట్రీట్ వెండర్లను నిత్యం వేధిస్తోన్న నగర పాలక సంస్థ అధి కారులు, పోలీసు సిబ్బంది మరి షాపింగ్ మాల్ పట్ల ఉదాసీనంగా వ్య వహరిస్తుండడంపై అనేక అనుమానాలున్నాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. తక్షణమే నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన చెన్నయి షాపింగ్ మాల్‌పై తక్షణమే చర్యలు తీసుకోవడంతో పాటు అక్రమంగా అను మతులిచ్చిన అధికారులపై శాఖాపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆలిండియ ఫార్వర్డ్ బ్లాక్‌నగర అధ్యక్షులు సత్యారావు, కార్యదర్శి వాషిమ్ హైమద్, చొప్పదండి ఏమ్మెల్యే అభ్యర్థి విజయ్‌కుమార్, జిల్లా కమిటీ సభ్యులు ప్రశాంత్ కుమార్, పులిమాటి సంతోష్, యూ త్ లీగ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.బద్రినేత నాయకులు హరీష్, రాజు, స ల్మాన్, అరవింద్ పాల్గొన్నారు.

## ఘనంగా వెంకటస్వామి 94వ జయంతి



రామకృష్ణాపూర్, అక్టోబర్ 05 (మనం న్యూస్): రామకృష్ణాపూర్ పట్టణంలోని తిలక్‌నగర్‌లో దివంగత మాజీ కేంద్ర మంత్రి గడ్డం వెంకటస్వామి 94వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.బీజేపి పట్టణ అధ్యక్షులు మహంకాళి శ్రీనివాస్ ఎస్సీ మోర్చ పట్టణ అధ్యక్షులు బంగారి ప్రసాద్‌లు వెంకటస్వామి చిత్ర పటానికి పూలా మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పేద ప్రజలకు నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బుక్యబాలాజీ,గుడిసెల తిరుపతి, కనుకుంట్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## షాపింగ్ మాల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

- నిబంధనలను పాటించని షాపింగ్ మాల్‌పై అధికారుల ఉదాసీనతెందుకు..? : సిపిఐ



కరీంనగర్ కలెక్టరేట్, అక్టోబర్ 5, (మనం న్యూస్): ప్రజల రవాణాకు ఇబ్బందులకు గురి చేస్తున్న చెన్నై షాపింగ్ మాల్ యాజమాన్యంపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్‌రెడ్డి, సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులను కోరారు. గురువారం సిపిఐ ఆధ్వర్యంలో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ స్వరూపరాణికి వినతిపత్రం సమర్పించారు. నిబంధనలకు విరుద్దంగా చెన్నై షాపింగ్ మాల్ నిర్మిస్తే స్థానిక మంత్రి గంగుల కమలాకర్ ఎలా ప్రారంభించారని ప్రశ్నించారు. ప్రజలకు అసౌ కర్యం కలుగకుండా చూడాల్సిన మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు కాసులకు ఆశపడి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నా రని ఆరోపించారు. ఇష్టారీతిన రోడ్డుపైనే వాహనాలు పార్కింగ్ చేస్తున్నారని, ఫోర్ వీలర్ వాహనాలు రోడ్డుపైనే నిలిపివేయడం తో దాదాపు అర కిలోమీటర్ మేర అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు. వెంటనే మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు అలాగే ట్రాఫిక్ పోలీసులు ప్రజల రవాణాకు అంతరాయం కలుగకుండా చూడాలని, నిబంధనలకు విరుద్ధంగా షాప్ నిర్వ హిస్తున్న చెన్నై షాపింగ్ మాల్ యాజమాన్యంపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## కార్పొరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పాతపల్లి రవి నియామకం

గోదావరిఖని, అక్టోబర్ 5, (మనం న్యూస్): రామగుండం మున్సిపల్ కార్పొరే షన్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పాతపల్లి రవి కుమార్‌ను పెద్దపెల్లి జిల్లా డిసిసి అధ్యక్షులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ గురువారం నియమించారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటి వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించినందుకు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ కు రవి కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.అలాగేనా నియామకానికి సహకరించి న మంథని శాసన సభ్యులు, మాజీ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, నగర కాంగ్రెస్ అధ్యక్షులు బొంతల రాజేష్, కాల్వలింగస్వామి, యం రవి కుమార్, ఖాజా ఫక్రొద్దిన్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లకు కూడా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# స్థానికంగా ఉండని వైద్య అధికారులపై చర్యలు తీసుకోవాలి

- వైద్య అధికారి అవినాష్ ఏఎన్ఎం కళావతిని సస్పెండ్ చేయాలి
- బదిలీ చేస్తామని డియంఅండ్‌హెచ్‌వో అంబరీష హామీ




గార్ల, అక్టోబర్ 05, (మనం న్యూస్): మండలంలో ప్రజలు విష జ్వరాల ప్రభావంతో రోగాలబారిన పడి ప్రజలు ఇబ్బందులు పడుతుంటే వైద్య అధికారులు మాత్రం రోగులను పట్టించుకోకపోవడమే కాక స్థానికంగా నివాసం ఉండకుండా రాకపోకలు సాగిస్తూ సమయపాలన పాటించడం లేదని సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ వైస్ ఎంపీపీ కట్టెబోయిన శ్రీనివాస్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి జి సక్రు ముల్కనూర్ ఎంపీటీసీ మాళోత్ వెంకట్ లాల్ బిఎస్పి మండల అధ్యక్షులు అజ్మీర వెంకన్నలు ఆరోపించారు. మండలంలోని ముల్కనూరు పిహెచ్‌సి ఆసుపత్రి వైద్య అధికారులు వైద్య సిబ్బంది సమయపాలన పాటించడం లేదని వైద్య సిబ్బంది స్థానికంగా ఉండి ప్రజలకు వైద్యం అందించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ సిపిఎం న్యూ డెమోక్రసీ కాంగ్రెస్ బీఎస్పీ పార్టీల ఆధ్వర్యంలో గ్రామస్థులు రోగులతో కలిసి గురువారం పిహెచ్ సీ ఎదుట పికెటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో విష జ్వరాలు విలయతాండం చేస్తున్న తరుణంలో ఉదయం 9 గంటలకు ఆస్పత్రిలో విధులకు హాజరై సాయంత్రం 4 గంటలకు వరకు ప్రభుత్వ వైద్యం చేయాల్సిన అధికారులు సిబ్బంది 10,11 గంటలకు వచ్చి ప్రభుత్వ వైద్యాన్ని ప్రజలకు అందకుండా చేస్తున్నారని ఆవేదన వెలబుచ్చారు. వరంగల్ ఖమ్మం మానుకోట తదితర ప్రాంతాల నుండి రాకపోకలు సాగిస్తూ సమయపాలన పాటించడం లేదని దీంతో గ్రామీణ ప్రాంతాల్లో రోగాలకు గురైన ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులకువెళ్లి వేల రూపాయలు ఖర్చు చేసి వైద్యం అందించుకోని ప్రాణాలు కాపాడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. కిందిస్థాయి ఆశ వర్కర్లు సమయానికి వచ్చినప్పటికీ వైద్య అధికారులు పై సిబ్బంది సమయపాలన పాటించకపోవడం వలన అనేక మంది రోగులు వైద్యం చేయించుకోకుండ వెను తిరిగి పోయారని వాపోయారు. సమయపాలన పాటించడం లేదని సంబంధిత అధికారులను వైద్య సిబ్బందిని అడిగితే ఫీల్‌లో ఉన్నామని కుంటి సాకులు చెబుతూ సమయపాలన పాటించడం లేదని మండిపడ్డారు. వరంగల్ నుంచి రాకపోకలు సాగిస్తున్న వైద్యాధికారి అవినాష్‌ను సస్పెండ్ చేయాలని, ఆశ కార్యకర్తల పై వేధింపులకు పాల్పడుతున్న ముల్కనూరు ఏ ఎన్ యం కళావతిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళన నిర్వహించారు. ఆందోళన చేస్తున్న సమాచారాన్ని అందుకున్న జిల్లా వైద్య అధికారి అంబరీష పిహెచ్ సి కి చేరుకుని ఆందోళనకారులతో మాట్లాడుతూ తక్షణమే డాక్టర్ అవినాష్ ను బదిలీ చేస్తున్నట్లు, సమయపాలన పాటించకుండా విధులలో నిర్లక్ష్యం వహిస్తూ సుదీర్ఘ కాలంగా విధులు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది ని మరో ప్రాంతానికి బదిలీ చేస్తామని హామి ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ ఆందోళనలో అయా పార్టీల నాయకులు,గ్రామస్థులు వి.వెంకటేశ్వర్లు, జె.సత్యం, బి.లోకేశ్వరావు, కె.మహేశ్వరావు, బి.ఉపేందర్ రెడ్డి, ఆర్.శ్రీను, జె.వెంకన్న, యం.లోకేష్, సాగర్ బాబు,శ్రీ కాంత్, కృష్ణ మూర్తి, శివ, వీరన్న, రాజా,సూజన్ ప్రసాద్, పట్టాభి, నాగేశ్వరరావు, ఉన్నారు.

## మిర్చి తోట వల్ల నష్టపోతున్న రైతులకు నష్టపరిహారం కల్పించాలి



గార్ల, అక్టోబర్ 05, (మనం న్యూస్): మిర్చి తోట వల్ల నష్టపోతున్న రైతులకు నష్టపరిహారం చెల్లించాలని బహుజన సమాజ్ పార్టీ గార్ల బయ్యారం మండలాల ఇన్చార్జ్ అజ్మీర వెంకన్న రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల పరిధిలోని రైతుల మిర్చి తోటలను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా వాణిజ్య పంట అయినటువంటి మిర్చి తోట ఒక రకమైన వైరస్ వల్ల మొక్కపై



భాగాన అతిగా ముడత రావడం వల్ల వాటికిరైతులు ఎలాంటి మందులు పిచికారి చేసినప్పటికీ ఉపయోగం లేకపో యేసరికి తోట మొత్తం పీకి వేయడం జరిగిందని దీని వలన రైతులు అధిక మొత్తంలో పెట్టుబడి పెట్టి మోస పోతున్నారని ప్రభుత్వం గుర్తించి వెంటనే మిర్చి తోట వేసి నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని బహుజన్ సమాజ్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని అన్నారు. మిర్చి తోట వేసిన ష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా నిలబడకపోతే వచ్చే ఎన్నికలలో ఓట్ల ద్వారా ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

## కేసీఆర్ ప్రభుత్వంలో తండాలకు మహర్దశ



కురవి, అక్టోబర్ 05 (మనం న్యూస్): కేసీఆర్ ప్రభుత్వంలో తండాలకు మహర్దశ వచ్చిందని కురవి జడ్పీటిసి బండి వెంకట్ రెడ్డి, కురవి సొసైటీ చైర్మన్ దొడ్డ గోవర్ధన్ రెడ్డి, యూత్ రాష్ట్ర నాయకులు గుగులోతు రవినాయక్ లు అన్నారు. కాకులబొడు తండా నుండి ఖీమా తండా వరకు ఒక కోటి ఇరవై లక్షలు, జంగిలి గొండ ఎక్స్ రోడ్ నుండి కాకులబొడు తండా వరకు ఒక కోటి ఇరవై లక్షలు మొత్తం 2 కోట్ల 40 లక్షలతో ఎమ్మెల్యే రెడ్యానాయక్, మంత్రి సత్యవతి రాథోడ్ సహకారంతో మంజూరీ అయిన బీటీ రోడ్డు పనులను వారు ప్రారంభించారు. కేసీఆర్ ప్రభుత్వంలో ప్రతి తండాకు సీసీ రోడ్లు,బీటీ వచ్చినాయని అన్నారు. గత ప్రభుత్వాలు గిరిజనులను ఓటు బ్యాంకుగానే వాడుకున్నాయని,కాని కేసీఆర్ గిరిజనులను అభివృద్ధిలో అగ్రభాగాన నిలిపారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో రెడ్యానాయక్‌ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. తండాలను గ్రామపంచాయతీ చేసిన ఘనత కేసీఆర్ కే దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నేరడ సర్పంచ్ గుండోజు శ్రీనివాస్, కాకులబొడు తండా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బాణోత్ భద్రు, నేరడ గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు మల్లెపాక మధు, నాయకులు గుగులోతు కిషన్, ఉప సర్పంచ్ వీరేందర్, నాయకులు వీరన్న, శంకర్, బాబురావు, భిక్షపతి, సేవ, శ్రీధర్, రమేష్, లింగ న్న, సిరి, లక్కు, బిచ్చు, నరేష్ పాల్గొన్నారు.

## ఏఎన్ఎంల ముందస్తు అరెస్టు

గార్ల, అక్టోబర్ 05, (మనం న్యూస్): ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేం దుకు కృషి చేస్తున్న ఏఎన్ఎం లను అక్రమ అరెస్టులు చేయడం సమంజసం కాదని సెకండ్ ఏఎన్ఎంలు జయ పార్వతిలు అన్నారు కమిషనరేట్ ముట్టడి నేపథ్యంలో గార్ల మండల పరిధిలోని ముల్కనూర్ పీహెచ్ సీలో విధులు నిర్వహిస్తున్న సెకండ్ ఏఎన్ఎంలను ఎస్సై బానోతు వెంకన్న ఆధ్వర్యంలో గురువారం మహిళ పోలీసులతో ముందస్తు అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించారు. తమ న్యాయమైన సమస్యలను పరిష్క రించాలని డిమాండ్ చేస్తూ కమిషనరేట్ ముట్టడికి పిలుపు మేరకు వెళ్తున్న వీరిని అదుపులోకి తీసుకున్నారు. అరెస్ట్ అయిన వారిలో జయ, పార్వతి, సునీత, ఇంద్రజ, సదాలి, కవిత, శాంతాబాయి తదితరులు ఉన్నారు.

# అంగన్‌వాడీల సమ్మె విరమణ



గార్ల, అక్టోబర్ 05, (మనం న్యూస్): అంగన్ వాడీల సమ్మె డిమాండ్లను పరిష్కరించడానికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించి వారి డిమాండ్‌లను పరిష్కరిస్తామి హామి ఇవ్వడం జరిగిందని సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ యూనియన్ జిల్లా నాయకురాలు నీలాదేవిలు అన్నారు. గత 24 రోజులుగా అంగనవాడీల సమస్యలను పరిష్కరించాలని జెఎసి రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా తెలంగాణ అంగనవాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్వర్యంలో నిర్వహించిన సమ్మెను మంత్రుల హామీలతో విరమిస్తున్నట్లు ప్రకటించి గురువారం మండల కేంద్రంలో ప్రదర్శన చేపట్టి విజయోత్సవ సంబురాలు నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ అంగన్ వాడీ ఉద్యోగులకు పిఆర్‌సి కమిటీ వేసి ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా 5 శాతం ఐఆర్ వర్తింపజేస్తామని పిఆర్‌సి ఫైనల్ చేసేటప్పుడు వేతనాలు పెంచుతామని హామి ఇచ్చినట్లు తెలిపారు.రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్స్ కు 2 లక్షలు హెల్పర్స్ కు 1 లక్ష పెంచుతామని 2 లక్షల ప్రమాద భీమా ఆసరా పెన్షన్ నులు వర్తింప చేస్తామని 65 సంవత్సరాల లోపు రిటైర్మెంట్ కోరితే రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.మినీ అంగన్వాడీ కేంద్రాలను మెయిన్ అంగన్వాడీ కేంద్రాలుగా కేంద్రం ఇప్పటికే అప్ గ్రేడ్ చేస్తూ గైడ్లెన్స్ ఇచ్చిందని రాష్ట్రం కూడా గైడ్ లైన్స్ ఇస్తామని పనిభారం తగ్గింపు కోసం ఒకే యాప్ ఉండే విధంగా కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాస్తామని హామి ఇచ్చినట్లు తెలిపారు.సమ్మె కాలం వేతనాలు చెల్లిస్తామని మే నెలలో సెలవులు టిఏ డిఏలు చెల్లిస్తామని ఆగస్టు 18 న ఐసిడిఎస్ మంత్రి సత్యవతి రాథోడ్ ఇచ్చిన హామీలలో మిగిలిన అంశాలు పరిష్కారం చేస్తామని జెఏసి నాయకులకు హామి ఇచ్చినట్లు తెలిపారు.ఈ విజయోత్సవ ర్యాలీలో నాయకులు టి.పద్మ, వి.సుజాత, బి.కృష్ణ కుమారి, రుక్కమ్మ, విక్టోరియా, ఎమ్మాల్య, సరిత, రోజారాణి, భారతీ తదితరులు ఉన్నారు.

# కార్యకర్తలే బలం ప్రజలే మా బలగం

- బిజెపి రాష్ట్ర నాయకులు కర్ర శ్రీనివాస్ రెడ్డి



పెద్దవంగర, అక్టోబర్ 05, (మనం న్యూస్): బిజెపి పార్టీకి కార్యకర్తలే బలమని, ప్రజలే మా బలగం అని బిజెపి రాష్ట్ర నాయకులు కర్ర శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బిజెపి పార్టీకార్యాలయం నందు మండల అధ్యక్షులు బొమ్మరబోయిన సుధాకర్ అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న కర్ర శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కెసిఆర్‌ను మాటల గారడితో పోల్చుతూ అరచేతిలో వైకుంఠాన్ని చూపెడుతున్నాడని, రాష్ట్రంలో యువతకు చేసింది ఏమీ లేదని, తెలంగాణ సెంటిమెంటుతో యువతను వంచించి నిరుద్యోగాన్ని పెంచి పోషించింది ఈ కేసీఆర్ ప్రభుత్వమేనని ఎద్దేవా చేశారు, దేశంలో యువతీ యువకులు బిజెపి వైపే ఉన్నారని, నరేంద్ర మోడీ పేరు చెబితేనే కెసిఆర్ గజగజ వణుకుతున్నాడని, రానున్నది బిజెపి ప్రభుత్వమేనని ఆశాభవాన్ని వ్యక్తం చేశారు, యువతీ యువకులు థాయిలాలకు ఆశపడి మాయమాటలకు నమ్మి మోసపోవద్దని ప్రతి ఒక్కరూ బిజెపికి ఓటు వేసి రానున్న ఎలక్షన్లలో బిజెపిని అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు, బిజెపి పార్టీకి కార్యకర్తలే బలమని ప్రజలందరి మా బలంగా భావిస్తూ బిజెపి ముందుకు పోతుందని అన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రంగు రాము, నాయకులు తలారి సోమయ్య, ముఖేష్, ఉడుత శ్యామ్,జలగం ఆనంద్, భాస్కర్, గజ్జి ప్రసాద్, జాటోత్ శంకర్, కోట కుమార్, పనికిర యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ అధికారంలోకి రాకుంటే పథకాలు బంద్ కావడం తథ్యం

- కొత్తగూడెం ఎంఎల్ఏ : వనమా వెంకటేశ్వరరావు



భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 05, (మనంప్రతినిధి): బి ఆర్ఎస్ ప్రభుత్వాన్ని తిరిగి అధికారంలోకి తీసుకురాలేకపోతే సంక్షేమ పథకాలు బంద్ కావడం తథ్యమని కొత్తగూడెం ఎమ్మె ల్యే వనమా వెంకటేశ్వరరావు ప్రజలకు సూచించారు. గురువారం కొత్తగూడెం పట్టణంలోని సుమారు3 వందల మందికి గృహలక్ష్మి పథకం క్రింద మంజూరైన ఇండ్లకు ప్రొసీడింగ్ పత్రాలను ఎంఎల్ఏ వనమా పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా వన మా మాట్లాడుతూ, తెలంగాణలో ప్రతి గడపకు కెసిఆర్ సంక్షేమ పథకాలు అందుతున్నాయని, తెలంగాణలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశంలోనే నెంబర్ వన్‌గా ఉన్నాయని, ఈ పథకాలన్ని తిరిగి అమలు కావాలంటే బిఆర్ఎస్ పార్టీకి తిరిగి ఓట్లు వేసి గెలిపించుకోవాలని వనమా తెలిపారు. అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నామని, తన హయాంలో గతంలోలక్ష మందికి పక్కా ఇంటి సౌకర్యం కల్పించామని, కొద్దిరోజుల క్రిత మే సుమారు 13 వందల మందికి ఇళ్ల స్థలాలు అందజేశామని ఎమ్మెల్యే వనమా తెలిపారు.బతుకమ్మ చీరల పంపిణీ. కొత్త గూడెం మున్సిపాలిటీకి సంబంధించి 36 వార్డులలో ఉన్న మహిళలకు దసరా పండుగ సందర్భంగాసీఎం కేసీఆర్ ఆడపడు చులకు అందిస్తున్న కానుక బతుకమ్మ చీరలను ఎమ్మెల్యే వన మా పంపిణీ చేశారు. తెలంగాణలో అతిపెద్ద పండుగ దసరా అని ప్రతి ఒక్కరూ దసరా పండుగను ఆనందంతో జరుపుకో వాలని సదుద్దేశంతో సీఎం కేసీఆర్ పండుగ కానుకను అందచే స్తున్నారని ఎమ్మెల్యే వనమా తెలిపారు.ఈ కార్యక్రమంలో వర మా రాఘవేందర్, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, ఆ ర్డీవో శిరీష, తహసిల్దార్ పుల్లయ్య, మున్సిపల్ కమిషనర్ రఘు, కౌన్సిలర్లు కో ఆప్షన్ సభ్యులు టిఆర్ఎస్ నాయకులు కాసుల వెంకట్, ఎంఏ రజాక్, బీమా శ్రీధర్, కంభంపాటి దుర్గా ప్రసా ద్, సుందరరాజు, యూసఫ్, ఉర్దూ ఘర్ చైర్మన్ అన్వర్ పాష, పూర్ణ, మాది శ్రీరాములు, 22 వార్డ్ యాకుబ్ పాషా, జానీ, ఇ క్బాల్, కాశి, కూరపాటి సుధాకర్, నాగబాబు, తాండ్ర శ్రీను, దూడల కిరణ్, బిఆర్ఎస్ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బిసి స్టడీ సర్కిల్ ప్రభంజనం

- ఎనిమిది మంది అభ్యర్థులకు పోలీస్ ఉద్యోగాలు



సిరిసిల్ల అర్బన్, అక్టోబర్ 05, (మనం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవతో ఏర్పాటు చేసిన బిసి స్టడీ సర్కిల్‌లో ఉచిత శిక్షణ తీసుకున్న 8 మంది అభ్యర్థులు పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించారు. ఈ సందర్భంగా బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో స్టడీ సర్కిల్ డైరెక్టర్ జెల్ల వెంకటస్వామి ఉద్యోగాలు పొందిన వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు పులి అరవింద్, రెడ్డవేని మధు, బసని సూర్యప్రకాష్, చిగురు రమేష్, మహమ్మద్ హైమాద్, ఆడేపు మహేశ్, పాలకుర్తి మమత, అచ్చ శ్రావణ్‌లతో పాటు జిల్లా బిసి సంక్షేమ అధికారి రాఘవేందర్, కౌన్సిలర్ గెంత్యాల శ్రీనివాస్, సిబ్బంది హరీశ్, సురేశ్, దివ్య, కిరణ్మయి, మురళి, ప్రసాద్, అనితలు పాల్గొన్నారు.

## రైతులకు అండగా నిలిచిన రాంసింగ్



గార్ల, అక్టోబర్ 05, (మనం న్యూస్): గార్ల మండలం పెద్దకిష్టాపురం గ్రామానికి చెందిన గంగావత్ రాంసింగ్ అదే గ్రామానికి చెందిన రైతులు తమ పొలాల్లో ఉన్న చెట్లకు ఆనుకొని లెవెన్ కెవి లైన్ వైర్లు ఉండటంతో వర్షం పడినప్పుడల్లా ఆందోళన చెందున్నామని రైతులు రాంసింగ్ కు తెలపడంతో తన సొంత ఖర్చుతో లెవెన్ కెవి లైన్‌కి ఆనుకొని ఉన్న చెట్లను గురువారం జేసిబితో తొలగించి రైతులకు అండ్ అని వారు.అనంతరం గంగావత్ రామ్ సింగ్ నాయక్ మాట్లాడుతూ నిరుపేదలకు వృద్ధులకు సహాయం చేయడం పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నాని పేద విద్యార్థులు ఎవరైన ఉన్నత చదువులు చదువులు చదుకోవాలనుకుంటే తన వంతు సహాయ సహకారాలు అందించడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాంసింగ్ తోపాటు యూత్ నాయకులు గుగులోతు సాయికుమార్, పాక వెంకన్న, ఎండి షఫీ, మధు, రామ్ కుమార్, నాగేష్, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలుగులో ధర్మారపు నాగయ్యకు డాక్టరేట్



తొర్రూరు, అక్టోబర్ 05, (మనం న్యూస్): తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, తొర్రూరు మండలం చెర్లపాలెం దళిత జాతి ముద్దుబిడ్డ వరంగల్ కాకతీయ విశ్వవిద్యాలయంలో తెలుగు విభాగం పరిశోధకుడు ధర్మారపు నాగయ్య డాక్టరేట్ పట్టా సాధించాడు. ఈ మేరకు గురువారం నాగయ్యకు డాక్టరేట్ ప్రకటించినట్లు యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి. మల్లారెడ్డి గారు ఒక ప్రకటనలో తెలిపారు. నాగయ్య తెలుగులోని 'శిరంశెట్టి కాంతారావు రచనలు-సమగ్ర పరిశీలన' అనే అంశంపై ఆచార్య పంతంగి వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో సమర్పించిన పరిశోధన గ్రంథానికి డాక్టరేట్ లభించింది. డాక్టరేట్ సాధించిన నాగయ్యను తెలుగు శాఖ అధ్యక్షులు, డీన్ ఆరట్స్ ఫ్యాకల్టీ ఆచార్యులు బన్న ఐలయ్య గారు యూనివర్సిటీ అధికారులు పరిశోధక మిత్రులతో పాటు పలువురు అభినందించారు.. నాగయ్య జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఉత్తమ పరిశోధన పత్రాలు సమర్పించారు. నాగయ్య తెలంగాణ మలిదశ ఉద్యమంలో తనదైన శైలిలో ముద్ర వేసుకొని, విద్య ప్రమాణాలు తెలుసుకొని మంచి ప్రతిభ కనబర్చాలనే తపనతో, సాధారణ పేద కుటుంబంలో పుట్టి ఉన్నత విలువలు అలవర్చుకుని అధ్యయనం అందరికి ఆదర్శంగా నిలువాలి అనే తపనతో ఎన్నో కష్టాలను అధిరోహించి విద్య ప్రధానమైన శక్తిగా భావించి ఉన్నతమైన విశ్వవిద్యాలయంలో తెలుగు విభాగంలో డాక్టరేట్ పొందటం అందరికి గర్వకారణమని వారి కుటుంబ సభ్యులు, చెర్లపాలెం గ్రామ ప్రజలు హర్షంవ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఇటీవలే నాగయ్య ఇద్దరూ కుమార్తెలు పెద్ద కూతురు మెడిసిన్‌లో సీట్ సాధించి ఉస్మానియా హైదరాబాద్‌లో, చిన్న కూతురు జెఇఇ అడ్వాన్స్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచి ఐఐటి మండిలో చదువుతున్నారు.

## ఆడపడుచులకు అండగా బిఆర్ఎస్ ప్రభుత్వం



మరిపెడ, అక్టోబర్ 05, (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలోని ఆ డపడుచులకు అండగా సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అవి క్షేత్రస్థాయిలో అమలుపరచడంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ముందు వరుసలో ఉందని డోర్నకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే రెడ్యా నాయక్ అన్నారు. గురువారం మున్సిపాలిటీ కేంద్రంలోని ఆడిటోరియంలో గృహ లక్ష్మి పథకం లబ్ధిదారులకు మంజూరు పత్రాలు, సీఎం కేసీఆర్‌క్రికెట్‌కిట్లు, హౌసింగ్ బోర్డ్ కాలనీ నుండి అబ్బాయిపాలెం గ్రామానికి బిటి రోడ్డు, రాంపురం గ్రామంలో సిసి రోడ్లు, తనంచర్ల గ్రామంలో సిసి రోడ్లు, బోడ తండా నుండి వీరారం గ్రామానికి బిటి రోడ్లను సుమారు 9 కోట్ల 75 లక్షలతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఆడపడుచులు ఆత్మగౌర వంతో బతుకమ్మ పండుగను నిర్వహించుకునేందుకు బతుకమ్మ చీరలు సుమారు 354 కోట్ల రూపాయల కేటాయించి చేనేత కార్మికుల నించి 18 సంవత్సరము నిండిన ఆడబిడ్డలకు చీరలు పంపిణీ చేస్తున్నామన్న రు.20 17 సంవత్సరం నుండి 2023 వరకు క్రమం తప్పకుండా చీరలను పంపిణీ చేస్తున్న ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వం ఇదేనన్నారు.

గత పాలకులు చేయలేని పనులను కేసీఆర్ 9 సంవత్సరాలు చేసి తెలుగు ప్రజలకు కానుకగా ఇచ్చారన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసు కొని ముందుకు పోతున్నాయని వారు తెలిపారు. రానున్న ఎన్నికల్లో టిఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టం కట్టి సీఎం కేసీఆర్ని మూడ వసారి ముఖ్యమంత్రి చేయాలని తెలి పారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్, మున్సిపాలిటీ చైర్పర్సన్ గుగులోతు సింధూరకు మారి, ఎంపిపి గూగులోతు అరుణ రాంబాబు జడ్పీటిసి జైజావత్తు శారదా రవీందర్, వైసిపి గాదె అశోక్ రెడ్డి, వివిధ మండలాల సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డ్ మెంబర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యశోదా ఆసుపత్రిలో అరుదైన వైద్యం

- వృద్ధుడి ప్రాణాలు కాపాడిన వైద్య బృందం




ఖమ్మం, అక్టోబర్ 05, (మనం న్యూస్): ఖమ్మం కొత్తగూడెం ప్రాంతానికి చెందిన బాధవత్ వెంకట్రావు అంతకంతకూ పెరుగుతున్న ఛాతీ నొప్పి, హైపర్ టెన్షన్, ఆర్గాన్ మాల్ ఫెర్ఫ్యూజన్‌తో ఆసుపత్రికి తీసుకొచ్చారని, ఆయనకు అరుదైన వైద్యం అందించి ప్రాణాలు కాపాడమని హైదరాబాద్ మలకపేట యశోద హాస్పిటల్ సీనియర్ వాస్కులర్ కన్సల్టెంట్, ఎండో వాస్క్యులర్ సర్జన్ డాక్టర్ ప్రకాష్ తెలిపారు. నగరంలోని ప్రెస్ క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆసుప్రతికి వచ్చిన వెంటనే యశోదా హాస్పిటల్ వైద్యుల బృందం సహకారంతో కావలసిన పరీక్షలు నిర్వహించి టైప్ బి బృహద్ధమని విచ్ఛేదనంగా గుర్తించి రోగి కాస్త కుదుట పడిన తర్వాత ఎండో వాస్క్యులర్ ఆర్టిక్ స్టెంటింగ్ చేశారని తెలిపారు. ఆపరేషన్ తర్వాత రోగి బాగా కోలుకున్నాడని, రక్తపోటు సాధారణ స్థితికి వచ్చేసిందని, గుండె పనితీరు మెరుగుపడిందని, మూడు రోజుల తర్వాత ఆసుపత్రినుండి డిశ్చార్జ్ చేశామని తెలిపారు. బృహద్ధమని విచ్ఛేదనం వల్ల వచ్చే ఛాతీనొప్పి వీపు భాగానికి కూడా విస్తరిస్తుందని, రోగి ప్రాణాలు కాపాడాలంటే వీలైనంత త్వరగా దాన్ని గుర్తించడం, సరైన వైద్యం చెయ్యడం చాలా అవసరని బృహద్ధమనిలో ఎంట్రీ టియర్ స్థానాన్ని బట్టి విచ్ఛేదనం టైప్ ఏ, టైప్ బి అని రెండు రకాలు ఉంటాయని తెలిపారు. టైప్ ఏకి సాధారణంగా కార్డియాక్ సర్జన్స్ ఓపెన్ హార్ట్ సర్జరీ చేస్తారని, టైప్ బికి సర్వసాధారణంగా విస్తృత స్థాయి ఐసీయూ పర్యవేక్షణ చాలా అవసరమని తెలిపారు. కొంతమంది రోగులకు ఎండో వాస్కులర్ ఇంటర్ వెన్షన్ అవసరమవుతుందని అన్నారు. ఖమ్మం వైరా రోడ్డులో పాత బస్టాండుదగ్గరున్న యశోదా హాస్పిటల్ మెడికల్ సెంటర్‌లో కూడా అత్యాధునిక వైద్య సదుపాయాలు, సేవలు అందుబాటులో ఉన్నాయని, మరిన్ని వివరాలకు ఖమ్మం వాసులు 7075172575 నెంబరును సంప్రదించవచ్చని యశోదా ఆసుపత్రి నిర్వాహకులు తెలిపారు.

## డిస్మిస్ అయిన కార్మికులకు తిరిగి నియామకం కోసం అవకాశం



భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 05, (మనం ప్రతినిధి): సింగరేణి సంస్థ నందు పనిచేస్తూ జనవరి 1 వ తేదీ 2019 నుండి 31 డిసెంబర్ 2022 వరకు అనధికారికంగా విధులకు గైర్హాజరైన కారణంగా డిస్మిస్ అయిన మాజీ ఉద్యోగులను తిరిగి కంపెనీ నందు నియామకం కోసం కంపెనీ తెలిపి న ప్రమాణాలు కలిగిన వారిని హైపర్ క మిటీచే రివ్యూ చేయుటకై ధరఖాస్తు చేసుకోవలసినదిగా జనరల్ మేనేజర్ (పర్సనల్) ఐఆర్ అండ్ పిఎం బి.హనుమంత రావు గురు వారం మీడియాకు వెల్లడించారు. ఈ సంధర్భంగా జిఎం (పర్సనల్) హనుమంతరావు మాట్లాడుతూ, అనధికారికంగా గైర్హాజరైనందుకు డిస్మిస్ అయిన మాజీ ఉద్యోగులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని బదిలీ వర్కర్ కేటగిరీ-1 నియామకం కోసం క్రింద తెలిపిన ప్రమాణాలను కలిగి ఉండాలని తెలిపారు.2019 జనవరి 1 వ తేదీ నుండి 31 డిసెంబర్ 2022 వరకు అనధికారికంగా గైర్హాజరైనందు కు తొలగించబడి మరియు 1 ఏప్రిల్ 2023 నాటికి 46 సంవత్స రాలు మరియు అంతకంటే తక్కువ వయస్సు గలిగి ఉండాలని, డి స్మిస్ అయిన కాలానికి ముందు 5 సంవత్సరాలలో ఏదయినా 2 సంవత్సరాలు కనీసం 100 మస్టర్లు కలిగి ఉండాలని, బదిలీ వర్కర్ (యుజి), క్యాటగిరి 1 గా తిరిగి నియామకం కోసం మెడికల్ ఫిట్నె స్కు కలిగి ఉండాలని జిఎం హనుమంతరావు తెలిపారు. ఈ ప్రమా ణాలు కలిగిన అనధికారికంగా గైర్హాజరైనందుకు తొలగించబడిన మాజీ ఉద్యోగులు బదిలీ వర్కర్ (యుజి), కేటగిరీ -1 గా మళ్లీ ని యామకం కోసం తమ దరఖాస్తులను నిర్దిష్ట ప్రోఫార్మా (అనెక్జర్1) లో మాజీ ఉద్యోగి చివరిగా పనిచేసిన సంబంధిత గని/విభాగ అధి పతికి, ఒకవేళ, మాజీ ఉద్యోగి చివరిసారిగా పనిచేసిన గని మూసి వేయబడితే అటువంటి మాజీ ఉద్యోగులు తమ దరఖాస్తులను తేదీ ఈ నెల 31 లోగా గనుల మేనేజర్/ఏజెంట్/ ఉన్నతాధికారులకు స మర్పించాలని తెలిపారు.

## కొండరెడ్లకు ఓటు హక్కు కల్పనకు ప్రత్యేక చర్యలు

- కేంద్ర ఎన్నికల చీఫ్ కమిషనర్ రాజీవ్ కుమార్
- హైదరాబాద్ లోని టెక్ మహీంద్రా లెర్నింగ్ కేంద్రంలో అవగాహన




భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 05, (మనంప్రతినిధి): కొండకోనల్లో నివసించే కొండరెడ్లకు ఓటు హక్కు కల్పనకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు కేంద్ర ఎన్నికల చీఫ్ కమిషనర్ రాజీవ్ కుమార్ తెలిపారు. గురువారం హైదరాబాద్‌లోని టెక్ మహీంద్రా లెర్నింగ్ కేంద్రంలో ఓటు హక్కు నమోదు, ఓటు హక్కు వినియోగం తదితర అంశాలపై విద్యార్థులకు జిల్లాలలో వివిధ అంశాలపై నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విజేతలు కేంద్ర ఎన్నికల కమీషన్ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండారెడ్లుకు ఓటు హక్కు కల్పనకు జిల్లాలో చేపట్టిన ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు వల్ల 692 మంది ఓటు హక్కు పొందారని చెప్పారు. మారుమూల ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు ఓటు హక్కు కల్పనకు ఎన్నికల సంగం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట మండలానికి చెందిన కొండరెడ్లు ప్రదర్శించిన గిరిజన నృత్య ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలవడం పట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి త్రినాధ్ బాబు పాల్గొన్నారు.

# గృహలక్ష్మి పథకం పేదలకు వరం

- రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్
- లబ్ధిదారుల మంజూరు పత్రాలు పంపిణీ



ఖమ్మం, అక్టోబర్ 05, (మనం న్యూస్): సొంత ఇల్లు లేని పేద, సామాన్య ప్రజలకు తెలంగాణ రాష్ట్రం అందిస్తున్న వరం గృహలక్ష్మి పథకం అని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. గురువారం ఖమ్మం నగరం భక్తరామదాస్ కళా క్షేత్రంలో లబ్ధిదారులకు గృహలక్ష్మి పథకం మంజూరు పత్రాలను మంత్రి పంపిణి చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ. పేదల సొంతింటి కలనెరవేర్చాలన్న సంకల్పంతో ఆలోచన చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కె.చంద్రశేఖర్రావు గృహలక్ష్మి పథకం క్రింద రూ.3 లక్షల ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని, రాష్ట్రంలో ఇళ్లు లేని వారు ఉండకూడదు అనేదే ముఖ్యమంత్రి ఆకాంక్ష అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ గృహలక్ష్మి వర్తింపజేస్తాం అన్నారు. ముఖ్యమంత్రి మానస పుత్రిక గృహలక్ష్మి పథకమని పేర్కొన్నారు. గృహలక్ష్మి పథకం నిరంతరం ప్రక్రియ అని తెలిపారు. తెలంగాణలో సంపద పెంచి, పేదలకు పంచడమే ముఖ్యమంత్రి లక్ష్యం అన్నారు. అభివృద్ధి, సంక్షేమంలో దేశానికే తెలంగాణ ఆదర్శంగా ఉందని, మంత్రి అన్నారు. కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, డెప్యూటీ మేయర్ ఫాతిమా జోహార, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోరేపల్లి శ్వేత, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, డెప్యూటీ మున్సిపల్ కమిషనర్ మల్లీశ్వరి, కార్పొరేటర్ లు దాదే అమృతమ్మ సతీష్, పాకాలపాటి విజయ నిర్మల శేషగిరి రావు, పగడాల శ్రీవిద్య నాగరాజు, శీలంశెట్టి రమా వీరభద్రం, మదురి ప్రసాద్, బుర్రి వెంకట్ కుమార్, మాటేటి అరుణ, పసుమర్తి రాం మోహన్, బుడిగం శ్రీను, మాజీ కార్పొరేటర్ కు తోట రామారావు, మాటేటి నాగేశ్వర రావు, పొన్నం వెంకటేశ్వర్లు, బుర్రి వినయ్ కుమార్, కన్నం ప్రసన్న కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో 11,96,293 మంది ఓటర్లు

- రాజకీయ పార్టీల ప్రతినిధులతో అదనపు కలెక్టర్ సమావేశం



ఖమ్మం, అక్టోబర్ 05, (మనం బ్యూరో) : జిల్లాలో 5 నియోజకవర్గాలకు సంబంధించి 11,96,293 మంది ఓటర్లు ఉన్నారని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. గురువారం నూతన కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు బుధవారం జిల్లా ఓటర్ల తుది జాబితా ప్రచురించినట్లు ఆయన తెలిపారు. తుది ఓటరు జాబితా ప్రకారం జిల్లాలో మొత్తం 1196293 మంది ఓటర్లు ఉండగా, ఖమ్మం నియోజకవర్గంలో 315726 మంది, పాలేరు నియోజకవర్గంలో 232606 మంది, మధిర నియోజకవర్గంలో 218585 మంది, వైరా నియోజకవర్గంలో 190755 మంది, సత్తుపల్లి నియోజకవర్గంలో 238621 మంది ఓటర్లు ఉన్నారన్నారు. 5 నియోజకవర్గాల్లో ఇపి రేషియో 693, జెండర్ రేషియో 1061, ఎన్ఆర్ఐ ఓటర్లు 146 మంది, సర్వీస్ ఓటర్లు 682 మంది, పిడబ్ల్యూడి ఓటర్లు 26968 మంది, 80 సంవత్సరాలు పైబడిన సీనియర్ సిటిజెన్ ఓటర్లు 16761, 18-19 సంవత్సరాల వయస్సు గల ఓటర్లు 44204 మంది ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ జాబితాను కలెక్టరేట్, రెవెన్యూ డివిజనల్ అధికారి, తహసీల్ కార్యాలయాలతో పాటు అన్ని పోలింగ్ కేంద్రాలలో ప్రజల పరిశీలనార్థం అందుబాటులో ఉంచినట్లు ఆయన అన్నారు. ఈసందర్భంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఓటరు జాబితా పెన్ డ్రైవ్‌లను ఆయన అందజేశారు. జిల్లాలో 822 లోకేషన్లలో 1455 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆయన అన్నారు. జిల్లాలో ఇంకా ఎవరైనా అక్టోబర్ 1 ,2023 నాటికి 18 సంవత్సరాలు నిండి, ఓటరు జాబితాలో పేర్లు లేకుంటే వెంటనే ఆన్లైన్‌లో ఓటరుగా నమోదు చేసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. నామినేషన్ల స్వీకరణ ముగింపు నాటికి ఓటరుగా నమోదు కావాలన్నారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ రాంబాబు, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి పసునూరి శ్రీ వాస్, బిజెపి పార్టీ ప్రతినిధి జిఎస్ఆర్‌పి. విద్యాసాగర్, సీపీఐ(ఎం) పార్టీ ప్రతినిధి పొన్నం వెంకటేశ్వర రావు, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధి లింగబోయిన సతీష్, టిడిపి పార్టీ ప్రతినిధి కె. కరుణాకర్, బీఎస్పీ పార్టీ ప్రతినిధి సిహెచ్. నాగేశ్వరరావు, కలెక్టరేట్ ఎన్నికల విభాగ సీనియర్ అసిస్టెంట్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ రేగా కాంతారావు విస్తృత పర్యటన

- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
- ప్రజల ఆశీర్వాదమే కొండంత అండ
- ప్రజాసేవలో అలసట ఉండదని వెల్లడి



కరకగూడెం, అక్టోబర్ 05, (మనం న్యూస్): కరకగూడెం మండలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పినపాక శాసనసభ్యులు భద్రాద్రి కొత్తగూడెం బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు గురువారం విస్తృతంగా పర్యటించారు. కొత్తగూడెం, ముత్తాపురం, లక్ష్మీపురం, గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులతో కలిసి శంకుస్థాపనలు చేశారు. కొత్తగూడెం గ్రామంలో ఆర్అండ్‌బి రోడ్డు నుండి కొమరం వారి గుంపు వరకు సుమారు 25 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న ప్రత్యేక మరమ్మత్తుల పనులకు శంకుస్థాపన చేశారు. అల్లేరుగూడెం నుండి బార్లగూడెం వరకు సుమారు 2 కోట్ల 26 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న బిటి రోడ్డు మరమ్మత్తు పనులకు శంకుస్థాపనలు చేశారు. ఆర్అండ్‌బిరోడ్డు రోడ్డు భట్టుపల్లి వయా వడ్డేరు గుంపు నుండి బురుదారంరోడ్డు వరకు సుమారు 2 కోట్ల 50 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రేగా కాంతారావు మాట్లాడుతూ పినపాక నియోజకవర్గం ప్రజల ఆశీర్వాదమే తనకు కొండంత అండ అని ఆయన అన్నారు. ప్రజల కష్టసుఖాలలో నిత్యం తోడుంటానని, గ్రామాల అభివృద్ధితో పాటు ప్రజా సంక్షేమ పథకాల అమలులో ముందుంటానని అన్నారు, ప్రజలకు సేవ చేస్తుంటే అలుపు అన్నదే రావడం లేదని ఇది తన అదృష్టంగా భావిస్తున్నామన్నారు. స్వరాష్ట్రంలో గ్రామాలలో అభివృద్ధి పరుగులు పెడుతున్నదని తెలిపారు ప్రతి మారుమూలపల్లెకు బీటి రోడ్డు వేయడంతో పాటు మౌలిక సౌకర్యాలు మెరుగుపడ్డాయి అన్నారు. ప్రజలంతా మమేకమై అభివృద్ధిలో భాగ్య స్వాములవుతున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. పేదల కోసం పనిచేసిన ప్రభుత్వానిన ప్రజలు విధిగా మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేగా కాళిక, తహశీల్దార్ నరేష్, ఎంపీడీవో శంకర్, పంచాయతీరాజ్ శాఖ డీఈ సైదులు రెడ్డి, మండల అధ్యక్షుడు రావుల సోమయ్య, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు అక్కిరెడ్డి వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు రేగ సత్యనారాయణ,ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డు మెంబర్లు యువజన నాయకులు ప్రజలు కార్యదర్శులు పాల్గొన్నారు.

# పత్రికా స్వేచ్ఛపై 'మోడీ' దాడి

- తొమ్మిదేళ్లుగా భావ ప్రకటనా స్వేచ్ఛ హరింపు
- ప్రశ్నించే గొంతుకలపై బీజేపి పంజా
- దాడులను నిరసిస్తూ అంబేద్కర్ విగ్రహం సాక్షిగా నిరసన




ఖమ్మం, అక్టోబర్ 05, (మనం బ్యూరో) : కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పత్రికా స్వేచ్ఛపై దాడి చేస్తోందని, భావ ప్రకటనా స్వేచ్ఛను కాలరాసిందని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ధ్వజమెత్తారు. దేశానికి వ్యతిరేకంగా చైనా నుంచి నిధులు పొందుతోందన్న ఆరోపణ మోపి ఆన్ లైన్ పోర్టల్ న్యూస్ క్లిక్‌పై కక్ష సాధింపు చర్యలకు దిగిందన్నారు. మీడియా సంస్థలు, జర్నలిస్టులపై దాడులను నిరసిస్తూ ఖమ్మం జడ్పీ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం వద్ద వివిధ పక్షాలు, జర్నలిస్టు సంఘాల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన నిరసనలో భాగంగా నున్నా మాట్లాడారు. న్యూస్ క్లిక్ మీడియా సంస్థపై దాడి చేయడమే కాకుండా అందులో పనిచేస్తున్న పలువురు పాత్రికేయులు, ఉద్యోగుల నివాసాలపై ఢిల్లీ పోలీసులు దాడులు జరిపారన్నారు. సీపీఐ (ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి నివాసంపైనా దాడి చేయడాన్ని ఖండించారు. పాత్రికేయులను నిర్బంధించి వారి ఎలక్ట్రానిక్ పరికరాలను స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిజాన్ని నిర్భయంగా చెప్పే మీడియా గొంతును ఉద్దేశపూర్వకంగా నొక్కుతోందన్నారు. న్యూస్ క్లిక్ పోర్టల్లో ప్రస్తుతం పని చేస్తున్న, గతంలో పనిచేసిన పాత్రికేయులు విలేకరులు ఉద్యోగులను లక్ష్యంగా చేసుకొని ఈ దాడులు జరిపారని అన్నారు. న్యూస్ క్లిక్ కంట్రిబ్యూటర్ అనురాధ రామన్ సత్యా తివారీ అదితి నిగమ్ సుమేదా పాల్ను అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. న్యూస్ క్లిక్ సంపాదకుడు ప్రబీర్ పుర్కాయస్థతో పాటు పలువురు ఆ సంస్థ ఉద్యోగుల ఇళ్లపై దాడులు నిర్వహించినట్లు సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వర్లు ఆవుల అశోక్ తెలిపారు. ఈ దాడులను ప్రజాస్వామ్యవాదులు ఖండిరచాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ పిలుపునిచ్చారు. మోడీ 9 ఏళ్ల పాలనలో జర్నలిస్టులపై దాడులు అధికమయ్యాయని ప్రత్యామ్నాయ పౌర సమూహం సభ్యులు డాక్టర్ యలమంచిలి రవీంద్రనాథ్ డాక్టర్ గోపీనాథ్ తెలిపారు. భావ ప్రకటన స్వేచ్ఛపై దాడి చేస్తే సహించేది లేదని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) టీడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్టు సంఘాల నేతలు కె.రాంనారాయణ చిర్రా రవి కె. శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ప్రజాస్వామ్య శక్తుల మద్దతు ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. జర్నలిస్టులకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని డీసీసీ జిల్లా అధ్యక్షులు దుర్గాప్రసాద్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) ఎన్డీ నేతలు గిరి వీవీ రావు సీపీఐ (ఎం) జిల్లా నాయకులు యర్రా శ్రీకాంత్ బండి రమేష్ వై. విక్రమ్ కల్యాణం వెంకటేశ్వరరావు మాదినేని రమేష్ ఎం. సుబ్బారావు ఎస్ నవీన్ రెడ్డి ఎంఏ జబ్బార్ నాగుల్ మీరా శ్రీనివాస్ రమ్య సీపీఐ నేతలు సలాం పోటు కళావతి సీసీఏ సభ్యులు కాకి భాస్కర్ దేవిరెడ్డి విజయ్ డాక్టర్ చీకటి భారవి రవిమారుత్ జర్నలిస్టు సంఘాల నేతలు ఎన్. వెంకట్రావు ఎం. పాపారావు ఆంధ్రజ్యోతి వెంకట్రావ్ కె.సైదులు ఖదీర్ సాగర్ కూరాకుల గోపి ఉషోదయం శ్రీనివాస్ ఆవుల శ్రీనివాస్ కోటేశ్వరరావు కె.రాంబాబు శ్రీధర్ అంజయ్య శివారెడ్డి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో కాంగ్రెస్ విస్తృత ప్రచారం

- టిపిసిసి జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ ఆధ్వర్యంలో
- గడప గడపకు కాంగ్రెస్ గ్యారంటీ కార్డు



భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 05, (మనంప్రతినిధి): రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల ఆమోద ప్రభుత్వమంటేనే కాంగ్రెస్ ప్రభుత్వమని టిపిసిసి జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ పేర్కొన్నారు. గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం లక్ష్మీదేవిపల్లి మండలం రేగళ్ళ గ్రామపంచాయితీలో లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు సకినాల వెంకటేశ్వరావు అధ్వర్యంలో ఏర్పాటు చేసిన గడప గడపకు కాంగ్రెస్ గ్యారంటీ కార్డు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ పాల్గొని మునియా తండా, సూర్యతండా, దుదీయాతండా, హర్యతండా గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాలలో ఇంటింటికి వెళుతూ, కాంగ్రెస్ పార్టీ యొక్క అరు గ్యారంటీ కార్డులను ప్రజలకు తెలియజేస్తూ, వారు చెప్పే సమస్యలు వింటు వారికి మనోధైర్యం కల్పిస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే తమ కష్టాలు తీరుతాయని ఎవరు కూడా బాధ పడవద్దు, ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ పార్టీ కచ్చితంగా అనుసరిస్తుందని 'గృహలక్ష్మి' ప్రతి కుటుంబానికి 200వందల యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తుందని, ఇందిరమ్మ ఇంటి పథకంలో ఇల్లు లేని వారికి ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి 5లక్షలు అందిస్తుందని, చేయూత పథకం కింద 4 వేల రూపాయలు నెలసరి ఫించన్,10లక్షలు రాజీవ్ ఆరోగ్య భీమా అందిస్తుందని, రైతుభరోసా కింద ప్రతి ఏటా రైతులకు, కౌలు రైతులకు 15 వేల రూపాయలు మరియు వ్యవసాయ కూలీలకు 12 వేల రూపాయలు వరి పంటకు 500రూ బోనస్, మహాలక్ష్మి మహిళలకు ప్రతి నెల 2 వేల 5 వందల రూపాయలు వారి ఖాతాల్లో జమ అవుతుందని, 500రూపాలకే గ్యాస్ సిలిండర్, ఆర్టీసి బస్సులో ఉచిత ప్రయాణం కల్పిస్తుందని ఎడవల్లి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతి గ్రామంలో ప్రజలు ఎడవల్లి కృష్ణ కి బ్రహ్మరథం పట్టారు. పూలమాలలతో సన్మానం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే మా జీవితాలు మారతాయని వారి గోడు చెప్పుకున్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వం బలపరుస్తూ గ్యారంటీ కార్డు కొత్తగూడెం నియోజకవర్గంలో ప్రతి ఇంటికి చెరవేస్తమని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే వరకు అలుపెరుగని కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ముఖ్యం రెండే రెండు నెలల్లో సోనియమ్మ నాయకత్వంలో కేంద్రంలో, రాష్టంలో కాంగ్రెస్ పార్టీ అఖండ మెజారిటీతో అధికారంలోకి రావడం తథ్యంనీ ఎడవల్లి కృష్ణ తెలిపారు.ఈ కార్యక్రమములో:నియోజకవర్గ బి.బ్లాక్ డెలిగేట్ రాయల శాంతయ్య, కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు బొమ్మిడి మల్లికార్జున్, పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు, చుంచుపల్లి మండల అధ్యక్షులు అంతోటి పాల్, లక్ష్మీదేవిపల్లి మండల జనరల్ సెక్రెటరీ జక్కుల శ్రీనివాస్, చుంచుపల్లి మండల మైనార్టీ అధ్యక్షులు మహ్మద్ పక్రొద్దిన్, కొత్తగూడెం పట్టణ మైనార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఖాదర్, కాంగ్రెస్ నాయకులు సాంబయ్య, దుబ్లో, బాలాజీ, జానకి రాం, నునవత్ మురళి, దరవత్ రమేష్, మంజి, రుప్ల, దేవుల, మురళి, దన్ సింగ్, అశోక్,తదితరులు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్ర క్రీడా పరికరాలు పరిశీలించిన జిల్లా కలెక్టర్

• మనజిర్ జిలాని సమూన్



నంద్యాల, అక్టోబర్ 05, (మనం న్యూస్) : నంద్యాల జిల్లాలో త్వరలో ప్రారంభమయ్యే ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీల పరికరాల నమూనాలను జిల్లా కలెక్టర్ మనజిర్ జిలాని సమూన్, జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డిలు పరిశీలించారు. గురువారం కలెక్టరేట్ చాంబర్లో ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలకు సంబంధించి క్రికెట్, వాలీ బాల్, బ్యాట్మెంటన్, కబడ్డీ, కోకో క్రీడలకు సంబంధించిన పరికరాలను పరిశీలించారు. త్వరలో ప్రారంభమయ్యే ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలకు సంబంధించిన క్రీడా పరికారాలను జిల్లాలోని 410 గ్రామ సచివాలయాలకు, 106 వార్డు సచివాలయాలకు పంపిణీ చేయాలని జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ముఖ్య శిక్షకుడు రాజును కలెక్టర్ ఆదేశించారు.

## తోవి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం



కౌతాళం, అక్టోబర్ 05, (మనం న్యూస్) : కౌతాళం మండల పరిధిలోని తోవి గ్రామ సచివాలయ పరిదిలో (మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల నందు) '' జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్ డే ( 4వ రోజు) '' కార్యక్రమంను నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా వాలంటరీ క్లస్టర్ వైజ్‌గా రోగులను పరీక్షించి రోగులకు తగిన మెడిసిన్స్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిడివో సుబ్బ రాజు, తహశీల్దారు రామేశ్వర్ రెడ్డి, డాక్టర్స్ బాల మురళీ కృష్ణ, ఇమ్మని యేల్, రామ శిరీష, వెంకటేశ్వర్లు, మనోజ్ కుమార్, ఐసిడిస్ సూపర్ వైజర్ కాత్యాయిని, పంచాయతి సెక్రటరీ యోగేశ్వర్ రెడ్డి, తోవి మాజీ సర్పంచ్ నరసప్ప, ఆంజనయ్య, సచివాలయ సిబ్బంది మరియు వాలంటీర్స్,గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగినది.

## నేడు ఎంపీడీవో కార్యాలయంలో జగనన్నకు చెబుదాం - స్పందన

• జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్

నంద్యాల, అక్టోబర్ 05, (మనం న్యూస్): వారంలో ప్రతి బుధవారం, శుక్రవారం మండల స్థాయిలో జగనన్నకు చెబుదాం – స్పందన కార్యక్రమంలో భాగంగా ఈనెల 06వ తేదీ ఉయ్యాలవాడ మండల కేంద్రంలో మండల స్థాయి జగనన్నకు చెబుదాం – స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉయ్యాలవాడ ఎంపీడీవో కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి జగనన్నకు చెబుదాం – స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరిస్తామన్నారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

## 2023 వైఎస్ఆర్ అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

నంద్యాల, అక్టోబర్ 05, (మనం న్యూస్) : ప్రజాసేవలో రాణిస్తున్న ప్రఖ్యాత ఎన్జీవో సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం వైఎస్ఆర్ అవార్డుల ప్రదానం కొరకు దరఖాస్తులు కోరుతున్నామని జిల్లా రెవెన్యూ అ. దికారి బి. పుల్లయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023 సంవత్సరంలో వైఎస్ఆర్ అవార్డ్స్ కొరకు ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, మైనార్టీలు, మహిళలు, వద్దులు మరియు పిల్లల అభ్యున్నతికి 10 సంవత్సరాలు మరియు అంతకంటే ఎక్కువ కాలం పాటు ఆదర్శప్రాయమైన సేవలు అందిస్తున్న ప్రఖ్యాత ఎన్జీవో సంస్థలు ఈనెల 10వ తేదీలోగా సంబంధిత మండల తాసిల్దారుల కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని డిఆర్ఓ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టిన సర్పంచ్

• బి .శిల్పారెడ్డి, గుర్నాథ్ రెడ్డి



కౌతాళం, అక్టోబర్ 05, (మనం న్యూస్) : కౌతాళం మండల పరిధిలోని బాపురంలో గత మూడు రోజుల నుంచి డ్రైనేజ్ కాలువల పూడికతీత, దళిత కాలనీలో విద్యుత్ లైన్ల పై ఏర్పడ్డ ముళ్ళకంపలు తొలగించడం జరిగింది అని సర్పంచ్ బి. శిల్పా రెడ్డి, గుర్నాథ్ రెడ్డి అన్నారు. గ్రామ అభివద్ధి కై నిరంతరం కషి చేస్తూ ఉంటామని, ఎమ్మెల్యే ఆశీస్సులతో త్వరలోనే గ్రామంలో, సిసి రోడ్లు, విద్యుత్ స్తంభాలు ఏర్పాట్లు చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, దేవరెడ్డి, పామరెడ్డి, ఎంపిటిసి భర్త జైపాల్, రాఘవరెడ్డి పాల్గొన్నారు.

# 3వ దశలో చేపట్టిన గ్రామాల్లో రీ సర్వే పనులను వేగవంతం చేయండి

• జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్





నంద్యాల, అక్టోబర్ 05,(మనం న్యూస్) : మూడవ విడతలో చేపట్టిన గ్రామాల్లో రీ సర్వే పనులను పకడ్బందీగా త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సీసీఎల్ఏ కార్యాలయం నుంచి భూ పరిపాలన శాఖ కమిషనర్ సాయి ప్రసాద్ మూడవ దశ రీ సర్వే పనుల ప్రక్రియపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ ఛాంబర్ నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్, జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో మూడవ దశ రీ సర్వే పనుల ప్రక్రియను వేగవంతం చేసి నిర్ణీత కాల పరిమితిలోగా పూర్తి చేయాలని సూచించారు. మూడో విడతలో 150 గ్రామాల్లో చేపట్టిన రీ సర్వే పనుల ప్రగతి పై పకడ్బందీ ప్రణాళిక రూపొందించుకొని ఆ మేరకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇందులో భాగంగా గ్రౌండ్ ట్రుతింగ్, వెక్టొరైజేషన్, విలేజ్ సెక్రటరీ, విఆర్ఓ, తాసిల్దారు, ఆర్డిఓ, జెసి లాగిన్‌లలో డేటా ఎంట్రీ పక్కాగా జరగాలన్నారు. రెండవ దశలో 73 గ్రామాల్లో చేపట్టిన రీ సర్వేలో స్టోన్ ప్లాంటేషన్ పూర్తయిందని జెసి వివరించారు. 338 గ్రామాల్లో భూముల క్రమబద్ధీకరణకు వీఆర్వో, తాసిల్దార్, జెసి లాగిన్‌లో ఉన్న సర్వీసులు క్లియర్ అయ్యాయని జెసి వివరించారు. 2003 సంవత్సరం మునుపు అసైన్డ్ భూములకు పట్టాలిచ్చిన రైతులు క్రయవిక్రయాలు జరుపుకునేందుకు ప్రభుత్వం అంగీకరించిందని కలెక్టర్ తెలిపారు.

## బిజెపి కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శిగా అక్కమ్మ తోట రామకృష్ణ

• బిజెపి జిల్లా అధ్యక్షులు కునిగిరి నీలకంఠ నాయకత్వాన్ని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అక్కమ్మ తోట రామకృష్ణ



కౌతాళం, అక్టోబర్ 05, ( మనం న్యూస్ ) : బిజెపి రాష్ట్ర పార్టీ ఆదేశాలు మేరకు ఈరోజు బిజెపి కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శిగా అక్కమ్మ తోట రామకృష్ణని జిల్లా పార్టీ నియమించడం జరిగింది. అక్కమ్మ తోట రామకష్ణ మాట్లాడుతూ ఈరోజు బిజెపి రాష్ట్రఅధ్యక్షురాలు శ్రీమతి పురందేశ్వరి మరియు కర్నూలు జిల్లా అధ్యక్షులు కునిగిరి నీలకంఠ నన్ను కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు వారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ ఉన్నానని అదేవిధంగా నన్ను నమ్మి నా సేవలను గుర్తించి నాకు ఈ అవకాశం కల్పించడం చాలా సంతోషకరమని నాకిచ్చిన ఈ బాధ్యతని నేను సక్రమంగా నిర్వహిస్తానని అన్నారు.అదేవిధంగా నేను కౌతాళం మండలంలో ఒక సాధారణ కార్యకర్త నుండి మండల అధ్యక్షునిగా మరియు ఓబిసి జిల్లా ప్రధాన కార్యదర్శిగా, ఓబీసీ జిల్లా అధ్యక్షునిగా,కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షునిగా,జిల్లా ఉపాధ్యక్షుడిగా, ఆలూరు నియోజకవర్గ ఇన్చార్జిగా ఇప్పటివరకు బిజెపి పార్టీలోని పని చేశానని ఈరోజు భారతీయ జనతా పార్టీ నన్ను నా సేవలను గుర్తించి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నన్ను నియమించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు మరియు మండల స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు నేను వెళ్లడం చాలా సంతోషంగా ఉందని నేను పార్టీలో ఈ స్థాయికి వెళ్లడానికి ఎన్నో ఒడిదుడుకులను భరించానని మరియుదాదాపుగా12 సంవత్సరాలు బిజెపి పార్టీలో పని చేశానని బిజెపి పార్టీని మండల స్థాయి నుండి జిల్లాస్థాయి వరకు తీసుకొని వెళ్లడానికి ఎంతోమంది కార్యకర్తలు పార్టీ కోసం పనిచేశారని అహర్నిశలు పార్టీ కోసం కష్టపడ్డారని తెలిపారు అదేవిధంగా కార్యకర్తలు ఎవరు కూడా ఆధర్య పడవద్దని మీకోసం రాష్ట్ర పార్టీ మరియు జిల్లా పార్టీ మీకు ఏ కష్టం వచ్చినా సరే మేము అండగా ఉంటామని అన్నారు అదేవిధంగా గ్రామ గ్రామాలలో బిజెపి పార్టీ జెండా ఎగరవేసి జిల్లా, రాష్ట్రస్థాయి వరకు పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని బిజెపి కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కమ్మ తోట రామకష్ణ తెలిపారు.

## జగనన్న కాలనీని సుందరంగా తీర్చిదిద్దండి



ఓర్వకల్లు అక్టోబర్ 05, (మనం న్యూస్): ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈనెల 9వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా పూర్తయిన జగనన్న కాలనీలను వర్చువల్‌గా ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో మండల కేంద్రం ఓర్వకల్లులోని జగనన్న కాలనీలో జరుగుతున్న ఏర్పాట్లు, అభివద్ధి పనులను గురువారం జిల్లా కలెక్టర్ సజన పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్ణీత సమయంలోపు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి జగనన్న కాలనీని సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. జగనన్న కాలనీలో ఇంటింటికి విద్యుత్, నీటి సౌకర్యం కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే సోక్ పిట్లను నిర్మించాలని, ఆర్చ్ కి రంగులు వేయాలని, పైలాన్ ఆవిష్కరణ తదితర పనులను త్వరతగతిన పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ పిడి సిద్ధలింగమూర్తి, ఈఈ నాగరాజు, ఎస్పీడీసీఎల్ ఎస్ఈ ఉమాపతి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ నాగేశ్వరరావు, తహసిల్దార్ శివప్రసాద్ రెడ్డి, ఎంపీడీవో శివనాగ ప్రసాద్, జడ్పిటిసి రంగనాథ్ గౌడ్, శంకర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో చేపట్టిన 3వ దశ రీసర్వే పనులను వేగవంతం చేయండి



కర్నూలు, అక్టోబర్, 05, (మనం న్యూస్) : మూడవ విడతలో చేపట్టిన గ్రామాల్లో రీ సర్వే పనులను పకడ్బందీగా త్వరితగతిన పూర్తి చేయాలని భూపరిపాలన ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్ అన్ని జిల్లాల జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. గురువారం విజయవాడ సిసిఎల్ఏ కార్యాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా భూపరిపాలన ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ జిల్లాలో మూడవ దశ రీసర్వే పనుల ప్రక్రియను వేగవంతం చేసి నిర్ణీత కాల పరిమితిలోగా పూర్తి చేయాలని సూచించారు. మూడో విడతలో గ్రామాల్లో చేపట్టిన రీసర్వే పనుల ప్రగతి పై పకడ్బందీ ప్రణాళిక రూపొందించుకొని ఆ మేరకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇందులో భాగంగా గ్రౌండ్ ట్రుతింగ్, వెక్టోరైజేషన్, విలేజ్ సెక్రటరీ, విఆర్ఓ, తాసిల్దారు, ఆర్డిఓ, జెసి లాగిన్‌లలో డేటా ఎంట్రీ పక్కాగా జరగాలన్నారు.వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డా.జి.సజన, డిఆర్ఓ మధుసూదన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# అరెస్టుపై తప్పకుండా కేంద్రాన్ని కలుస్తా

(మొదటిపేజీ తరువాయి)

తెలిపారు. బీజేపీ అధ్యక్షురాలిగా ఉన్న తన అక్క పురందేశ్వరితో టచ్‌లో ఉన్నామని బాలకష్ణ వెల్లడించారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్ అంశంపై తప్పకుండా కేంద్రాన్ని కలుస్తానని తెలిపారు. త్వరలో తెలంగాణలో ఎన్నికలు ఉన్నాయని ఇప్పుడు తన తండ్రి ఎన్టీఆర్ జపం మొదలుపెట్టారని బాలకష్ణ తెలిపారు. ఈ ఎన్నికల నేపథ్యంలో ఏపీలో జరిగిన పరిణామాలు, చంద్రబాబు హయాంలో చేసిన తెలంగాణ అభివృద్ధి కలిసి వస్తుందని వెల్లడించారు. చంద్రబాబు నిజాయితీ గురించి ప్రతిఒక్కరికీ తెలిసున్నారు. రాజకీయ కక్షతోనే ఆయనపై అబద్ధపు కేసులు పెట్టారని బాలకృష్ణ మండిపడ్డారు. చంద్రబాబును రిమాండ్‌లోకి తీసుకున్న అనంతరం సెక్షన్‌లు చెబుతున్నారని బాలకష్ణ ఎద్దేవా చేశారు. చంద్రబాబు అరెస్ట్ ను ప్రతిఒక్కరూ ఖండిస్తున్నారని వెల్లడించారు. కానీ, తెలంగాణలో 3 రోజుల నుంచి చంద్రాబాబు అరెస్టను ఖండిస్తున్నారని.. కేవలం ఓట్ల కోసమే ఇక్కడ ఎన్టీఆర్ జపం చేస్తున్నారంటూ బాలకష్ణ ఆరోపించారు. తెలంగాణలో టీడీపీ ఇంత కాలం అజ్ఞాతంలో ఉందని.. ఇకపై టీటీడీపీలో మళ్లీ చైతన్యం వస్తోం దని పేర్కొన్నారు. కేవలం రాజకీయ లబ్ది కోసం కాకుండా తెలుగు వారి గౌరవం కోసం పని చేద్దామంటూ బాలకష్ణ పిలుపునిచ్చారు. తమ పార్టీ కేసులు, అరెస్ట్ లకు భయపడదని, తమకు న్యాయవ్యవస్థపై తమకు నమ్మకం ఉందని బాలకష్ణ వెల్లడించారు. అక్రమ అరెస్ట్ లపై ప్రజా క్షేత్రంలోనే తేల్చుకుంటామని పేర్కొన్నారు. ఐటీ ఉద్యో గులు హైదరాబాద్‌లో ఉద్రిక్తత సష్టిస్తున్నారని.. అనడం సరి కాదన్న ఆయన.. తెలంగాణ ఎన్నికల్లో పూర్తి స్థాయిలో పోరాడాలని నిర్ణయిం చుకున్నట్లు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో టీడీపీ జెండా రెపరెపలాడుతుందని బాలకష్ణ తెలిపారు. తెలంగాణలో అంతా మసి పూసి మారేడుకాయ చేస్తున్నారని విమర్శలు గుప్పించారు. తెలంగాణలో టీడీపీపునర్వైభవానికిప్రతిక్షణం పోరాడతామని బాలకష్ణ వెల్ల డించారు. పొత్తుల గురించి బాబు నిర్ణయిస్తారని తెలిపారు. తెలంగాణలో టీడీపీ లేదనేవారికి తామేంటో చూపిస్తామని హెచ్చరించారు.

## 15 నుంచి శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు

అమరావతి, అక్టోబర్ 05, (మనం న్యూస్): తిరుమల శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు అక్టోబర్ 15 నుంచి 23 వరకు అంగరంగ వైభవంగా జరగనున్నాయి ప్రతి మూడు సంవత్సరాల ఒకసారి చాంద్రమాసం ప్రకారం అధిక మాసం వస్తుంది ఇలాంటి సందర్భాల్లో శ్రీవారికి నవరాత్రి బ్రెత్సవాలను ఆలయ అధికారులు నిర్వహిస్తారు.. ఈనెల 24 న దసరా సందర్భంగా నవరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు.. ఇక ఈ నెల 19న గరుడ వాహనం, 20న పుష్పకవిమానం, 22న స్వర్ణరథం, 23న చక్రస్నానం జరుగనున్నాయి. ఉదయం వాహనసేవ 8 నుంచి 10 గంటల వరకు, రాత్రి వాహనసేవ 7 నుంచి 9 గంటల వరకు జరుగుతుంది. గరుడ వాహనసేవ రాత్రి 7 నుంచి 12 గంటల వరకు జరుగుతుంది.

ఈ బ్రహ్మోత్సవాల్లో స్వామివారు ఏ రోజు ఏ వాహనం మీద దర్శనం ఇస్తారంటే

ఈ నెల 14న అంకురార్పణం,

. 15న ఉదయం బంగారు తిరుచ్చి ఉత్సవం, రాత్రి పెద్దశేష వాహనం,

. 16న ఉదయం చిన్నశేష వాహనం, రాత్రి హంస వాహనం,

. 17న ఉదయం సింహ వాహనం, రాత్రి ముత్యపు పందిరి వాహనం,

. 18న ఉదయం కల్పవక్ష వాహనం, రాత్రి సర్వభూపాల వాహనం,

. 19న ఉదయం మోహినీ అవతారం, రాత్రి గరుడ వాహనం,

. 20న ఉదయం హనుమంత వాహనం, సాయంత్రం పుష్పకవిమానం, రాత్రి గజ వాహనం,

. 21న ఉదయం సూర్యప్రభ వాహనం, రాత్రి చంద్రప్రభ వాహనం,

. 22న ఉదయం స్వర్ణ రథం, రాత్రి అశ్వవాహనం సేవ నిర్వహిస్తారు.

.23న శ్రీవారి బ్రెత్సవాల్లో చివరిదైన 9వ రోజు ఉదయం చక్రస్నానం వేడుకగా జరుగుతుంది..

ఇకపోతే దసరా సందర్భంగా భక్తులు శ్రీవారి దర్శనానికి వేలాదిగా తరలి వస్తున్నారు..ఈ మేరకు భక్తుల రద్దీ కొనసాగుతోంది. 18 కంపార్టుమెంట్లలో భక్తులు వేచి ఉన్నారు. సర్వదర్శనానికి 15 గంటలు, ప్రత్యేక దర్శనానికి 5 గంటల సమయం పడుతోంది. మంగళవారం శ్రీవారిని 79,365 మంది భక్తులు దర్శించుకున్నారు.

## పంట నమోదుకు మరియు ఈకేవైసి 8 వరకు పోడిగింపు



బేతంచెర్ల, అక్టోబర్ 05, (మనం న్యూస్) : ఈ ఖరీఫ్ సీజన్లో వేసిన పంటలను పంట నమోదు చేసుకోవడానికి అక్టోబర్ 8 వరకు పోడిగిపు పంట నమోదు ఈకేవైసి చేసుకోని రైతులు వెంటనే మీ రైతు భరోసా కేంద్రంలోని వ్యవసాయ సహాయకులును సంప్రదించి వెంటనే పంట నమోదు చేపిచుకోవలని నందిగామండల వ్యవసాయ అధికారి కిరణ్ కూమర్ తెలిపారు. మండలంలో ఈ ఖరీఫ్ సీజన్లో ఇప్పటివరకు 31800 ఏకరలు పంట నమోదు చేయడం జరిగినది.పంట నమోదు చేసుకున్న రైతులు ఈకేవైసి కూడా మీ రైతు భరోసా కేంద్రంలో లేదా మీ వాల్టర్ దగ్గర ఈకేవైసి వెంటనే చేసుకోవాలనితెలిపారు.

## చలో విజయవాడకు తరలిరండి

దేవనకొండ, అక్టోబర్ 05, (మనం న్యూస్) : రవాణా రంగ కార్మికుల హక్కులను, ప్రయోజనాలను కాపాడాలని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని 6 తేదీన చేపట్టే 'చలో విజయవాడ'ను జయప్రదం చేయాలని సిఐటియు మండల కార్యదర్శి అశోక్ కోరారు. బుధవారం దేవనకొండలో ఆటో కార్మికులకు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అసంఘటిత కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ, టిడబ్ల్యు యాక్ట్ ప్రయోజనాల చట్ట పరిధిలోకి తీసుకురావాలని కోరారు. ఆటో పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఆటో కార్మికులు రంగయ్య, బ్రహ్మయ్య, నరేష్, రంగన్న, తిప్పన్న, గోపాల్ పాల్గొన్నారు.

## శ్రీ మఠంలో థర్మాకోల్‌తో అయోధ్య శ్రీరామ మందిరం నమూనా



మంత్రాలయం, అక్టోబర్ 05, (మనం న్యూస్) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం రాఘవేంద్ర స్వామి మఠంలో కర్ణాటక రాష్ట్రం తుంకూరు చెందిన భక్తులు తర్మాకోల్‌తో అ యోధ్య రామ మందిరం నమూనాను చిత్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అయోధ్యలో నిర్మాణం ఎలా ఉందో అలాగే శ్రీమఠంలో కూడా నమూనాన్ని ఏర్పాటు చేయడంతో భక్తులు ఆ రామ మందిరాన్ని చూసేందుకు ఆసక్తి చూపారు.

## అనాధ పిల్లలకు బాసటగా నిలిచిన సురేందర్ రెడ్డి



దేవనకొండ అక్టోబర్ 05 (మనం న్యూస్) : బాపురం గ్రామం నందు నివాసముంటున్న మంజునాథ్ ,శారదమ్మలకు ఇద్దరు పిల్లలు ఉన్నారు .దురదష్టంతో వాళ్ళ నాన్న పది సంవత్సరాల క్రితం మరణించడం జరిగింది. అప్పటినుండి కూలీలు పనిచేసుకుంటూ ఇద్దరు పిల్లలను అనగా గణేష్ ,పూజలను ప్రభుత్వ పాఠశాల నందు చదివిస్తూ వస్తున్నది .ఆమె 10 రోజుల క్రితం ఉన్నట్టుండిగా బ్రెయిన్ స్ట్రోక్ తో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు చికిత్స పొందుతూ మరణించడం జరిగింది. తల్లి మరియు తండ్రి మరణించడంతో ఇద్దరు పిల్లలు అనాధలుగా అయిపోయినారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర నాయకులు, అబ్జర్వర్, కర్నూలు జిల్లా జె సి యస్ కోర్డినేటర్ తెర్నకల్ సురేంద్రరెడ్డి సహాయం చేయాలన్న సంకల్పంతో పూజ గణేష్ లకు పెద్ద మనసుతో 10,000 వేల రూపాయలు వాళ్ల ఇంటికి వచ్చి అందజేయడం జరిగింది. అదే విదంగా అమ్మాయి పూజ కు ఐసిడిఎస్ ద్వారా కస్తూరిబాఇగాంధీ రెసిడెన్సియల్ స్కూల్ లో ఇంటర్మీడియట్ వరకు చదువు కోవచ్చు. అబ్బాయి గణేష్ కు ప్రైవేట్ ఫౌండేషన్ ద్వారా చదువుకోవడానికి ఏర్పాటు చేయడం జరిగింది. గణేష్, పూజ పెద్ద నాన్న గ్రామ ప్రజలు వారం తరువాత పంపిస్తామని తెలియజేసారు. ఈ విధంగా పెద్ద మనసుతో సహాయం చేసినందుకు పూజ గణేష్లతోపాటు వాళ్ళ పెద్దనాన్న గ్రామ పెద్దలు తెర్నకల్ సురేంద్రరెడ్డికి ధన్యవాదాలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమం లో శేషాద్రి రెడ్డి, వాల్మీకి రాఘవేంద్ర,కురువ వీరన్న, పులి నరేష్, రామనాయుడు, పద్మనాభం, అశోక్ కుమార్ రెడ్డి, బందు ఛివులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# నేటి నుంచి బ్రేక్‌ఫాస్ట్

హైదరాబాద్, అక్టోబరు 5 (మనం న్యూస్): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉదయం టిఫిన్ అందించే 'ముఖ్యమంత్రి అల్పాహార పథకం' ప్రారంభోత్సవానికి సీఎం కేసీఆర్ హాజరు కావడం లేదు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం రావిర్యాల ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఉదయం ఈ పథకాన్ని కేసీఆర్ ప్రారంభించాలని మొదట నిర్ణయించారు. కానీ అనివార్య కారణాల వల్ల సీఎం ఆ కార్యక్రమానికి హాజరు కాలేకపోతున్నారు. దాంతో రావిర్యాల పాఠశాలలో శుక్రవారం ఉదయం 8.30 గంటలకు అల్పాహార పథకాన్ని రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాక మంత్రి హరీశ్ రావు ప్రారంభించనున్నారు. ప్రస్తుతం ప్రతీ నియోజకవర్గంలో ఒక్క పాఠశాలలో మాత్రమే ఈ పథకాన్ని అమలు చేయనున్నారు. దసరా సెలవుల తర్వాత అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు అల్పాహారం అందిస్తారు. పాఠశాల ప్రారంభానికి 45 నిమిషాల ముందు అల్పాహారం అందించనున్నారు. రాష్ట్రంలో నేడు అల్పాహార పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో ఒక పాఠశాలను శుక్రవారం ఈ కార్యక్రమాన్ని మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రారంభిస్తారని తెలిపారు. ఈ పథకం పర్యవేక్షణ బాధ్యత పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ కమిషనర్లు, గ్రామీణ ప్రాంతాల్లో అదనపు కలెక్టర్లకు అప్పగిస్తున్నట్లు చెప్పారు. విద్యాశాఖ, పంచాయతీరాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖల సమన్వయంతో పనిచేసే ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తామని, ఒకటి నుంచి పదో తరగతి విద్యార్థులకు బ్రేక్ఫాస్ట్ అందించనున్నట్లు ఆమె చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 27,147 పాఠశాలల్లోని దాదాపు 23 లక్షల మంది విద్యార్థులకు ఈ పథకం ద్వారా ప్రయోజనం కలగనుంది. ఇందుకు సంబంధించి మెనూను అధికారులు గురువారం ఖరారు చేశారు.

**అల్పాహార మెనూ**

సోమవారం- ఇడ్లీ సాంబార్ లేదా గోధుమ రవ్వ ఉప్మా, చట్నీ ; మంగళవారం- పూరి, ఆలు కుర్మ లేదా టమాటా బాత్ విత్ రవ్వ, చట్నీ ; బుధవారం- ఉప్మా, సాంబార్ లేదా కిచిడీ, చట్నీ ; గురువారం- మిల్లెట్ ఇడ్లీ, సాంబార్ లేదా పొంగల్, సాంబార్ ; శుక్రవారం- ఉగ్గాని/ పోహా/మిల్లెట్ ఇడ్లీ, చట్నీ లేదా గోధుమ రవ్వ కిచిడీ, చట్నీ ; శనివారం- పొంగల్/సాంబార్ లేదా వెజిటబుల్ పొలావ్, రైతా/ఆలు కుర్మ

# తెలంగాణ ప్రచారంలో బీఆర్ఎస్ దూకుడు

- కాంగ్రెస్ గ్యారెంటీలకు మేనిఫెస్టోతో విరుగుడు
- 16న వరంగల్ సభతో శంఖారావం పూరించనున్న ముఖ్యమంత్రి కేఆర్

హైదరాబాద్, అక్టోబర్ 5 (మనం న్యూస్): తెలంగాణలో ఎన్నికల హడావుడి పెరిగింది. అధికార బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో మరింత వేగం పెంచనుంది. ఇప్పటికే అభ్యర్థుల జాబితా ప్రకటించి.. అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలతో బిజీబిజీగా ఉన్నారు బీఆర్ఎస్ మంత్రులు. దశల వారీగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు అందిస్తోంది బీఆర్ఎస్ ప్రభుత్వం. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి ప్రారంభిస్తున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే లోగా... చేయాల్సిన పనులు, ఇచ్చిన హామీలు నెరవేస్తున్నారు. ఈ క్రమంలో ఇక తొలి శంఖారావాన్ని వరంగ్ నుంచి కెసిఆర్ పూరించనున్నారు. వచ్చే ఎన్నికల్లో గెలుపు కోసం పక్కా వ్యూహరచన చేస్తోంది బీఆర్ఎస్. ఎన్నికల బరిలో దిగే క్యాండిడేట్స్‌ను అందరి కంటే ముందుగా ఖరారు చేసింది. ఇప్పుడు మేనిఫెస్టోకు మెరుగులు దిద్దుతోంది. త్వరలోనే మేనిఫెస్టోను విడుదల చేయనుంది బీఆర్ఎస్. భారీ బహిరంగ సభ నిర్వహించి... మేనిఫెస్టోను రిలీజ్ చేసేందుకు ఎలాన్ చేస్తోంది. ఈనెల 16న వరంగల్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించి... ఆ సభలోనే సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ మేనిఫెస్టో విడుదల చేస్తారని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు ప్రకటించారు. వరంగల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి హరీష్‌రావు... ఈనెల 16న వరంగల్ భారీ బహిరంగ సభ జరగబోతోందని చెప్పారు. వరంగల్ సభా వేదికలో సీఎం కేసీఆర్ మేనిఫెస్టో రిలీజ్ చేయబోతున్నట్టు చెప్పారు. అంతేకాదు శుభవార్త వినడానికి ప్రజలంతా సిద్ధంగా ఉండాలని కూడా ఆయన సూచించారు. అంతేకాదు... ప్రతిపక్షాలకు మైండ్ బ్లాక్ అయ్యేలా బీఆర్ఎస్ మేనిఫెస్టో ఉండబోతుందన్నారు మంత్రి హరీష్‌రావు. బీఆర్ఎస్ మేనిఫెస్టోపై రోజూ ఎదో ఒక హింట్ ఇస్తూ... హైప్ క్రియేట్ చేస్తున్నారు మంత్రి హరీష్‌రావు. నిన్న కూడా మేనిఫెస్టో గురించి మాట్లాడారు. బీఆర్ఎస్ మేనిఫెస్టోలో మహిళలకు ప్రత్యేక హామీలు ఉంటాయని చెప్పారాయన. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు సీఎం కేసీఆర్.. మంచి పథకాలు ప్రకటించబోతున్నారని కూడా చెప్పారు. మేనిఫెస్టోలో మహిళల కోసం శుభవార్త ఉందంటూ ఊరించారు. హరీష్‌రావు టీజర్లతో... బీఆర్ఎస్ మేనిఫెస్టోపై ప్రజల్లో ఆసక్తి పెరిగిపోతోంది. మేనిఫెస్టోలో అంతలా ఏమేమి హామీలు ఉండబోతున్నాయో అని... ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈనెల 16న వరంగల్ సభలో సీఎం కేసీఆర్ ప్రకటించబోయే మేనిఫెస్టోలో ఏయే హామీలు ఉండనున్నాయి.. మహిళలకు ప్రత్యేక స్కీమ్‌లు పెట్టబోతున్నా.. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలకు మించిన పథకాలు ఉండబోతున్నాయా నిపుణులతో చర్చించి మరీ సీఎం కేసీఆర్ మేనిఫెస్టో రూపొందిస్తున్నారని వార్తలు వచ్చాయి. బీఆర్ఎస్ మేనిఫెస్టో నిజంగా బ్లాక్ బాస్టర్ కానుందా.. వీటికి వరంగల్ సభలో సమాధానాలు దొరుకుతాయంటున్నారు మంత్రి హరీష్‌రావు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి బాట పయనిస్తోంది... వచ్చే ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్ గెలుపు ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిపై కూడా విమర్శలు గుప్పించారు మంత్రి హరీష్‌రావు. తెలంగాణలో ఓటర్లకు డబ్బులు ఇచ్చి ఓట్లు కొనాలని కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తోందని ఆరోపించారాయన. అంతేకాదు... ఓటుకు నోటు కేసులో రేవంత్‌రెడ్డి జైలు వెళ్లడం ఖాయమన్నారు. ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుందని చెప్పారు.

# కేటీఆర్‌ను సీఎం అభ్యర్థిగా ప్రకటించే దమ్ముందా?

- మరుక్షణమే బీఆర్ఎస్ పార్టీ చీలిపోతుంది
- నీ కొడుకు అహంకారం చూసి బీఆర్ఎస్‌కు ఎవరూ ఓట్లేయరు
- సీఎం జగన్‌తో కేసీఆర్ కుమ్మక్కు
- ఏపీ ప్రభుత్వం ఇచ్చే ముడుపులకు లొంగిపోయారు
- కుమ్మక్కుతోనే కష్ణ జలాల వాటా తేల్చడం ఆలస్యం
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్



హైదరాబాద్, అక్టోబర్ 5 (మనం న్యూస్): కేసీఆర్ తన కొడుకును ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించే దమ్ముందా.. అంటూ బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ సవాల్ విసిరారు. ఆయనను సీఎం అభ్యర్థిగా ప్రకటించిన మరుక్షణమే బీఆర్ఎస్ పార్టీ చీలిపోతుంది అని ఆయన వ్యాఖ్యనించారు. నీ కొడుకు అహంకారం చూసి మెడకాయ మీద తలకాయ ఉన్నోడెవరూ బీఆర్ఎస్ కు ఓట్లేయరు.. కేసీఆర్ కొడుకుకు కండకావరం తలకెక్కింది అంటూ బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పసుపు బోర్డు, సమ్మక్క సారలమ్మ గిరిజన యూనివర్శిటీ ఏర్పాటుతో పాటు తెలంగాణ ప్రజలు ఎదురు చూస్తున్న కష్ణా ట్రిబ్యునల్ కు విధివిధానాలు ఖరారు చేస్తూ కేంద్ర కేబినెట్ ఆమోదించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. బిడ్డా.. నీ అర్హత సీఎం కొడుకు మాత్రమే.. కేసీఆర్ లేకపోతే నిన్ను కుక్కలు కూడా దేకవు అంటూ బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ముడతల చొక్కా, రబ్బర్ చెప్పులేసుకుని జీవితం నీది.. వేల కోట్లు ఎట్లా సంపాదించినవ్.. ప్రజల సొమ్మును దోచుకున్నది నిజం కాదా లక్షలు, కోట్ల ఆశచూపి బీజేపీ నేతలను బీఆర్ఎస్ లోకి లాక్కోవాలని చూస్తున్నారు. థూ%ాా% ధైర్యంగా కొట్లాడే దమ్ములేని బతుకు మీది.. పొరపాటున కేసీఆర్ మళ్లీ అధికారంలోకొస్తే%ాా% తెలంగాణ పరిస్థితి శ్రీలంక మాదిరిగా మారుతుంది.. ఆ పరిస్థితి రాకూడదంటే బీజేపీని అధికారంలోకి తీసుకురావాలని బండి సంజయ్ కోరారు. ఢిల్లీ గులాంలు మాకొద్దని చెబుతున్న కేసీఆర్ ఆ కుటుంబానికి తెలంగాణ ప్రజలు గులాం కావాల్నా గతంలో గుజరాత్ బిడ్డకే వంగి వంగి పాదాభివందనం చేసిన సంగతి మర్చిపోయినవా అని బండి సంజయ్ విమర్శించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కనబడక నెలరోజులాయే అని బండి సంజయ్ అన్నారు. మా గురువుని మీరు ఏం చేశారు ట్రిబ్యునల్ ఏర్పాటు చేస్తూ గొప్ప నిర్ణయం తీసుకున్నాక కూడా కేసీఆర్ బయటకు ఎందుకు రాలేదు పీఎంకు థ్యాంక్స్ చెప్పలేదు కేసీఆర్ యాడున్నడో.. ఏం చేస్తున్నడో కనీసం ఆయన బూతు ఛానల్ అయినా ఎందుకు చూపించడం లేదు అంటూ బండి సంజయ్ మండిపడ్డారు. బిడ్డా, కొడుకు, అల్లుడుతో కలిసి దోచుకోవడం దాచుకోవడమే కేసీఆర్ కుటుంబం పని.. కేసీఆర్ కు మందు గోళీలు ఇచ్చే సడ్డకుడి కొడుకును ఇంట్లో నుండి బయటకు ఎందుకు వెళ్లగొట్టాడో చెప్పాలి అని ఆయన డిమాండ్ చేశారు. ఇక, కష్ణా జలాల వాటా, వివాదాలు పరిష్కారం కాబోతున్నాయని బండి సంజయ్ అన్నారు. ఎడారిగా మారిన దక్షిణ తెలంగాణ సస్యశ్యామలం అయ్యే అవకాశముంది. కష్ణా జలాల వాటాలో సీఎం కేసీఆర్ చేసిన అన్యాయం అంతా ఇంతా కాదు.. నాటి ఏపీ సీఎం చంద్రబాబుతో కుమ్మక్కై తెలంగాణకు రావాల్సిన నీటి వాటాను రాకుండా అడ్డుకున్న నెంబర్ వన్ ద్రోహి కేసీఆర్ అని ఆయన ఆరోపించారు. ఏపీ, తెలంగాణకు సంబంధించి 2015లో జూన్ 18, 19 తేదీల్లో నీటి పంపకాలపై కేంద్రం సమావేశం ఏర్పాటు చేసినప్పుడు కూడా కేసీఆర్ నీటి పంపకాలపై నోరు మెదపలేదు అని బండి సంజయ్ ఆరోపించారు. ఏపీ సీఎం జగన్‌తో సీఎం కేసీఆర్ కుమ్మక్కయ్యారని.. ఏపీ ప్రభుత్వం ఇచ్చే ముడుపులకు లొంగిపోయారని తీవ్ర ఆరోపణలు చేశారు. దీని వల్లే ఏపీ, తెలంగాణ మధ్య కష్ణ జలాల వాటా తేల్చడం ఆలస్యమైందని అన్నారు. ఇక, సీఎం కేసీఆర్ గత కొన్ని రోజులుగా కనపడటం లేదని.. వినాయక చవితి రోజు చివరగా కనిపించారని.. తండ్రి ఎక్కడున్నారో మంత్రి కేటీఆర్ చెప్పాలని బండి డిమాండ్ చేశారు.

# మరోమారు ఐటి దాడుల కలకలం

- హైదరాబాద్, చెన్నైలలో ఏకకాలంలో సోదాలు
- వంద బృందాలతో ఫైనాన్స్, చిట్‌ఫండ్స్‌లపై దాడి
- ఏకకాలంలో 100 బృందాల తనిఖీ



హైదరాబాద్, అక్టోబర్ 5 (మనం న్యూస్): ఐటి సోదాలు మరోమారు కలకలం రేపాయి. గురువారం హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో ఐటీ సోదాలు కొనసాగాయి. హైదరాబాద్, చెన్నై నగరాల్లో ఇన్‌కం ట్యాక్స్ సోదాలు చర్చనీయాంశంగా మారాయి. భారీ స్థాయిలో ఐటీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఏకంగా 100 బృందాలు నగరంలోని చాలా ప్రాంతాల్లో దాడులు చేస్తున్నాయి. అక్టోబర్ 5వ తేదీ గురువారం ఉదయం నుంచి ఈ సోదాలు జరుగుతున్నాయి. పలు చిట్ ఫండ్స్ కంపెనీల్లో సోదాలు నిర్వహిస్తున్నారు. జీవన్ శక్తి, ఈకామ్ సంస్థల్లోనూ దాడులు జరుగుతున్నాయి. ఉదయం 6 గంటల నుంచి ఏకకాలంలో 100 బృందాలతో సోదాలు చేపట్టారు. చిట్ ఫండ్స్, ఫైనాన్స్ కంపెనీలు టార్గెట్‌గా రైడ్స్ కొనసాగాయి. అమీర్‌పేట్, శంషాబాద్, కూకట్‌పల్లి, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్‌తో పాటు పలు ప్రాంతాల్లో రైడ్స్ కొనసాగాయి. అమీర్‌పేట్ పూజకృష్ణ చిట్ ఫండ్స్ సంస్థపై 20 బృందాలు తనిఖీలు నిర్వహించాయి. డైరెక్టర్స్ సోంపల్లి నాగరాజేశ్వరి, పూజలక్ష్మీ, ఎండీ కృష్ణ ప్రసాద్ ఇళ్లపై కూడా ఐటీ సోదాలు కొనసాగాయి. శంషాబాద్‌లో చిట్ ఫండ్స్ సంస్థ యజమాని రఘువీర్ ఇంటిపై సోదాలు జరుగుతున్నాయి. కూకట్‌పల్లి ఇందు ఫార్చ్యూన్ విల్లాలో అరికపూడి కోటేశ్వరరావు ఇంట్లో అధికారులు సోదాలు నిర్వహించారు. చిట్‌ఫండ్స్, ఫైనాన్స్ సంస్థల్లో ఆదాయపన్ను చెల్లింపులో అవకతవకలకు పాల్పడ్డారని ఆరోపణలతో సోదాలు సాగాయి. సోమేపల్లి నాగేశ్వరీ, కృష్ణ ప్రసాద్, పూజ కృష్ణ, రమేష్ నాయుడు, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ సోదరుడు వజ్రనాథ్‌తో పాటు, రఘువీర్, కోటేశ్వర్ రావు నివాసాల్లో ఐటీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. తమిళనాడు, తెలంగాణలోని 100 చోట్ల ఏకకాలంలో ఆదాయపు పన్ను శాఖ అధికారులు సోదాలు చేపట్టాన్నారు. చెన్నై లోని జగత్ రక్షకన్ ఆఫీస్ తో పాటు పలు హోటల్స్, హాస్పిటల్స్ లోనూ తనిఖీలు జరుగుతున్నాయి. తమిళనాడులోని డీఎంకే ఎంపీ జగన్ రక్షకన్ ఇంట్లో ఐటీ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. మొత్తం 40 ప్రాంతాల్లో తనిఖీలు చేస్తున్నారు. గతంలోనూ హైదరాబాద్ భారీ స్థాయిలో ఐటీ సోదాలు జరిగిన సంగతి తెలిసిందే. మళ్లీ ఇప్పుడు ఇంత భారీ స్థాయిలో ఐటీ అధికారులు సోదాలు నిర్వహిస్తుండటం మరోసారి చర్చనీయాంశంగా మారింది. గత జూన్ నెలలో హైదరాబాద్ లో ఐటీ భారీ కుంభకోణాన్ని బట్టబయలు చేసిన సంగతి తెలిసిందే. 40 కోట్ల రూపాయల స్కామ్‌ను ఐటీ అధికారులు బయట పెట్టారు. 8 మంది ట్యాక్స్ కన్సల్టెంట్లు, రైల్వేలు, పోలీసు శాఖలకు చెందిన పలువురు ఉద్యోగుల పాత్ర ఉన్నట్లు ఆనాడు గుర్తించారు.

# మిషన్ తెలంగాణ వేగవంతం

- బీజేపీలో మరింతగా ఎన్నికల జోష్
- 14 కమిటీలకు చైర్మన్ల ప్రకటన

హైదరాబాద్, అక్టోబర్ 5 (మనం న్యూస్): తెలంగాణలో వచ్చే ఎన్నికలే లక్ష్యంగా 14 కమిటీలను బీజేపీ ఏర్పాటు చేసింది. ఈ కమిటీలకు బీజేపీ చైర్మన్, కన్వీనర్లను నియమించింది. బీఆర్ ఎస్ ను దీటుగా ఎదుర్కొని.. రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా బీజేపీ(పావులు కదుపుతోంది. అందులో భాగంగా అసెంబ్లీ ఎన్నికల కోసం చైర్మన్, కన్వీనర్‌లతో పాటు 14 కమిటీలను బీజేపీ నియమించింది. ప్రజా సమావేశాల కమిటీ చైర్మన్‌గా బండి సంజయ్, మేనిఫెస్టో, పబ్లిసిటీ కమిటీ చైర్మన్‌గా వివేక్ వెంకటస్వామి, ఛార్జ్‌షీట్ కమిటీ చైర్మన్‌గా పి.మురళీధర్‌రావు, మీడియా కమిటీ చైర్మన్‌గా రఘువర్ధన్ ఇలా 14 విభాగాల్లో పార్టీలోని నిష్ఠాతులైన నాయకులను పార్టీ నియామకాలు చేపట్టింది. స్క్రీనింగ్ కమిటీ చైర్మన్‌గా కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, పోరాటాల కమిటీ చైర్ పర్సన్‌గా విజయశాంతి, సోషల్ మీడియా కమిటీ చైర్మన్‌గా ఎంపీ అర్వింద్, ఎలక్షన్ కమిషన్ సమస్యల కమిటీ చైర్మన్‌గా బాధ్యతలను మర్రి శశిధర్‌రెడ్డికి అప్పగించారు. హెడ్‌క్వార్టర్స్ కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్‌గా ఇంద్రసేనారెడ్డి, ఇన్‌ఫ్లూఎన్సర్ అవుట్‌రీచ్ చైర్ పర్సన్‌గా డీకే.అరుణ, సోషల్ అవుట్‌రీచ్ చైర్ పర్సన్‌గా కోవ లక్ష్మి, కంపైన్ ఇష్యూల, టాకింగ్ పాయింట్ల కమిటీ చైర్మన్‌గా వెదిరె శ్రీరామ్, ఎస్సీ నియోజకవర్గాల కో ఆర్డినేషన్ కమిటీ చైర్మన్‌గా జితేందర్ రెడ్డి, ఎస్టీ నియోజకవర్గాల కో ఆర్డినేషన్ కమిటీ చైర్మన్‌గా గరికపాటి మోహన్‌రావులు నియమితులయ్యారు. మరోవైపు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అధ్యక్షతన హైదరాబాద్‌లో పదాధికారుల సమావేశం ప్రారంభమైంది. పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరుగుతున్న ఈ సమావేశానికి బీజేపీ కీలక నేతలు బీఎల్ సంతోష్, సునీల్ బన్సల్ హాజరయ్యారు. ఎన్నికల వ్యూహాలపై సమావేశంలో చర్చిస్తున్నారు. శుక్రవారం కౌన్సిల్ సమావేశంలో తీర్మానాలపై చర్చించి ఆమోదం తెలపనున్నారు. ఈ కౌన్సిల్ సమావేశానికి ముఖ్య అతిథిగా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా హాజరుకానున్నారు. ఘట్‌కేసర్‌లోని వీబీఐటీ కళాశాలలో ఉదయం 10 నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరిగే ఈ కౌన్సిల్ సమావేశానికి 1000 మంది బీజేపీ నేతలు హాజరుకానున్నారు.

# కార్మికులకు దసరా కానుక

- సింగరేణి కార్మికులకు దసరా కానుకగా రూ.711.18 కోట్ల లాభాల బోనస్
- సింగరేణి సంస్థ సి అండ్ ఎండి ఎన్.శ్రీధర్
- రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశంతో నిధుల విడుదల
- ఈ నెల 16 న ఉద్యోగుల బాంక్ ఖాతాల్లో జమ
- సగటున ఒక్కో కార్మికునికి 1.53 లక్షల బోనస్
- సింగరేణి చరిత్రలో అత్యధికంగా 32 శాతం లాభాల వాటా అత్యధిక చెల్లింపులు



భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబరు 05 (మనంప్రతినిధి): సింగరేణి కార్మికులకు దసరా కానుకగా లాభాల వాటా బోనస్ రూ.711.18 కోట్లను ఈ నెల 16 వ తేదీన చెల్లించనున్నట్లు సంస్థ ఛైర్మన్, ఎండీ ఎన్.శ్రీధర్ గురువారం ఒక ప్రకటనలో వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇటీవల ప్రకటించిన విధంగా గత ఏడాది సింగరేణి సాధించిన రూ.2222.46 కోట్ల రూపాయలలో 32శాతం లాభాల బోనసును దసరా పండుగకు వారం రోజుల ముందే చెల్లిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. సగటున ఒక్కో ఉద్యోగికి రూ.ఒక లక్ష 53 వేల రూపాయల వరకు లాభాల బోనస్ అందనుందని ఆయన తెలిపారు .సింగరేణి సంస్థను లాభాల దిశగా నడిపిస్తున్న కార్మికులకు గతంలో కన్నా ఎక్కువ శాతాన్ని లాభాల వాటా ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్ర శేఖరరావుకు సింగరేణి ఉద్యోగుల తరపున ఛైర్మన్ తన కృతజ్ఞతలు తెలిపారు. బోనస్ చెల్లింపుపై డైరెక్టర్ ఫైనాన్స్ అండ్ పర్సనల్ ఎన్. బలరామ్ గురువారం సర్క్యులర్ ను జారీ చేసిన వివరాలిలా ఉన్నాయి.తెలంగాణా ఆవిర్భావ అనంతరం పెరుగుతున్న లాభాల వాటా..దేశంలో మరే ఇతర బొగ్గు కంపెనీలో లేని విధంగా సింగరేణి సంస్థ ప్రతి ఏడాది తనకు వచ్చిన నికర లాభాల్లో కొంత శాతం వాటాను లాభాల బోనసుగా కార్మికులకు పంచడం జరుగుతుందని, కాగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు గతంలో కన్నా ఎక్కువ శాతం లాభాల వాటా బోనసును ప్రకటిస్తూ వస్తున్నారు. తెలంగాణ రాకపూర్వం 2013 -14లో ఇది 20 శాతం ఉండగా, తెలంగాణ ఆవిర్భావం తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి దీనిని పెంచుతూ 2014-15 లో 21 శాతం, 2015-16లో 23 శాతం (245.21 కోట్లు) 2016-17లో 25 శాతం (98.85 కోట్లు), 2017-18 లో27 శాతం (327.44 కోట్లు), 2018 19 లో 28 శాతం (493.82 కోట్లు), 2020-21 లో29 శాతం (79.07 కోట్లు), 2021-22లో 30 శాతం (368.11 కోట్లు) ప్రకటించారు. గత ఆర్థిక సంవత్సరం అనగా 2022-23 సింగరేణి సంస్థ సాధించిన నికర లాభాలు 2222 కోట్ల రూపాయల లో 32 శాతం అనగా రూ.711.18 కోట్ల ను లాభాల బోనసుగా కార్మికులకు చెల్లించాలని ఇటీవలే ఆదేశించారు. అలాగే దసరా పండుగకు ముందే ఇది కార్మికుల చేతికి అందేలా చూడాలని ఇటీవల యాజమాన్యాన్ని ఆదేశించారు. ఈ మేరకు సింగరేణి యాజమాన్యం పూర్తి ఏర్పాట్లను చేసింది.ఎక్కువ హాజరు ఉన్నవారికి ఎక్కువ లాభంగత ఆర్థిక సంవత్సరంలో విధులు నిర్వహించిన 46,326 మంది సింగరేణి ఉద్యోగులకు 32 శాతం వాటాగా కేటాయించిన రూ.711.18 కోట్ల రూపాయలను వారు పనిచేస్తున్న గని మరియు శాఖ ఆధారంగా లాభాల బోనస్ ను లెక్కించి చెల్లించనున్నారు. ప్రధానంగా ఎక్కువ హాజరు ఉన్నవారికి ఎక్కువ మొత్తంలో లాభాల బోనస్ దక్కనుంది. భూగర్భ గని ఉద్యోగులకు రోజుకు 749.58 రూపాయల చొప్పున వారు పని చేసిన మొత్తం దినాలకు లెక్కగట్టి లాభాల బోనస్ చెల్లిస్తారు.ఓపెన్ కాస్ట్ గనులు , ఇతర సర్ఫేస్ శాఖల్లో పనిచేసే వారికి రూ.627.41 చొప్పున చెల్లిస్తారు. వీరు కాక మిగిలిన విభాగాలు, శాఖల్లో పనిచేసే వారికి రోజుకు రూ.578.69 ల చొప్పున వారు పనిచేసిన దినాలకు లెక్క కట్టి బోనస్ చెల్లిస్తారు. మొత్తం మీద చూస్తే సగటున ఒక్కో కార్మికునికి రూ 1,53,516 వరకు లాభాల బోనస్ పొందే అవకాశం ఉంది.

**తెలంగాణ వచ్చాకనే అత్యధిక టర్నోవర్, లాభాలు..**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థకు అందిస్తున్న సహకారం, రాష్ట్ర ముఖ్యమంత్రి దిశా నిర్దేశంలో సింగరేణి సంస్థ గత తొమ్మిదేళ్ల కాలంలో అద్భుతమైన ప్రగతిని సాధించింది. సంస్థ ఛైర్మెన్ మరియు ఎండి ఎన్.శ్రీధర్ సమర్థ సారథ్యం, ఉద్యోగుల సమష్టి కృషి ఫలితంగా తెలంగాణ రాకపూర్వంతో పోలిస్తే లాభాల్లో 421 శాతం వృద్ధినీ, అమ్మ కాలలో 176 శాతం వృద్ధిని సాధించింది. తెలంగాణ రాకపూర్వం 2013-14 లో రూ.11,928 కోట్ల టర్నోవర్ సాధించిన సింగరేణి, గత తొమ్మిదేళ్లలో ప్రతి ఏటా వృద్ధి చెందుతూ 2022-23లో రూ.33,065 కోట్ల రూపాయల టర్నోవర్ కు ఎదిగింది. అలాగే నాడు రూ.419 కోట్ల లాభాలను సాధించిన సంస్థ నేడు రూ.2222 కోట్ల రూపాయల లాభాల ను ఆర్జించగలిగింది.త్వరలో దీపావళి బోనస్ కూడాఇదిలా ఉంటే దీపావళి బోనస్ గా పేర్కొనే (ప్రొడక్షన్ లింక్డ్ రివార్డ్ స్కీమ్ బోనస్ ను) కూడా ఆ పండుగకు ముందే చెల్లించనున్నట్లు ఛైర్మన్ మరియు ఎండి శ్రీ ఎన్.శ్రీధర్ ప్రకటించారు. ఇది కూడా సుమారు 300 కోట్ల వరకు ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. సగటున ఒక్కో కార్మికుడికి గత ఏడాది చెల్లించిన 76,500 కన్నా ఇంకా ఎక్కువ పొందే అవకాశాలు ఉన్నాయి.ఇటీవలనే చెల్లించిన 11వ వేజ్ బోర్డు ఎరియర్స్ 1450 కోట్ల రూపాయలలో సగటున ఒక్కో కార్మికునికి 3.65 లక్ష రూపాయల వరకు అందాయి.ఈ విధంగా వేజ్ బోర్డు ఎరియర్స్, లాభాల బోనస్ , దీపావళి బోనస్ లు కలిపితే సగటున ప్రతి కార్మికుడి ఖాతాలో దాదాపు 6 లక్షల రూపాయల వరకు జమ అయ్యే అవకాశం ఉంది. ఒక ఏడాదిలో ఇంత పెద్ద మొత్తంలో తమ కష్టార్జితం చేతికందడం ఇదే ప్రథమం కనుక దీనిని వృథా చేసుకోకుండా భవిష్యత్తు అవసరాలకు దాచుకోవాలని, సద్వినియోగం చేసుకోవాలని యాజమాన్యం విజ్ఞప్తి చేసింది.

**ఈ ఏడాది లక్ష్యాలు సాధిస్తే రూ3500 కోట్ల లాభాలు**

బాగా పనిచేసిన కారణం గానే అద్భుతమైన వృద్ధి సాధ్యమైందని, కనుకనే సింగరేణి చరిత్రలో అత్యధిక శాతం లాభాల వాటాను కార్మికులు అందుకోగలిగారని సంస్థ ఛైర్మెన్ ఎన్.శ్రీధర్ పేర్కొన్నారు. ఈ ఏడాదికి నిర్దేశించుకున్న వార్షిక ఉత్పత్తి లక్ష్యం 720 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణాను సాధించగలిగితే సింగరేణి సంస్థ గత ఏడాది కన్నా మిన్నగా 3500 కోట్ల లాభాలను సాధించే అవకాశం ఉందని, ఫలితంగా మరింత సంక్షేమం తో పాటు. ఇప్పటికన్నా ఎక్కువ లాభాల వాటా బోనస్ ను పొందే అవకాశం ఉందని పేర్కొన్నారు. కనుక ప్రతి కార్మికుడు తన పనిగంటలను, యంత్రాల పనిగంటలను పూర్తిస్థాయిలో వినియోగిస్తూ ఉత్పాదకత, ఉత్పత్తి పెంచాలని ఆయన పిలుపునిచ్చారు.



# ఉప్పల్ స్టేడియంలో నేటి నుంచి ప్రపంచకప్ క్రికెట్ మ్యాచ్‌లు

## సుమారు 1000 మందితో కట్టుదిట్టమైన భద్రత

హైదరాబాద్, అక్టోబర్ 5 (మనం న్యూస్): హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో శుక్రవారం నుంచి ప్రపంచకప్ క్రికెట్ మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈ మ్యాచ్‌లో ఎలాంటి శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు.. సుమారు 1000 మందితో కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. స్టేడియానికి వచ్చే ప్రేక్షకులు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్ వివరించారు. ఉప్పల్ స్టేడియంలో రెండు వార్మప్ మ్యాచ్ లను బీసీసీఐ , హెచ్‌సీఐ సహకారంతో విజయవంతంగా నిర్వహించినట్లు రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్ తెలిపారు. ఈసారి ప్రధాన మ్యాచ్‌లు జరగనున్నాయని.. అందుకు స్టేడియంలోకి వచ్చే ఎంట్రీ గేటు నుంచి వెళ్లే ఎగ్జిట్ గేటు వరకు అన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తామని చెప్పారు. అలాగే ప్రేక్షకుల పార్కింగ్ వేదికలపై నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు. ఈ విషయాలపై వారం రోజుల క్రితం బీసీసీఐ ప్రతినిధులు, హెచ్‌సీఐ అధికారులతో చర్చలు జరిపినట్లు వివరించారు. అంతకు ముందు నిర్వహించిన ఐపీఎల్ మ్యాచ్‌లు సక్సెస్‌గా నిర్వహించిన అనుభవంతో అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయడం జరిగిందని సీపీ చౌహాన్ అన్నారు. ఆటగాళ్లు, ప్రేక్షుకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవడం జరిగిందని.. నిర్వహణ ఏవైనా లోపాలు ఉంటే వాటిని అధిగమించడానికి ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. ఈ స్టేడియంలో 40 వేల మంది ప్రేక్షకులు కూర్చునే సిట్టింగ్ సామర్థ్యం ఉందని వివరించారు. ప్రేక్షకులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు :ప్రతి మ్యాచ్ మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభం కాబోతుంది. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి ప్రేక్షుకులు స్టేడియానికి వస్తారు. అధికారంగా గేట్లను 12 గంటలకే తెరుస్తారు. మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో ప్రేక్షకు లు ఎక్కువ సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున ముఖ్యంగా.. ఆ సమయంలో పటిష్ఠ భద్రత ఉంటుంది.

పార్కింగ్ విషయంలో స్పష్టంగా ప్రతి ఒక్కరికీ సూచనలు, డైరెక్షన్‌లు ఇస్తాం.

ఒక వ్యక్తి స్టేడియంలోకి ఎంట్రీ గేటు నుంచి వెళ్లిన తర్వాత నేరుగా తన స్టాండ్ ఏదైతే ఉందో అక్కడి వెళ్లాలి.

ప్రేక్షకులు, పిచ్, ఆటగాళ్ల భద్రతను దష్టిలో ఉంచుకొని అనవసర వస్తువులు స్టేడియం లోపలికి తీసుకొని వెళ్లకూడదు.

కెమెరా, పండ్లు, అగ్గిపెట్టెలు, వాటర్ బాటిల్స్ వంటి అనవసర వస్తువులు స్టేడియంలోకి తీసుకువెళ్లకూడదు. అలాంటి వారిని లోపలికి అనుమతించరు.

అందరినీ భద్రతా సిబ్బంది నిశితంగా పరిశీలించిన తర్వాతే లోపలికి పంపిస్తారు.

స్టేడియంలో ఆట ముగిసిన తర్వాత ఎవరు గెలిచినా.. ఓడినా సంమయనం పాటించాలి.. గొడవ పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలుంటాయి.

స్టేడియం చుట్టూ, పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది.

కంట్రోల్ రూం ద్వారా ప్రతి ఒక్కరి కదలికపై పటిష్ఠ నిఘా ఉంటుంది.

మ్యాచ్ ముగిసిన అనంతరం బయటకు వెళ్లేటప్పుడు హడావుడి చేయడం, నెట్టుకోవడం వంటివి చేయకూడదు.

ప్రేక్షకులు ఏ గేటు నుంచి వచ్చారో ఆ గేటు నుంచే మళ్లీ బయటకు వెళ్లాలి.

గేట్లు, గోడలు దూకడం వంటివి చేయకూడదు.. పోలీసుల నిఘా ప్రతిక్షణం ఉంటుంది.

అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు, మహిళలను వేధించే వారి కోసం షీ టీంలు, క్రైమ్ టీంలు నిరంతరం సివిల్, యూనిఫాం డ్రెస్సెస్‌లో గస్తీ కాస్తూ ఉంటారు.

# ఇంగ్లాండ్‌పై ఘన విజయం సాధించిన న్యూజిలాండ్

వన్డే ప్రపంచక్ కప్ 2023కి అదిరిపోయే ఆరంభం న్యూజిలాండ్ జట్టుకు లభించింది. న్యూజిలాండ్ బ్యాటర్లు డెవాన్ కాన్వే (121 బంతుల్లో 152 నాటౌట్), రచిన్ రవీంద్ర (96 బంతుల్లో 123 నాటౌట్) అజేయమైన శతకాలతో రెచ్చిపోవడంతో ఇంగ్లాండ్ టీమ్ ఘోర పరాజయం పాలైంది. ఈ క్రమంలో కివీస్ టీమ్ ప్రపంచకప్లో తొలి విజయం నమోదు చేసుకుంది. ఈ మ్యాచ్లో డెవాన్ కాన్వే, రచిన్ రవీం ద్ర జోడి రెండో వికెట్కు 273 పరుగుల అజేయ మైన భాగ స్వామ్యాన్ని నెలకొల్పింది. తద్వారా 2019 వన్డే ప్రపంచకప్ ఫైనల్లో ఎదురైన ఓటమికి కివీస్ జట్టు ప్రతీ కారం తీర్చు కుంది. ఇక, 283 పరుగుల టార్గెట్ ఛేదించేందుకు బరిలోకి దిగిన న్యూజిలాండ్‌కు సెకండ్ ఓవర్లోనే గట్టి షాక్ తగిలింది. మంచి ఫామ్లో ఉన్న యంగ్ ప్లేయర్ విల్ యంగ్ను సామ్ కర్రాన్ డకౌట్గా పెవిలియన్కు పంపించాడు. దీంతో 10 పరుగులకే కివీస్ తొలి వికెట్ కోల్పోయింది. ఇక ఆ తరువాత వన్డౌన్లో బ్యాటింగ్‌కు వచ్చిన 22 ఏళ్ల రచిన్ రవీంద్ర ఇంగ్లీష్ బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. ఈ క్రమం లో కేవలం 36 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఆ తర్వాత డెవాన్ కాన్వే సైతం 36 బంతుల్లో అర్ధ శతకం పూర్తి చేసుకు న్నాడు. ఈ ఇద్దరు ఇంగ్లాండ్ బౌలర్లను ఓ ఆట ఆడుకు న్నారు. వీరిద్దరి హాఫ్ సెంచరీల తర్వాత బ్యాటింగ్‌లో మరిం త వేగం పెంచి.. పోటాపోటీగా బౌండరీలు కొట్టారు. టీ20 తరహాలోనే బ్యాటింగ్ చేయడంతో.. కాన్వే 83 బంతు ల్లో, రచిన్ రవీంద్ర 82 బంతుల్లో శతకాలు బాదేశారు. సెంచరీ తరువాత కాన్వే మరింత వేగంగా ఆడాడంతో 119 బంతు ల్లోనే 150 పరుగుల మార్క్‌ను అందుకున్నాడు. దీంతో ఈ ఇద్దరి భాగస్వామ్యం 273 పరుగులు నెలకొల్పడంతో ఈ మ్యాచ్ 36.2 ఓవర్లలోనే ముగిసింది.




## టీమిండియా తరహా ప్రయోగం: న్యూజిలాండ్ మాస్టర్ స్ట్రోక్

అహ్మదాబాద్: ఎప్పుడెప్పుడా అంటూ ఎదురు చూస్తోన్న ఐసీసీ ప్రపంచకప్ 2023 టోర్నమెంట్ మొదలైంది. అసలు సిసలు మ్యాచ్లు ఆరంభం అయ్యాయి. ఫైనల్ కూడా కలుపుకొంటే మొత్తం 48 మ్యాచ్లు ప్రేక్షకులను ఉర్రూతలూగించనున్నాయి. నవంబర్ 12వ తేదీన భారత్- నెదర్లాండ్స్ మధ్య జరిగే మ్యాచ్తో లీగ్ దశ ముగుస్తుంది. అదే నెల 15, 16 తేదీల్లో సెమీ ఫైనల్స్ ఉంటాయి. 19న ఫైనల్. గుజరాత్ అహ్మదాబాద్లోని నరేంద్ర మోదీ స్టేడియంలో తొలి మ్యాచ్లో ఇంగ్లాండ్- న్యూజిలాండ్ తలపడుతున్నాయి. తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్.. నిర్ణీత 50 ఓవర్లల్లో తొమ్మిది వికెట్ల నష్టానికి 282 పరుగులు చేసింది. బ్యాటర్లు సమష్టిగా రాణించారు. న్యూజిలాండ్ ముందు భారీ స్కోర్ పెట్టారు. జానీ బెయిర్‌స్టో- 33, జో రూట్- 77, కేప్టెన్ జోస్ బట్లర్- 43 పరుగులు చేశారు. డేవిడ్ మలన్- 14, హ్యారీ బ్రూక్- 25, లియామ్ లివింగ్స్టోన్- 20, మొయిన్ అలీ- 11, సామ్ కుర్రన్- 14, క్రిస్ వోక్స్- 11, ఆదిల్ రషీద్- 15, మార్క్ వుడ్- 13 పరుగులు చేశారు. న్యూజిలాండ్ బౌలింగ్ డిపార్ట్మెంట్ ఫర్వాలేదనిపించుకుంది. జేమ్స్ నీషమ్ తప్ప బౌలర్లందరూ వికెట్లు పడగొట్టిన వారే. 283 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన బ్లాక్ క్యాప్స్ దుమ్ము లేపుతున్నారు. ఇంగ్లాండ్ బౌలర్లపై విరుచుకుపడుతున్నారు. జట్టు స్కోరు 10 పరుగుల వద్ద ఉన్నప్పుడు విల్ యంగ్ అవుట్ అయ్యాడు. అతనిది గోల్డెన్ డక్. ఎదుర్కొన్న తొలి బంతికే పెవిలియన్ దారి పట్టాడు. అతని స్థానంలో ఫస్ట్ డౌన్గా రచిన్ రవీంద్ర క్రీజ్లోకి వచ్చాడు.




మనం సినిమా
manamcinema

## ఎన్టీఆర్ - ప్రశాంత్ నీల్ మూవీ స్టార్ట్ అయ్యేది అప్పుడే!

గ్లోబల్ స్టార్ ఎన్టీఆర్ వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. అయితే టాలీవుడ్ స్టార్ డైరెక్టర్ కొరటాల శివ దర్శకత్వం లో దేవర చిత్రం ను చేస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. ఈ చిత్రం ను రెండు పార్ట్ లుగా తెరకెక్కిస్తున్నారు మేకర్స్. మొదటి పార్ట్ వచ్చే ఏడాది ఏప్రిల్ 5న వరల్ వైడ్‌గా థియేటర్లలో గ్రాండ్ రిలీజ్ కానుంది. అయితే ఇదే నెల అయిన ఏప్రిల్ లో ప్రశాంత్ నీల్ తో సినిమా షురూ కానుంది. కేజీఎఫ్ సిరీస్ చిత్రాలతో విపరీతమైన క్రేజ్‌ను సంపాదించుకున్న డైరెక్టర్ ప్రశాంత్ నీల్ ఎన్టీఆర్‌తో సినిమాను అనౌన్స్ చేసిన సంగతి తెలిసిందే. ఈ చిత్రంను ఏప్రిల్ 2024లో స్టార్ట్ చేయనున్నట్లు తాజాగా ప్రొడక్షన్స్ హౌస్ వెల్లడించింది. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌పై ప్రేక్షకుల్లో, అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రంకి సంబందించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి.



## కంచె బ్యూటీ కంచె దాటినా పట్టించుకోరే..

కంచె సినిమాతో తెలుగు తెలుగు పరిచయం అయిన బ్యూటీ ప్రగ్యా జైస్వాల్. ఈ సినిమాతో భారీ విజయాన్ని అందుకున్న ఈ భామ కుర్రకారు మనసుల్లో సీతగా మిగిలిపోయింది. ఈ సినిమా చూసిన తర్వాత టాలీవుడ్ ఈ భామ ఇండస్ట్రీని ఏలేస్తుంది అని అనుకున్నారు. కానీ, అనుకున్నది ఒకటి అయింది ఒకటి అన్న చందానా.. ప్రగ్యా కంచె తర్వాత అలాంటి హిట్ ను మాత్రం అందుకోలేకపోయింది. ఒకటి కాదు రెండు కాదు దాదాపు నాలుగైదు సినిమాల వరకు కూడా ఈ భామ హిట్ కాదు కదా కనీసం మంచి హీరోయిన్ ఛాన్స్ కూడా అందిపుచ్చుకోలేకపోయింది. ఇక ఎట్టకేలకు చాలా ఏళ్ల తర్వాత నందమూరి బాలకృష్ణ నటించిన అఖండ సినిమాతో ప్రగ్యా మరో విజయాన్ని అందుకుంది. సరే ఈ సినిమా తర్వాత అయినా ప్రగ్యాకు అవకాశాలు వదలకుండా వస్తాయని అనుకున్నారు. కానీ ఇది కూడా రాంగ్ అయ్యింది. సినిమా వచ్చి దాదాపు రెండేళ్లు దాటుతుంది ఇప్పటివరకు ఈ భామ మరో సినిమాలో కనిపించింది లేదు. ఇక సినిమాలో కనిపించకపోయినా సోషల్ మీడియాలో ప్రగ్యా చేసే అందాల ఆరబోత అంతాఇంతా కాదు. నిత్యం హాట్ హాట్ ఫోటోషూట్స్ షేర్ చేస్తూ కుర్రకారును మత్తెక్కిస్తూ ఉంటుంది. తాజాగా ఈ భామ మరోసారి సోషల్ మీడియాను హీటెక్కిచ్చింది. బ్లాక్ కలర్ స్విమ్ సూట్ వేసుకొని దానిపై బ్లాక్ డెనిమ్ జాకెట్ తో అదరగొట్టింది. ముఖ్యంగా థైస్ ఎలివేషన్ వేరే లెవెల్ లో ఉందని అభిమానులు చెప్పుకొస్తున్నారు.

## మరింత హాట్‌గా స్టార్ హీరో రీల్ కూతురు




మరింత హాట్‌గా స్టార్ హీరో రీల్ కూతురు అజిత్ కూతురు అనగానే చాలా మందికి ఆయన సొంతం పిల్లల కంటే కూడా ముందుగా అనిఖా సురేంద్రన్ గుర్తుకు వస్తుంది అనడంలో సందేహం లేదు. అందుకే అనిఖాను అజిత్ రీల్ కూతురు అంటూ చాలా మంది పిలుస్తూ ఉంటారు. చిన్న వయసులోనే ఇండస్ట్రీలో అడుగు పెట్టిన అనిఖా బాల నటిగా పదుల కొద్దీ సినిమాల్లో నటించి మెప్పించింది. అనిఖా పెద్ద అమ్మాయి అయింది. ఇప్పటికే హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. తెలుగుతో పాటు తమిళ్‌లో కూడా హీరోయిన్‌గా ఈ అమ్మడికి ఆఫర్లు దక్కుతున్నాయి. సాధారణంగా బాల నటిగా అమ్మాయిలకు ఆఫర్లు తక్కువ వస్తూ ఉంటాయి. వారు ఒకే సారి అందాల ఆరబోత చేస్తే... స్కిన్ షో చేస్తే విమర్శలు వస్తాయి అనే అభిప్రాయం ఉంది. అనిఖా సురేంద్రన్ విషయంలో అలా ఏం జరగలేదు. మెల్ల మెల్లగా కాకుండా అనిఖా రెగ్యులర్‌గా అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేస్తూనే ఉంది. తాజాగా మరోసారి కవ్వించే చూపులతో నడుము అందాన్ని చూపిస్తూ అనిఖా షేర్ చేసిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. గతంతో పోల్చితే ఈసారి మరింత అందంగా, హాట్‌గా అనిఖా సురేంద్రన్ ఉంది అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఓ రేంజ్‌లో అందాల విందు చేస్తూ దూసుకు పోతున్న అనిఖా సురేంద్రన్ భవిష్యత్తులో స్టార్ హీరోల సినిమా ల్లో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా నిలిచే అవకాశాలు కనిపిస్తున్నాయి. చిన్న వయసులోనే రెగ్యులర్ కమర్షియల్ హీరోయిన్స్ రేంజ్ లో స్కిన్ షో చేస్తూ దూసుకు పోతోంది.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.